



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



రాహుల్ గాంధీపై కేసు సిఐడికి బదలీ 2లో

కుటుంబ పార్టీలను ఓడించండి: ప్రధాని మోడీ 5లో



epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 356, పేజీలు : 12 వెల : 6.50




## కాగ్ నియామకంపై 'సుప్రీం'లో పిల్

### కేంద్రం స్పందన కోరిన కోర్టు!

**న్యూఢిల్లీ, జనవరి 25:** కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నియామక ప్రక్రియపై దాఖలైన పిల్‌పై సుప్రీంకోర్టు గురువారం కేంద్ర స్పందన కోరింది. కాగ్‌ను నియమించే కార్యనిర్వాహక వ్యవస్థలో పారదర్శకత లోపించిందని, నిష్పక్షపాతంగా, స్వతంత్రంగా లేదంటూ సీనియర్ న్యాయవాది వికాస్‌సింగ్ వాదనలను సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పరిగణనలోకి తీసుకున్నది. అనుపమ్ కులశ్రేష్టతో పాటు పలువురు పిల్‌ను దాఖలు చేయగా ధర్మాసనం కేంద్ర న్యాయ, ఆర్థిక మంత్రిత్వ శాఖలకు నోటీసులు జారీ చేసింది. కాగ్ నియామకం కోసం అనుసరించిన ప్రక్రియ భారత రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్ పేర్కొన్నారు. ప్రస్తుత విధానంలో కేంద్ర కేబినెట్ సెక్రటరీ నేతృత్వంలోని క్యాబినెట్ సెక్రటేరియట్, ప్రభుత్వ ఉన్నత స్థాయి ఆడిటర్ నియామకానికి సంబంధించి షార్ట్‌లిస్ట్ చేసిన పేర్ల జాబితాను ప్రధాని పంపుతుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. షార్ట్‌లిస్ట్ చేసిన పేర్లను ప్రధానమంత్రి పరిగణలోకి తీసుకుంటారని, ఇందులో ఒక పేరును రాష్ట్రపతి ఆమోదం కోసం సిఫారసు చేశారని, ఆమోదం పొందిన తర్వాత ఎంపికైన వ్యక్తిని కాగ్‌గా నియమిస్తారని పిల్ పేర్కొన్నది. ప్రస్తుత విధానంలో కేబినెట్ సెక్రటేరియట్ ప్రధానమంత్రి పరిశీలన కోసం స్థాపిత ప్రమాణాలు లేకుండా పేర్లను షార్ట్‌లిస్ట్ చేస్తుందని ప్రధానమంత్రి ప్రతిపాదించిన ఒకే పేరును రాష్ట్రపతి ఆమోదించే ఈ ప్రక్రియ కాగ్ స్వతంత్ర.. రాజ్యాంగం ఉద్దేశానికి విరుద్ధంగా ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. కాగ్ నియామకానికి ప్రస్తుత విధానంలో స్వతంత్రత లేనట్లుగా కనిపిస్తోందని తెలిపారు. రాజ్యాంగ వ్యవస్థాపకులు కార్యనిర్వాహక, శాసనసభ నుంచి కాగ్ స్వతంత్రత అతి ముఖ్యమైన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారని, అనధికారిక ప్రభుత్వ వ్యయాన్ని నిరోధించడం ద్వారా కాగ్‌ని అప్రమత్తమైన పర్యవేక్షకుడిగా ఏర్పాటు చేయడమే వారి వారి ఉద్దేశమని పిల్ పేర్కొంది. కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ రాజ్యాంగ ఆడిటర్‌గా వ్యవహరిస్తారు.

## రూ.3,119 కోట్లతో సెల్ టవర్లు

### గిరిజన శివారు ప్రాంతాలకు నెట్‌వర్క్ విస్తరణ: సిఎం జగన్



**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన,ఆదివాసీ ప్రాంతాల్లో కమ్యూనికేషన్ వ్యవస్థను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.మారుమూల గిరిజన ప్రాంతాల్లో 300 4జి సెల్‌టవర్స్‌ను క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం జగన్ గురువారం ప్రారంభించారు గిరిజన.ఆదివాసి శివారు ప్రాంతాల్లో సమర్ధవంతమైన టెలికాం సేవలు అందించేందుకు ఎయిర్‌టెల్ ఆధ్వర్యంలో 136,జియో ఆధ్వర్యంలో 164 టవర్లు ఏర్పాటు చేసారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో 246,పార్వతీపురం మన్యం జిల్లాలో 44,ప్రకాశం జిల్లాలో 4,ఏలూరులో 3,శ్రీకాకుళంలో 2,కాకినాడలో 1 టవర్ ఏర్పాటయ్యాయి.ఈ సందర్భంగా వర్చువల్ సమావేశంలో గిరిజన ప్రాంతాల జిల్లా కలెక్టరేట్‌లనుంచి,ఇతర ప్రాంతాలను సిఎం జగన్ ఇంట్రాక్ట్ అయ్యారు.పలువురు తమకు టెలికమ్యూనికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినందుకు సిఎం జగన్ ధన్యవాదాలు తెలిపారు.సిఎం జగన్ మాట్లాడుతూ ఇవాళ 300టవర్లు,జూన్‌లో 100 టవర్లు ఏర్పాటు చేసారన్నారు.దాదాపు రూ.400 కోట్లు ఖర్చు ఇందుకు చేసారన్నారు. 400టవర్లు ఏర్పాటు ద్వారా 2.42లక్షల మందికి ఉపయోగకరమన్నారు ఇవాళ ఏర్పాటుచేసిన టవర్లుద్వారా 2లక్షల మందికి ఉపయోగం అన్నారు. మొత్తంగా కలిపి 2887 టవర్లును ఏర్పాటు చేస్తున్నారు.మొత్తంగా రూ.3,119 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.టవర్లు అవసరమైన భూములను వెంటనే అప్పగించడం జరిగిందన్నారు. 5,549 గ్రామాలకు పూర్తిమెబైల్ టెలికాం సేవలు అందుతాయన్నారు. అత్యంత మారుమూల ప్రాంతాల నెట్‌వర్క్‌పరిధిలోకి వస్తాయన్నారు. సమాచార సంబంధాలు బాగా మెరుగు పడతాయన్నారు.ఈ ప్రాంతాలకు పథకాల అమలు మరింత సులభతరం అవుతుందన్నారు.వేగంగా,పారదర్శకంగా పనులు ముందుకు సాగుతాయన్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకెలు, ≫2

## మన వారసత్వ సంపద 'అయోధ్య'

### గణతంత్ర దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము



**న్యూఢిల్లీ, జనవరి 25:** చరిత్రాత్మకమైన అయోధ్యరామమందిర ప్రారంభోత్సవంభారత నాగరికత వారసత్వ సంపదకు చిహ్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ప్రజల నమ్మకమే కాకుండా న్యాయవ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి కూడా ఈ అయోధ్య రామమందిర నిర్మాణం స్పష్టంచేస్తుందన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి జాతికి సందేశం ఇచ్చారు. ప్రపంచదేశాలన్నింటికంటే నేడు భారత్‌లో సొంత ఇల్లులేని ≫2

## 27 నుంచి సిఎం జిల్లాల పర్యటన

**విజయవాడ జనవరి 25 ప్రభాతవార్త :** మొత్తం 26 జిల్లాలకు కలిపి ఐదు బహిరంగ సభల ఏర్పాటు. భీమిలిలో తొలి బహిరంగ సభ ఏర్పాటు. ఫిబ్రవరి 10లోపు అన్నిసభలు పూర్తయ్యేలా షెడ్యూల్ ఖరారైనట్లు పార్టీ వర్గాల వెల్లడి. సిఎం జగన్మోహన్ రెడ్డి 27నుంచి జిల్లాల్లో పర్యటించనున్నారు. బహిరంగ సభల్లో పాల్గొనడంతోపాటు కేడర్‌తో సమావేశాలు నిర్వహిస్తారు. కొన్ని జిల్లాలకు కలిపి ఒకే చోటు బహిరంగ సభఏర్పాటు చేయడం అనంతరం జిల్లాల వారీగా కార్య కర్తలతో సమావేశమయ్యేలా జగన్ పర్యటన షెడ్యూల్ ఖరారుచేశారు. 27న ఉత్తరాంధ్రలోని భీమిలిలో తొలి బహిరంగ సభ జరుగుతుంది. మొత్తం 26జిల్లాలకు కలిపి అయిదుచోట్ల బహిరంగ సభలు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 10లోగా అన్ని సభలను పూర్తి చేసేలా షెడ్యూల్ ఖరారైనట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.



చిరంజీవి



వెంకయ్యనాయుడు



ఉమామహేశ్వరి

## 132 మందికి 'పద్మ' పురస్కారాలు

### చిరంజీవి, వెంకయ్యలకు పద్మవిభూషణ్

### 17 మందికి పద్మభూషణ్, 110 మందికి పద్మశ్రీ

**న్యూఢిల్లీ, జనవరి 25:** వివిధరంగాల్లో సేవలందించిన నిష్ణాతులకు కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులుప్రకటించింది. కళలు, సాంస్కృతికం, ప్రజావ్యవహారాలు, వైద్యరంగం సామాజిక సేవల రంగాల్లో అనితరసాధ్యమైన సేవలందించినందుకుగాను వివిధ రంగాల ప్రముఖులకు ఈ అవార్డులు లభించాయి. గణతంత్ర దినోతనసవం వేళ కేంద్ర ప్రభుత్వంపద్మపురస్కారాలను కూడా ప్రకటించడం విశేషం. ప్రముఖ సినీ నటుడు చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతోపాటు ఐదుగురిని కేంద్రం పద్మవిభూషణ్‌తో గౌరవించింది. ఈ ఏడాది మొత్తం 132 మందికి పురస్కారాలు ప్రకటించగా వీటిలో ఐదుగురికి పద్మవిభూషణ్, 17 మందికి పద్మభూషణ్, 110 మందికి పద్మశ్రీ అవార్డులు దక్కాయి. దేశ అత్యున్నత పురసానకరమైన భారత రతన్నను బీహార్ జననాయక్ మాజీ సీఎం కర్పూరిఠాకూర్‌కు మరణానంతరం ప్రకటించిన సంగతి తెలిసిందే. పద్మవిభూషణగా తమిళనాడునుంచి వైజయంతిమాల బాలి, ఎపి నుంచి కొణిదెల చిరంజీవి కళారంగంలోను, ≫2




గురువారం కాకినాడలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

## బాబు, జగన్‌ల వల్లే ఈ దుస్థితి

### పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 25, ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్రం ఇలా అభివృద్ధి లేకుండా దయనీయ స్థితిలో ఉంది అంటే చంద్రబాబు, జగన్ అన్నే కారణమని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రమైన కాకినాడలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని నా కుటుంబాన్ని చీల్చింది అని పెద్ద మాటలు మాట్లాడారు జగన్ ≫2



గణతంత్ర దినోత్సవంకోసం ఢిల్లీలో రిహార్సల్స్ నిర్వహిస్తున్న దృశ్యం

# 31న మంత్రిమండలి సమావేశం

విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి: మంత్రి మండలి సమావేశం ఈ నెల 31వ తేదిన బుధవారం 11గంటలకు జరుగుతుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆ మేరకు అన్ని ప్రభుత్వ శాఖల కార్యదర్శులకు యుఓ నోటు ద్వారా సమాచారం తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరుగుతుంది.పలు సంక్షేమ పథకాలు.,నూతన పథకాలపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు.వచ్చే నెల మొదటి వారంలో జరిగే అసెంబ్లీ సమావేశంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అంశంపైనా ఈ సమావేశంలో చర్చకు రావొచ్చు.ఇప్పటికే ప్రభుత్వ శాఖలన్నింటి నుంచి ఆర్థికశాఖ ప్రతిపాదనలను కోరింది.అమలవుతున్న సంక్షేమ పథకాల చివరి విడత చెల్లింపు తేదిలపైన మంత్రి మండలి సమావేశంలో చర్చిస్తారు.

# బాబు, జగన్‌ల వల్లే ఈ దుస్థితి

≫ అన్న దేవుడే గుణపాఠం చెప్తారు. ఇవ్వాళ వైఎస్‌ఆర్ కుటుంబం చీలిందని అంటే అది చేతులారా చేసుకున్నది జగన్ అన్న గారే అని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ మోహన్‌రెడ్డి పార్టీ ఆశ్చంలోంచి ఉంటే 18 మంది రాజీనామాలు చేసి జగన్ అన్న వైపు నిలబడితే అధికారంలోకి వచ్చాక మంత్రులను చేస్తా అన్నారు. ఇవ్వాళ వాళ్లలో ఎంతమంది మంత్రులుగా ఉన్నారు అని షర్మిల ప్రశ్నించారు. వాళ్లు రాజీనామాలు చేస్తే అమ్మ, నేను వాళ్ళ కోసం తిరిగాం. వాళ్ళ గెలుపు కోసం పాటు పడ్డాం. వాళ్ళను గెలిపించాం. వైఎస్సార్సీపీ కష్టాల్లో ఉండని నన్ను పాదయాత్ర చేయమన్నారు. నా ఇంటిని, పిల్లలను పక్కన పెట్టి ఎండనక, వాననక రోడ్ల మీదనే ఉన్నా ఆ తర్వాత సమైక్య యాత్ర కోసం అడిగితే ప్రజా బాగు కోసమే కదా అని ఆ యాత్ర కూడా చేశా.. తెలంగాణాలో కూడా ఓదార్పు యాత్ర చేశా.. ఎప్పుడు అడిగితే అప్పుడు మాట కూడా మాట్లాడ కుండా అడగా నిలబడ్డా ఎందుకు అని అడగకుండా, స్వలాభం చూడకుండా, నిస్వార్థంగా ఏది అడిగితే అది చేశా .మిమ్మల్ని గెలిపించా. జగన్ మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి అయ్యారు. ఆ తర్వాత జగన్ మోహన్‌రెడ్డి వేరే మనిషిగా మారిపోయారు అని షర్మిల ఆవేదన వ్యక్తంచేశారు. నాకువ్యక్తిగతంగా అన్యాయం చేసినా కూడా భర్యాదేమో అనుకున్నాను. తాను మంచి ముఖ్యమంత్రి అయితే చాలు. వైఎస్‌ఆర్ పేరు ఆశయాలను నిలబెడితే చాలు అనుకున్నా. ఈ ఐదేళ్లలో ముఖ్యమంత్రితో సహా అందరూ బిజెపికి బానిసలుగా మారారు. బిజెపికి ఒక్క ఎమ్మెల్యే లేదు. ఎంపి లేదు అయినా ఏపిలో బిజెపి రాజ్యం ఏలుతుంది. జగన్ ఆయన పార్టీని, రాష్ట్రాన్ని బిజెపి దగ్గర తాకట్టు పెట్టాడు. పోలవరం ప్రాజెక్టు వైఎస్‌ఆర్ డ్రీమ్ ప్రాజెక్టు అంతకుముందు ఏ ప్రభుత్వాలు చేయని సాహసం వైఎస్‌ఆర్ చేశారు. వైఎస్సార్ 2004లో ముఖ్యమంత్రి అయిన 6 నెలల్లో ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టారు. వైఎస్సార్ హయాంలో 4500 కోట్లు ఖర్చు పెట్టి కాలువలు తవ్వించారు. 8లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 12 లక్షలఎకరాల పాత ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యం. వైఎస్సార్ మరణించిన తర్వాత టిడిపి, వైసిపి ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశాయని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదాఇచ్చింది. బాబు అధికారంలోకి వచ్చాక అంచనా వ్యయం 30వేల కోట్లకు పెంచాడే తప్ప ఉపయోగం లేదని వైఎస్సార్ పనితీరు మీలో కనిపిస్తే మీరు వైఎస్సార్ వారసులు అవుతారు.వైఎస్సార్ ప్రజల మనిషి. ప్రజల మధ్యే బ్రతికారు ఇప్పుడు జగన్ ఒక నియంత. పెద్ద పెద్ద కోటలు కట్టుకున్నాడు. ప్రజలకు కనపడరు. ఎమ్మెల్యేలను కలవరు. మీరా రాజశేఖరరెడ్డి వారసులు అని షర్మిల జగన్‌ను ప్రశ్నించారు. ఎంతో మంది త్యాగాలు చేస్తే మీరు ముఖ్యమంత్రి అయ్యారు. నా అనుకున్న వాళ్లను అందర్నీ దూరం చేశారు.నాన్న నాకు నేర్పించింది ప్రజల మధ్య ఉండాలని. నన్ను కాంగ్రెస్ ఏపీకి వెళ్ల మంటే పని చేయాలని నిర్ణయించుకున్నా. ఇక్కడ బిజెపి చేస్తున్న తెరవెనుక రాజకీయాలను తెలుసు కున్నా. ప్రజలకు జరుగుతుంది అన్యాయం కాబట్టి నేను ఇక్కడ పని చేయాలని అనుకున్నా. ఇది వ్యక్తిగత నిర్ణయం కానే కాదు. నా వ్యక్తిగత నిర్ణయం అయితే 2019లోనే తీసుకున్న ఈ నిర్ణయంతో నేను టార్గెట్ అవుతా అని తెలుసు. నన్ను ఎటాక్ చేస్తారని తెలుసు. నా కుటుంబం నిట్ట నిలువునా చీలుతుంది అని తెలుసు. అయినా నేను తీసుకున్న నిర్ణయం ప్రజల కోసమేనని షర్మిలారెడ్డి అన్నారు.



గురువారం ఓటర్లు దినోత్సవం సందర్భంగా ఏర్పాటైన సభలో ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

# ప్రజాస్వామ్య పరిరక్షణ అస్త్రం ఓటు

## గవర్నర్ అబ్దుల్ నజీర్

విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి: ఓటు అనేది విలువ కట్టలేని పరికరమని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. ఈ సాధనంతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు. సుస్థిరమై ఆలోచన విధానంతో ఓటును వినియోగించుకోవడం వల్ల, మనం ఆశించిన ప్రయోజనాలను సాధించవచ్చునన్నారు. విజయవాడ తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన వారితో ఆయన ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకుంటామని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజ్యాంగం నిర్దేశించిన ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.పలువురు యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు,నమోదు ప్రక్రియపై విశేషంగా అవగాహన కల్పించిన కృష్ణాజిల్లా కలెక్టర్ ఢిల్లీరావుతో సహా పలు ఉన్నతాధికారులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జ్ఞాపికలు ప్రశంసా పత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ది గమనాన్ని నిర్దేశించడంలో పౌరులంతా బాధ్యతను నెరవేర్చాలన్నారు. సామాజిక ఆర్థిక ప్రగతిని నిర్దేశించే విధానాలు సక్రమంగా ఉండాలంటే పౌరులు తమ హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు అనేది ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగ నిర్దేశిత పౌర బాధ్యత కలిగి ఉండాలంటే ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టమైన పునాదులు కలిగిఉండాలన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారి (సిఈఓ) ముకేష్ కుమార్ మీనా మాట్లాడుతూ జాతి నిర్మాణంలో ఓటు కీలకమైన అంశమని తెలిపారు.ఏపీలో 4.08 కోట్ల మంది ఓటర్లు ఉన్నారన్నారు.2024 తుది జాబితా నాటికి 18-19 ఏళ్ల వయస్సున్న కొత్త ఓటర్లు 5.07లక్షలని వివరించారు.ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా కీలకమన్నారు. ఓటరుగా నమోదు కావడం ఎంత ముఖ్యమో,ఆ హక్కును వినియోగించుకోవడం అత్యంత కీలకమన్నారు.యువత తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రాహుల్ గాంధీపై కేసు.. సిఐడికి బదిలీ

గువహాటి, జనవరి 25: కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అస్సాంలో నిర్వహించిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో ఇటీవల ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్న విషయం విదితమే. దీంతో రాహుల్ సహా ఇతర నేతపై రాష్ట్ర పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా దీన్ని సిఐడికి బదిలీ చేశారు. ఈ వ్యవహారంలో సమగ్రమైన దర్యాప్తు కోసం కేసును సిఐడికి అప్పగిస్తున్నట్లు రాష్ట్ర డిజి వెల్లడించారు. ఇటీవల రాహుల్ యాత్ర గువాహటిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా ఈ ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ట్రాఫిక్ కారణాల దృష్ట్యా నగరంలో ఈ యాత్ర చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. అందుకు బదులుగా బైపాస్ నుంచి వెళ్లాలని సూచించింది. ఈ క్రమంలోనే యాత్ర నగరంలోకి ప్రవేశించడంతో పోలీసులు బారికేడ్లను అడ్డుపెట్టారు. అయితే కాంగ్రెస్ కార్యకర్తలు వాటిని తోసుకుని ముందుకు దూసుకెళ్లారు. దీంతో పోలీసులు, పార్టీ నాయకుల మధ్య తోపులాట జరిగింది. సమూహాన్ని రాహుల్ రెచ్చగొట్టారని ఆరోపిస్తూ ఆయనపై కేసు నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆదేశించారు. యాత్ర పేరుతో అస్సాంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించడమే కాంగ్రెస్ ఉద్దేశమని, లోక్‌సభ ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీని అరెస్టు చేస్తామని సిఎం పేర్కొన్నారు.

# 'పద్మ' పురస్కారాలు

≫ ప్రజావ్యవహారాలపరంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, బీహార్‌కు చెందిన సామాజిక సేవకుడు బిందేశ్వర్‌పాఠక్, తమిళనాడునుంచి కళారంగంలో పద్మసుబ్రహ్మణ్యంలు ఎంపికయ్యారు. అలాగే పద్మభూషణులుగా కేరళనుంచి ఎం ఫాతిమా బీవీ, సాహిత్యం విద్య జర్నలిజంలో మహారాష్ట్రకు చెందిన హార్మస్‌జీ ఎన్‌కామా, బెంగాల్‌నుంచి కళారంగంలో మిథున్ చక్రవర్తి, వాణిజ్యం పరిశ్రమలనుంచి కర్ణాటకకు చెందిన సీతారామ్ జిందాల్, తైవాన్‌కు చెందిన యువాంగ్ లీయు, మహారాష్ట్రకు చెందిన అశ్విన్ బాలచంద్‌మెహతా, ప్రజావ్యవహారాల్లో సత్యబ్రత ముఖర్జీ బెంగాల్‌నుంచి ఎంపికయ్యారు. ముఖర్జీకి మరణానంతరం ఈ పురస్కారం అందిస్తున్నారు. మహారాష్ట్రనుంచి ప్రజావ్యవహారాల్లో రామ్‌నాయక్, వైద్యపరంగా గుజరాత్ నుంచి తేజస్ మధుసూధన్‌పటేల్, కేరళనుంచి ఓలంచేరి రాజగోపాల్, మహారాష్ట్రనుంచి దత్తాత్రేన యఅంబాదాస్‌మయాలు, లడ్డాక్‌నుంచి తోగ్దాన్ రిన్‌పోచే, మహారాష్ట్రనుంచి ప్యారేలాల్‌శర్మ, బీహార్‌నుంచి చంద్రేశ్వర్‌ప్రసాద్ ఠాకూర్, ప్రముఖగాయని ఉషా ఉతప్, మరణానంతరం ప్రముఖ తమిళనటుడు కెప్టెన్ విజయ్‌కాంత్, మహారాష్ట్రకు చెందిన జర్నలిస్టు కుందన్ వ్యాస్‌కు లభించాయి. కాగా తొలుత అన్‌సంగ్ హీరోస్‌పేరిట 34 మందికి పద్మశ్రీ అవార్డులుప్రకటించగా వీరిలో తెలుగు రాష్టాలకు చెందిన పలువురు కళాకారులున్నారు. ఏపిలోని తూర్పుగోదావరిజిల్లా కపిలేశ్వరపురానికి చెందిన హరికథ కళాకారిణి ఉమామహేశ్వరి, తెలంగాణలో నారాయణపేట జిల్లా దామరగిద్దకు చెందిన బుర్రవీణ వాయిద్యకారుడు దాసరి కొండప్ప, జనగామకు చెందిన యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ అవార్డుల వరించాయి. పద్మశ్రీ అవార్డుల జాబితా విడుదలయ్యాయి. కళారంగంలో పద్మశ్రీ అవార్డులపరంగా డి.ఉమామహేశ్వరి(ఏపి, తెలంగాణనుంచి గడ్డం సమ్మయ్య, దాసరి కొండప్ప రా.స్థాన్‌కు చెందిన జానకీలాల్, ఒడిశాకు చెందిన గోపీనాథ్ స్వైన్, త్రిపురకు చెందిన స్మృతిరేఖచక్మా, మధ్యప్రదేశ్‌కు చెందిన ఓంప్రకాష్‌శర్మ, కేరళనుంచి నారాయణన్ ఈపీ, ఒడిశానుంచి భాగబత్‌ప్రధాన్, పశ్చిమబెంగాల్‌నుంచి సనాతన్‌రుద్రపాల్,తమిళనాడునుంచి భద్రప్పన్ ఎం, సిక్కింనుంచి మచిహన్‌సాసా ,బీహార్‌నుంచి శాంతిదేవీ పాసవాన్, శివన్‌పాసవాన్, బెంగాల్‌నుంచి రతన్‌కహార్, బీహార్‌నుంచి అశోక్‌కుమార్ బిశ్వాస్, కేరళనుంచి బాలకృష్ణన్ సాధనమ్ పుథియ వీతిల్, ఉత్తరప్రదేశ్‌నుంచి బాబూరామ్ యాదవ్, బెంగాల్‌నుంచి నేపాల్‌చంద్రసూత్రదార్‌లు ఎంపికయ్యారు. ఇక సామాజిక సేవారంగంలో కర్ణాటకనుంచి సోమన్న, అస్సాంనుంచి పార్బతి బారువా, ఛత్తీస్‌గఢ్‌నుంచి జగేశ్వర్‌యాదవ్, జార్ఖండ్‌నుంచి చామి ముర్ము, హరియాణానుంచి గుర్విందర్‌సింగ్, పశ్చిమబెంగాల్‌నుంచి దుఖు మాఝీ, మిజోరంనుంచి సంగ్థాన్‌కిమాలు ఎంపికయానయరు. ఇక వైద్యరంగంలో ఛత్తీస్‌ఘడ్‌నుంచి హేమచంద్ మాంఝీ, గుజరాత్‌నుంచి యజ్దీమాణెక్‌షా ఇటాలియా, కర్ణాటకనుంచి ప్రేమ్‌ధన్‌రాజ్, మహారాష్ట్రనుంచి ఉదయ్‌విశ్వనాథ్‌దేశ్‌పాండేలు ఎంపికయ్యారు. ఇతర రంగాలపరంగా యనుంగ్ జామెహ్‌లెగో, అరుణాచల్‌ప్రదేశ్, అస్సాంనుంచి సర్బేశ్వర్ బాసుమతరి, కేరళనుంచి సతనయనారాయణ బెలేరి, అండమాన్ నికోబార్‌నుంచి కె.చెల్లమ్మాళ్‌లు ఎంపికయ్యారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:25/01/24

DAY - SINGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 718707
2nd Prize Rs.7000/- 11232
3rd Prize Rs.3500/-
00000 04336 20120 24606 37307
39540 40970 58573 81674 97142
4th Prize Rs.200/-
0361 0598 1238 4838 6152 6178 6888
7570 7601 9283
5th Prize Rs.100/-
0891 1677 2659 3635 4251 6213 7846
8222 8322 9857
6th Prize Rs.50/-
0209 1320 3366 4463 5734 7049 8398
0373 1472 3424 4479 5753 7215 8417
0409 1499 3559 4619 5946 7242 8467
0696 1547 3667 4656 6146 7274 8474
0838 1578 3668 4666 6402 7292 8832
0839 1872 3673 4783 6447 7310 8948
0950 2318 3684 4957 6453 7402 8987
0955 2367 3782 4977 6559 7442 9227
1040 2407 3975 5179 6595 7673 9343
1075 2434 4000 5260 6603 7706 9677
1094 2674 4008 5313 6614 7714
1117 2699 4199 5336 6794 7716
1122 2809 4364 5379 6797 7813
1267 3009 4379 5677 6821 7917
1270 3229 4383 5731 7042 8193

DAY - KUIL SERIES Dr No:223
1st Prize Rs.100000/- 544545
2nd Prize Rs.7000/- 37015
3rd Prize Rs.3500/-
03224 09239 11422 23427 26770
38267 50268 73180 76970 98582
4th Prize Rs.200/-
0325 0627 4419 4589 4863 6735 7506
7517 7617 9172
5th Prize Rs.100/-
1268 1516 3812 4700 6231 6385 7144
7200 8150 8367
6th Prize Rs.50/-
0245 1673 3120 4452 6584 7746 8902
0392 1803 3151 4493 6603 7846 8931
0465 1851 3218 4732 6995 7865 8942
0513 2069 3231 4841 7016 8055 8987
0570 2146 3467 4963 7059 8093 9011
0592 2266 3611 5028 7215 8227 9019
0682 2302 3640 5666 7259 8297 9027
0930 2380 3711 5946 7324 8310 9580
0937 2402 3899 5968 7477 8363 9926
1059 2430 3947 6024 7526 8487 9950
1172 2489 4092 6347 7553 8533
1317 2502 4149 6415 7562 8559
1480 2911 4163 6468 7594 8768
1549 2919 4322 6533 7628 8801
1616 3023 4441 6538 7684 8874

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:25/01/24

DAY - ROSA SERIES Dr No:223
1st Prize Rs.100000/- 379573
2nd Prize Rs.7000/- 28716
3rd Prize Rs.3500/-
04462 30103 42552 47784 66305
69689 70258 72868 74623 87091
4th Prize Rs.200/-
0212 1142 2046 2842 4484 6550 7190
7220 8086 8982
5th Prize Rs.100/-
0288 0822 1190 1290 2964 4338 4734
8017 8445 9234
6th Prize Rs.50/-
0070 1950 2980 4902 6246 7568 8666
0102 2069 3006 4922 6285 7611 8702
0322 2196 3044 5056 6328 7663 8842
0541 2329 3269 5243 6338 7690 8986
0578 2373 3337 5280 6416 7755 9170
0651 2436 3350 5283 6574 7955 9230
0788 2466 3351 5394 6694 8000 9706
1051 2594 3364 5469 6954 8085 9842
1100 2616 3474 5827 7006 8233 9927
1289 2719 3579 5892 7118 8306 9938
1365 2790 3642 5894 7228 8325
1422 2848 3876 5896 7470 8406
1697 2873 4093 5913 7475 8413
1702 2911 4535 6041 7518 8418
1735 2942 4879 6170 7567 8505

DAY - DEAR SERIES Dr No:223
1st Prize Rs.100000/- 273570
2nd Prize Rs.7000/- 76822
3rd Prize Rs.3500/-
00893 08512 09994 14854 42431
62441 65852 69857 72556 95950
4th Prize Rs.200/-
0055 0110 0776 2882 4726 4871 6650
6850 7504 7579
5th Prize Rs.100/-
0213 0940 4629 5735 5919 6446 6514
7987 8159 9708
6th Prize Rs.50/-
0012 1658 2942 3899 5528 6968 8919
0124 1807 3014 4002 5558 7163 8997
0228 1835 3019 4038 5624 7200 9001
0503 1963 3038 4099 5797 7221 9059
0517 2110 3055 4204 5822 7279 9106
0581 2127 3066 4431 5995 7303 9150
0668 2270 3328 4511 6087 7340 9278
0685 2346 3418 4840 6140 7393 9374
0894 2393 3476 4946 6216 7567 9498
0975 2581 3553 4983 6285 7589 9823
1087 2640 3592 5005 6422 7814
1372 2752 3665 5090 6647 7856
1412 2820 3855 5133 6829 8102
1510 2848 3866 5358 6891 8734
1617 2913 3867 5455 6928 8838

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:25/01/24

DAY - THANGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 914176
2nd Prize Rs.7000/- 05282
3rd Prize Rs.3500/-
05729 10904 25304 31740 38293
46598 62932 74130 91570 93619
4th Prize Rs.200/-
0838 1102 1350 2854 4717 4956 5670
5999 6360 7902
5th Prize Rs.100/-
3160 3599 3909 4336 4693 5577 6045
6692 7324 9879
6th Prize Rs.50/-
0122 1693 3241 4396 5396 6440 8509
0242 1719 3588 4415 5552 6487 8622
0374 1823 3604 4528 5649 6763 8732
0389 1847 3632 4627 5691 6946 9192
0420 1930 3663 4629 5694 7092 9458
0586 2015 3810 4633 5748 7361 9502
0661 2214 3825 4681 5797 7424 9655
0675 2234 3930 4793 5808 7544 9672
0706 2248 3933 4999 6030 7611 9842
0830 2380 3954 5031 6078 7688 9881
0958 2511 3960 5066 6174 7920
1246 2906 4141 5110 6213 7940
1327 3075 4157 5233 6226 8200
1328 3224 4200 5248 6241 8206
1660 3238 4319 5262 6334 8414

DAY - VAIRAM SERIES Dr No:82
1st Prize Rs.50000/- 173701
2nd Prize Rs.7000/- 81611
3rd Prize Rs.3500/-
30535 31233 41590 41850 46483
51155 53228 79407 87203 98303
4th Prize Rs.200/-
1261 1580 2184 2851 3656 5166 5425
5826 6446 7183
5th Prize Rs.100/-
0950 1062 1280 1518 1578 2826 3185
4896 6787 7261
6th Prize Rs.50/-
0062 1669 3267 4445 5858 7422 9308
0213 1678 3419 4684 6058 7794 9344
0476 1813 3585 4734 6186 7864 9440
0480 1815 3643 4778 6309 7945 9684
0484 1820 3734 4902 6454 7968 9705
0684 1995 3999 5063 6492 8275 9871
0687 2068 4012 5113 6546 8296 9891
0758 2415 4056 5147 6577 8403 9907
1004 2441 4117 5173 6963 8860 9924
1060 2713 4159 5215 7079 8916 9957
1183 2732 4172 5240 7086 8919
1460 2752 4177 5395 7098 9008
1500 2859 4247 5447 7255 9080
1538 3099 4404 5452 7332 9197
1562 3110 4414 5761 7367 9224

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:25/01/24

DAY - NALLANERAM SERIES Dr No:223
1st Prize Rs.50000/- 633259
2nd Prize Rs.7000/- 57439
3rd Prize Rs.3500/-
05441 09309 20171 30431 32263
41842 53355 72408 74492 99810
4th Prize Rs.200/-
0030 1869 3194 4417 6695 7767 9069
9489 9844 9882
5th Prize Rs.100/-
0112 1246 1288 1512 2027 2375 6094
6413 7382 9468
6th Prize Rs.50/-
0062 1992 3300 5363 6842 8131 9432
0069 2261 3353 5594 7088 8139 9502
0090 2317 3387 5685 7091 8163 9558
0176 2388 3512 5815 7105 8181 9569
0292 2423 4048 5970 7207 8337 9593
0378 2493 4300 6147 7295 8414 9699
0435 2627 4433 6206 7619 8493 9704
0483 2661 4434 6344 7665 8574 9747
0552 2928 4437 6348 7911 8657 9873
1123 2966 4586 6415 8006 8774 9990
1145 3024 4594 6451 8017 9022
1204 3026 4772 6456 8029 9105
1251 3050 4925 6523 8030 9130
1669 3127 4946 6539 8120 9150
1894 3230 5084 6774 8130 9395

DAY - MANI SERIES Dr No:82
1st Prize Rs.50000/- 449387
2nd Prize Rs.7000/- 90448
3rd Prize Rs.3500/-
00109 01460 07013 25388 64769
64989 71412 71530 83909 99562
4th Prize Rs.200/-
0110 0558 5451 5498 6367 6849 7614
7790 8699 9441
5th Prize Rs.100/-
0737 2059 2326 2367 4168 5884 6551
7603 8185 9007
6th Prize Rs.50/-
0226 2387 4420 5582 6742 7762 9530
0234 2478 4534 5741 6789 7767 9541
0318 2795 4587 5777 6811 7800 9599
0359 2805 4607 5881 6815 7853 9600
0402 2957 4639 5929 6825 7861 9674
0577 3096 4916 5998 6953 8558 9889
0807 3110 4952 6014 6956 8862 9909
0912 3311 4967 6019 7190 8933 9969
1161 3482 5171 6020 7320 8976 9976
1685 3531 5192 6025 7402 9077 9999
1745 3897 5341 6026 7408 9097
1844 4004 5368 6209 7533 9182
1889 4093 5394 6308 7598 9187
1997 4224 5477 6436 7628 9245
2327 4315 5504 6532 7629 9438

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:25/01/24

DAY - KUMARAN SERIES Dr No:223
1st Prize Rs.50000/- 923989
2nd Prize Rs.7000/- 54627
3rd Prize Rs.3500/-
02175 25225 49695 53799 59334
65512 67704 70662 72798 76005
4th Prize Rs.200/-
0402 0990 3199 3494 4084 4949 6055
6998 8051 8479
5th Prize Rs.100/-
0054 0090 2338 2627 2906 3095 4156
4908 4922 9555
6th Prize Rs.50/-
0043 1292 3194 5233 6824 8026 8826
0116 1430 3331 5297 6859 8181 9103
0168 1570 3388 5334 7005 8196 9229
0320 1791 3408 5341 7087 8227 9230
0330 1880 3460 5441 7127 8265 9291
0349 1900 3509 5497 7196 8272 9381
0766 1910 3804 5660 7329 8310 9462
0822 2189 3935 5812 7607 8389 9561
0846 2231 3967 5991 7669 8439 9918
0869 2301 4318 6024 7706 8458 9966
0888 2370 4414 6033 7822 8515
0988 2484 4492 6351 7857 8556
1037 2660 4800 6396 7877 8640
1143 3064 4808 6612 8002 8751
1234 3138 5116 6654 8024 8777

DAY - VISHNU SERIES Dr No:223
1st Prize Rs.50000/- 437506
2nd Prize Rs.7000/- 67919
3rd Prize Rs.3500/-
03595 08670 13481 44330 51371
56308 72125 85727 86170 89224
4th Prize Rs.200/-
1441 2511 2980 3335 5704 6017 8000
8538 9212 9861
5th Prize Rs.100/-
1653 1886 1887 3987 4663 5750 7061
7730 8713 9779
6th Prize Rs.50/-
0010 2456 3710 4471 6176 7803 9366
0043 2583 3856 4494 6278 8019 9437
0156 2657 3957 4659 6487 8151 9489
0181 2761 3975 4662 6504 8191 9503
0350 2849 3989 4800 6682 8209 9598
0396 2920 4042 4844 6782 8497 9619
0762 2967 4072 4912 6796 8589 9639
0811 3001 4075 5059 6834 8598 9659
1236 3009 4207 5088 6982 8935 9832
1241 3305 4245 5096 6987 8988 9959
1366 3352 4268 5156 7192 9041
1416 3449 4363 5214 7355 9146
1591 3515 4402 5348 7407 9197
1791 3625 4456 5831 7606 9255
2259 3707 4463 5936 7693 9339

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:25/01/24

SWARNALAXMI SERIES Dr No:223
1st Prize Rs.50000/- 241501
2nd Prize Rs.7000/- 74121
3rd Prize Rs.3500/-
17283 28663 39694 41936 52843
63525 74637 85504 96170 96830
4th Prize Rs.200/-
0877 1073 1179 1522 2477 3462 4958
5377 6081 9326
5th Prize Rs.100/-
0553 1092 1154 2117 3331 4417 4530
5235 6410 9026
6th Prize Rs.50/-
0175 1201 2927 4157 6026 7479 8843
0349 1320 2974 4178 6028 7506 9235
0365 1321 3059 4644 6334 7591 9414
0370 1403 3069 4682 6361 7627 9436
0392 1448 3114 4687 6380 7632 9453
0617 1503 3130 4690 6441 7814 9688
0716 1666 3295 4697 6585 7890 9714
0763 1671 3371 4790 6819 7955 9843
0773 1813 3428 4888 6824 7963 9865
0786 1881 3437 4912 6972 8316 9914
0832 2207 3713 4994 7076 8338
0850 2291 3847 5380 7121 8387
0857 2446 3892 5748 7204 8419
0960 2636 3992 5821 7441 8474
1150 2889 4154 6007 7442 8700

DAY - LION SERIES Dr No:82
1st Prize Rs.50000/- 262100
2nd Prize Rs.7000/- 51148
3rd Prize Rs.3500/-
16618 27137 38527 38622 49821
51973 62374 73959 84643 95199
4th Prize Rs.200/-
1209 2547 3014 3171 3563 4740 5669
5914 6375 8703
5th Prize Rs.100/-
0914 1641 2221 2566 5069 6743 8230
8913 9720 9881
6th Prize Rs.50/-
0170 1612 2750 3748 5429 6880 8785
0291 1635 2854 3860 5618 6983 8864
0295 1770 2857 3898 5661 7225 8954
0372 1844 2881 3938 5920 7393 9266
0383 1907 3108 4012 5999 7521 9380
0683 2054 3114 4131 6048 7575 9387
0760 2095 3145 4216 6054 7727 9627
0810 2131 3165 4415 6071 7752 9730
0864 2140 3204 4489 6132 7777 9797
1003 2321 3232 4572 6326 7795 9858
1066 2354 3435 4859 6385 7875
1275 2477 3455 5122 6516 8192
1400 2512 3525 5250 6623 8233
1554 2610 3545 5263 6766 8253
1572 2647 3713 5346 6851 8540

# రూ.3,119కోట్లతో సెల్ టవర్లు

≫ విలేజీ క్లినిక్స్, ఇంగ్లీషు మీడియం స్కూల్స్ ఇవన్నీ కుడా గ్రామ రూపురేఖలను మారుస్తాయన్నారు.ఈ ప్రాంతంలో టెలికాం సేవలు కారణంగా ఇవి మరింత బలోపేతంగా నడుస్తాయన్నారు. భవిష్యత్తులో 4 జీ సేవలను 5 జీసేవలుగా రిలయెన్స్ అప్‌గ్రేడ్ చేస్తుంది,ఆయా పల్లెల్లో గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు,విలేజీ క్లినిక్స్, ప్రభుత్వ పాఠశాలలు అన్నింటికి మరింత కనెక్టివిటీ మెరుగైన నాణ్యతతో అంతర్జాల సేవలు అందుతాయి. దీంతో పాటు విద్యార్థులకు ఇ-లెర్నింగ్ అందుబాటులోకి వస్తాయి.ఆరోగ్య సేవలు మరింత మెరుగ్గా అందుతాయి.ఆర్థికంగాను ఆయా ప్రాంతాలకు మరింత లబ్ది చేకూరుతుందన్నారు. రాష్ట్రంలో సెల్ సర్వీసులు లేని 5,459 ఆవాసాలకు సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని సంబంధిత శాఖలతో మాట్లాడుకుని, మార్గదర్శకాలను సులభతరం చేసుకుని, సెల్‌టవర్లు ఏర్పాటు కార్యక్రమాన్ని వేగవంతం చేసే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది.ఈ వ్యవస్థకు అవసరమైన మౌలిక సదుపాయాలను యుద్ధ ప్రతిపాదికన ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఈ వ్యవస్థలో అంతర్భాగంగానే టవర్స్‌ను ఏర్పాటు చేసి 4జీ సేవలను గ్రామాలకు అందుబాటులోకి తీసుకుని వచ్చిన సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ అందరికి అభినందనలు తెలిపారు, కేంద్ర ప్రభుత్వ టెలీ కమ్యూనికేషన్స్ విభాగానికి, జియోకు,ఎయిర్‌టెల్,బీఎస్ఎన్ఎల్ అందరికి సీఎం జగన్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్య,వైద్యం,వ్యవసాయం,పారిశ్రామిక రంగాల్లో మనం అనేక సంస్కరణలను తీసుకుని వచ్చామన్నారు.మహిళలందరి సంక్షేమానికి చర్యలు తీసుకున్నామన్నారు.ఈ సేవలు మారుమూల ప్రాంతాలకు విస్తరించాలంటే సాంకేతికంగా మనం అభివృద్ది సాధించాల్సిన అవసరాన్ని గుర్తించామన్నారు.అందుకే ఎక్కడో శివారుల్లో ఉన్న గ్రామాల్లో సైతం ప్రతి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో అంతర్జాల సేవలు విస్తరించామన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు ఎక్కడ ఎటువంటి మార్కెటింగ్ డిమాండ్ ఉందో గుర్తించ వచ్చునన్నారు.

# మన వారసత్వ సంపద 'అయోధ్య'

≫ కుటుంబాలు అత్యంత తక్కువగా ఉండటం మనకు గర్వకారణమని సంక్షేమపథకాలు ప్రపంచంలో ఏదేశంలోనూ లేనివిధంగా అమలు అవుతున్నాయని గుర్తుచేసారు. భారత రత్న అవార్డు పొందిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు మున్మునివాళులర్పించారు. సామాజిక న్యాయంకోసం ఆయన అవిశ్రాంతంగాపోరాడారని కొనియాడారు వెనుకబడిన తరగతుల సంక్షేమానికి జీవితం అంకితంచేసిన నేత ఠాకూర్ అని అన్నారు. భారత దేశం ప్రజాస్వామ్యానికి తల్లివంటిదని పేర్కొన్న రాష్ట్రపతి పాశ్చాత్యప్రజాస్వామ్య భావన కంటే భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ అత్యంత పురాతనమైనదని అన్నారు. భారత్ ప్రస్తుతం అమృత్‌కాల్‌దశలో ఉన్నదని పేర్కొన్న ముర్ము దేశాన్ని కొత్తశిఖరాలకు తీసుకెళ్లే సువర్ణావకాశం దేశప్రజలకు ఉన్నదన్నారు. మనలక్ష్యాలను సాధించడంలోప్రతిపౌరుడి సహకారం చాలా కీలకమని ఆమె అన్నారు. కృత్రిమ మేథ, మెషిన్ లెర్నింగ్‌పైనా రాష్ట్రపతి ప్రస్తావించారు. టెక్నాలజీ మన జీవితంలో ఎలా సింహభాగం అయిందో కూడా చెప్పారు. అమృత్‌కాల్ కాలం అపూర్వమైన సాంకేతిక మార్పుల కాలం అని పేర్కొన్న ద్రౌపదిముర్ము కృత్రిమ మేథ, మెషిన్ లెర్నింగ్ వంటిసాంకేతిక పురోగతులు మన దైనందిన జీవితంలో కీలకభాగం అవుతున్నాయన్నారు. యువత కొత్త సరిహద్దులను అన్వేషిస్తోందని వారి మార్గంనుంచి అడ్డంకులు తొలగించేందుకు పూర్తిసామర్థ్యం వెలికితీసేందుకు మనం చేయగలిగినంతా చేయాలని యువతను మరింతగా ప్రోత్సహించాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వర్ధమాన్ మహావీర్,సామ్రాట్ అశోక, మహాత్మాగాంధీల బోధనలను ప్రతి ఒక్కరూ మననంచేసుకోవాలని కోరారు. అయోధ్యరామమందిరం ప్రనారంభోతనసవం భవిష్యత్తు చరిత్రకారులకు కరదీపికగా ఉంటుందని అన్నారు. ప్రపంచదేశాలకుధీటుగా ప్రతిష్టాత్మకంగా భారత్‌లో జీ20 సదస్సును నిర్వహించామని, వ్యూహాత్మక భాగస్వామ్యంతోపాటు దౌత్యబంధాలను కూడా మరింత పటిష్టంచేసుకోగలిగామన్నారు. దక్షిణాదిప్రపంచ వాణిగా భారత్ నిలిచిందని, ఆఫ్రికా ఖండానికి జీ20 కూటమిలో భాగస్వామ్యం భారత్ వేదికగానే జరిగిందని పేర్కొన్నారు. సంక్షేమపథకాలను అమలుచేయడమే కాకుండా కేంద్రప్రభుత్వం వాటి అమలును మరింత విస్తరించిందని అన్నారు. అభివృద్ధిపథంలోభారత్ శరవేగంగా ముందుకుపోతున్నదని, మన స్థూల దేశీయోత్పత్తి వృద్ధి ఇందుకు నిదర్శనమని అన్నారు. 2024లో భారత్ అగ్రరాజ్యాలకు ధీటుగా ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుచుకున్నదన్నారు. నిరుపేదలసంక్షేమానికి ప్రాధాన్యత పెరిగిందని, 81 కోట్లమందికి ఐదేళ్లపాటు ఉచిత బియ్యం పంపిణీ దేశంలోని సంక్షేమపథకాల్లో అత్యంత పెద్దది అని ఆమె కొనియాడారు. ఇంటింటికి కుళాయి పథకం కింద దేశంలో రక్షితమంచినీటిని అందించగలుగుతున్నారని, ప్రజల కనీస అవసరాలు తీరిస్తే అభివృద్ధి మొదలవుతుందని ఆమె అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యావిధానం వల్ల డిజిటల్ విభజనను ఏకీకృతంచేస్తుందని, దేశవ్యాప్తంగా ఒకేవిధమైన విద్యావ్యవస్థను తీసుకువస్తున్నదన్నారు. దీనివల్ల విద్యకు నోచుకోని వర్గాలకు సైతం చేరువచేస్తున్నట్లయిందన్నారు. ఆయుష్మాన్ భారత్ స్కీం కింద అందరు లబ్దిదారులకు ఒకే గొడుగు కిందకు తెచ్చామని అందువల్ల కార్పొరేట్ వైద్యం పేదలకు సైతం చేరువ అయిందన్నారు. స్వేచ్ఛ సమానత్వం అనేది ఇపుడు సుసాధ్యం అవుతున్నదని, ఆదిత్య ఎల్‌వన్, చంద్రయాన్ వంటివిచేపట్టి మన అంతరిక్ష శాస్త్రపరిశోధనలు ప్రపంచంలోని అగ్రదేశాలకు ధీటుగా నిలిచాయని అన్నారు. ప్రభుత్వం కొత్తగా తెచ్చిన నారీశక్తి వందన్ అభియాన్ చట్టంతో మహిళా సాధికారతకు పరిపూర్ణత ఏర్పడిందన్నారు. సుపరిపాలన, సుస్థిర పాలనలో ఇపుడు మహిళల భాగస్వామ్యం కూడాపెరుగుతున్నదన్నారు. మహిళా భాగస్వామ్యం పెరుగుతున్న కొద్దీ అన్నిరంగాల అభివృద్ధిపరంగా మరింత ముందుకు పోతామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టంచేసారు.

## వారం - వర్జ్యం

తేది : 26-01-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.పాడ్యమి రా. 1.20,పుష్యమి ఉ. 10.27,
వ.రా. 12.37-2.23,దు.ఉ. 9.04-9.49
2) మ. 12.50-1.35, శ్రావణ కార్తె
శుభసమయం ఉ. 9.45-10.15
రాహుకాలం-ఉ. 10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** మీ తెలివితేటలు నైపుణ్యం ప్రదర్శించటానికి ఒక చక్కని అవకాశము మీ ముందుకు వస్తుంది.

**వృషభం :** కొనుగోలు అమ్మకాల విషయంలో జాగ్రత్తలు పాటించండి. ఉద్యోగ యత్నాలపై దృష్టిని సారిస్తారు.

**మిథునం :** ప్రశాంతంగా ఆలోచించి కొన్ని నిర్ణయాలు తీసుకోవడం వలన ఆర్థికంగా లాభపడతారు.

**కర్కాటకం :** ఆర్థిక సంబంధ వ్యవహారాలలో లోటు పాట్లు తప్పక పోవచ్చు. వస్తులాభాలు.

**సింహం :** అనుకున్న కొన్ని కార్యక్రమాలు వాయిదా వేసుకోవలసి వస్తుంది. ధనలాభం.

**కన్య :** రావలసిన బాకీలు సమయానికి అందుతాయి. స్నేహితులతో కాలక్షేపం చేస్తారు.

**తుల :** మీ తెలివి తేటలు మీకన్నా ఇతరులకు ఎక్కువగా ఉపకరిస్తాయి. వైరాగ్య ధోరణిని అవలంబిస్తారు.

**వృశ్చికం :** మీ అనుభవం, సమర్థత మీ వృత్తి ఉద్యోగాలకు చక్కగా ఉపకరిస్తాయి. వాహన కొనుగోలు.

**ధనుస్సు :** బంధువుల నుండి ఆశించిన ఒక ఋణం గురించి వ్యతిరేక వార్తను వినవలసి ఉంటుంది. దైవదర్శనం.

**మకరం :** ఆర్థిక సంబంధమైన వ్యవహారాలలో అనుకూలత బాగుంటుంది. ఋణాలు తీరుస్తారు

**కుంభం :** సాధించింది కొంతైనా ఎంతో సాధించారనే ప్రచారం అధికంగా ఉంటుంది.

**మీనం :** కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు వెన్నుదన్నుగా నిలుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పాడిపరిశ్రమ వృద్ధి రంగంలో స్త్రీలకు ప్రాధాన్యం

## 'వైఎస్సార్ సన్న జీవుల నష్టపరిహారం' పథకంతో బీమా సౌకర్యం: సిఎం జగన్



**విజయవాడ, జనవరి25, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయ అనుబంధరంగాల్లో స్త్రీల భాగస్వామ్యం వృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. వ్యవసాయం తో పాటుగా పాడిపరిశ్రమ,ఇతర అనుబంధ శాఖల్లో స్త్రీల కన్నరిచే ఆసక్తిని ప్రభుత్వం గుర్తించింది.అందుకు అనుగుణంగా సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా జీవన క్రాంతి పథకంలో గ్రామీణ మహిళలను చేర్చనున్నది.సీఎం జగన్ మ్మోహనరెడ్డి ఈ అంశంలో అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు.ఈ సందర్భంలో ఆయన వ్యవసాయంలో రైతులు కీలక పాత్రను పోషిస్తున్న వాస్తవాన్ని గుర్తించాలని స్పష్టం చేసారు.వ్యవసాయానికి అనుబంధంగా పాల ఉత్పత్తి రంగాన్ని అభివృద్ధి చేస్తున్నట్లుగానే జీవక్రాంతి పథకాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.మహిళలకు మెరుగైన జీవనోపాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే' జగనన్న జీవక్రాంతి'పథకం ముఖ్య ఉద్దేశంమన్నారు.రైతులకు వ్యవసాయంతో పాటుగా ప్రత్యామ్నాయ ఆదాయ వనరులను వృద్ధి చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలను అందుబాటులోకి తీసుకుని వస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు,సీఎం జగన్ జీవనక్రాంతితో పాటుగా వ్యవసాయరంగంలో అందుబాటులోకి తీసుకుని వచ్చిన వివిధ పథకాల అమలుపై ఎప్పటికప్పుడు విస్తృత స్థాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. అధికారులకు ఈ పథకాల అమలుకు సంబందించి అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.ఏపీ సమాచార పౌరసంబంధాల శాఖ అందించిన వివరాలను అనుసరించి జీవన క్రాంతి పథకం కింద 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వారికి లబ్ధికల్పిస్తారు. మొత్తం మూడు విడతలుగా జీవన క్రాంతిపథకాన్ని అమలు చేస్తారు.ఇప్పటికే ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా అమలవుతుంది.మరింత మంది లబ్దిదారులను ఈ పథకం తీసుకుని రావాలని సీఎం జగన్ ఉద్దేశం.గతంలో వ్యవసాయ అనుబంధరంగాలపై ఇప్పటి వరకు ప్రభుత్వాలు ఉదాశీనతను ప్రదర్శించారని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వ హయంలో ఇవి పూర్తి నిర్లక్ష్యానికి గురయ్యాయినట్లు ఆయన అధికారులకు వివరించారు.వాటికి పునర్జీవం కల్పించాలని ప్రభుత్వం ఎన్నడు ఆలోచన చేయలేదన్నారు.తాను ప్రజాసంకల్ప పాదయాత్రం సందర్భంగా ఇచ్చిన ఈ రంగాలకు మంచి చేకూరుస్తామని వాగ్దానం చేసామన్నారు. చిత్తశుద్ధితో పథకాలు చేపడితే ఎలా ఉంటాయన్న అనే అందుకు ఉదాహరణంగా మనం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.మహిళలకు మెరుగైన జీవనోపాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే ' జగనన్న జీవక్రాంతి'పథకం ముఖ్య ఉద్దేశం అన్న విషయాన్ని గమనించాలన్నారు,వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడం ద్వారా.. రైతుల్లో మరింత ఆర్థిక అభివృద్ది వస్తుందనా న్నరు గత ప్రభుత్వాలు ఈ అంశాన్ని ఉద్దేశంగా నిర్లక్ష్యం చేశాయని ఆయన పలు పర్యాయాలు ప్రస్తావించారు,. జగనన్న జీవక్రాంతి పథకాన్ని అమూల ఒప్పందం చేసుకోవడం ద్వారా పాడి రైతులకు, మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తుందన్నారు.' జగనన్న జీవక్రాంతి' పథకం ప్రారంభించామన్నారు..

మహిళలకు ఆర్థిక వనరులు పెరగాలని.చేయూత, ఆసరా పథకాల ద్వారా ప్రతి ఏటా ఇంచుమించుగా రూ.6000వేల కోట్లుకుపైగా అందిస్తున్నామన్నారు. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పశువుల పెంపకంపై శిక్షణా కేంద్రాలు.తూర్పు గోదావరి జిల్లాలో అల్లానా ఫుడ్స్ కేంద్రం ఏర్పాటు చేయనున్నామన్నారు.రాష్ట్రంలో మ్యాంగో ప్రాసెసింగ్ యూనిట్‌పై అల్లానా ఆసక్తిని కన్పరుస్తోందన్నారు.' వైఎస్సార్ సన్న జీవుల నష్టపరిహారం' పథకంతో ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడంతో పాటు పశుకిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేస్తాం. మూడు విడతల్లో గొర్రెలు, మేకల యూనిట్లు పంపిణీ చేస్తాం. పశువుల సంరక్షణ బాధ్యత రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఉంటుంది. జగనన్న క్రాంతిపథకం అత్యంత తృప్తినిచ్చే పథకం అన్నారు. వ్యవసాయంతో పాటుగా మేకలు,పశువులు,కోళ్ళు. చేపల సాగు వంటివి చేపడితే రైతు కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. కరువు,కాటకాలు వచ్చినా అవి ఆదుకుంటాయన్నారు. రైతన్నలకు అక్క చెల్లెమ్మలకు అదనంగా ఆదాయం కల్పించే వనరులు అవి అన్నారు.

## 29నుండి విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై బహిరంగ విచారణ



**తిరుపతి,జనవరి 25ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్‌పిడి సిఎల్) 2024-25 ఆర్థిక సంవత్సరానికి సమర్పించిన ఆర్థిక ఆవశ్యకత, విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై ఈనెల 29వతేదీ నుండి 31వరకు మూడురోజులు రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనుంది. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ /ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ఏపిఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. విశాఖపట్నంలోని ఏపిఇడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుండి ఈనెల 29,30,31 తేదీల్లో ఉదయం 10,30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు జరిగే ప్రజాభిప్రాయ సేకరణ ప్రత్యక్ష కార్యక్రమాన్ని వినియోగదారులు /అభ్యంతరదారులు లైవ్‌స్ట్రీమింగ్ లింక్‌ను సంప్రదించాలి. హెచ్‌టిటిపిఎస్:// డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. ఎపి ఈఆర్టరన్‌పవర్. కామ్/ఎపిఇ ఆర్‌సి పబ్లిక్‌హియరింగ్ ద్వారా వీక్షించవచ్చని తెలిపారు. ఎపిఇఆర్‌సి ఛైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా అభ్యంతదారులు తమకు సమీపంలోని ఏపిఎస్‌పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయాల నుండిగానీ, డివిజనల్ కార్యాలయాల నుండి పాల్గొనవచ్చన్నారు.టారిఫ్ ప్రతిపాదనలపై సలహాలు తెలియ జేయవచన్నారు.

# తిరుమల సమాచారం

## బర్డ్ ట్రస్టుకు రూ.11లక్షలు విరాళం



**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న బర్డ్ ట్రస్టుకు ఓ దాత 11లక్షలు రూపాయలు విరాళమిచ్చారు. ఢిల్లీకి చెందిన రమా సివిల్ ఇండియా కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ తరపున ప్రతినిధి వై.రాఘవేంద్ర

ఈ విరాళాల డిడిని జెఇఓ సదాభార్గవికి అందజేశారు.

## కొండపై కళ్యాణకట్టలో అనధికార తనిఖీలు



**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలోని ప్రధాన కల్యాణకట్టలో ఏక్‌నిరంజన్ తనకు సంబంధంలేని విభాగంలో తలదూర్చి పెత్తనం చలాయించడం ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది. తోటి ఉద్యోగులను కించపరిచే విధంగా అక్కడ విధుల్లో ఉన్న వారిని తనిఖీల పేరుతో బెంబేలెత్తించారు. ఇంతకీ ఆ ఏక్‌నిరంజన్ కల్యాణకట్టలో పెత్తనం చేయాల్సిన అవసరం ఏముందనేది కూడా సంచలనంగా మారింది. ఈ ఏక్‌నిరంజన్ పెత్తనంతో టిటిడి ఉద్యోగసంఘాల నాయకులు, ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో వెలుగుచూసింది. టిటిడిలో సీనియర్ అసిస్టెంట్‌గా చలామణి అవుతున్న ఏక్‌నిరంజన్ 2019లో జరిగిన ఉద్యోగుల బ్యాంకు ఎన్నికల్లో ఓడిపోయాడు. దీంతో ఆయన తన పెత్తనం లేకపోయిందని తన నాయకత్వంతో ఉద్యోగులపై పట్టుకోసం పాకులాడుతున్నాడు. సీనియర్‌అసిస్టెంట్ హోదాలో ఉన్న ఆ ఉద్యోగి తన క్రింది స్థాయి ఉద్యోగులు, సిబ్బందితో కుటుంబసభ్యునిలా మెలగి, వారి సంక్షేమాన్ని పట్టించుకోవాల్సిన ఉద్యోగి ఏకంగా తన ఆధిపత్యం చలాయించడం కోసం తిరుమలలో తనకు సంబంధంలేని విభాగంలో తలదూర్చాడు. ఏకంగా అక్కడ విధుల్లో ఉన్న క్షురకులను పైకి లేపి తనిఖీలు చేయడంతో ఒక్కసారిగా ఉద్యోగులు బెంబేలెత్తిపోయారు. చేసేది ఏమీలేక ఆయన వికృతచేష్టలతో కల్యాణకట్టలో నాయీబ్రాహ్మణులను భయబ్రాంతులకు గురిచేశాడు. ఏడుకొండలవాడా గోవిందా గోవింద నామంతో తిరుమలకు వచ్చి తమ మొక్కులు తీర్చుకోవడంలో భాగంగా తలనీలాలు సమర్పించే భక్తులు తమకు తోచినంత గౌరవప్రదంగా ఇచ్చుకునే నగదుపై కన్నేశాడా?అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కల గాలని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులు తెలి పారు. విఐపి బ్రేక్‌లో ఎమ్మెల్సీలు రఘువర్మ, చిరంజీవిరావు, తమిళ సినీనటుడు కృష్ణ, సినీరైటర్ డేనియల్ బాలాజీ శ్రీవేంకటేశ్వర స్వా మిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఇకపై జగన్ కుటుంబ సభ్యులకూ భారీ భద్రత

**విజయవాడ,జనవరి 25,ప్రభాతవార్త ప్రతినిధి** :ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల కోసం ఏపీలో ఒక ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకువచ్చారు.దీని కోసం తీసుకొచ్చిన ఏపీ స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ యాక్ట్ 2023కు ఆమోదముద్ర వేయడంతో చట్టరూపం దాల్చింది.చట్టం అమల్లోకి వచ్చినట్టు హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీశ్ కుమార్ గుప్తా నోటిఫికేషన్ విడుదల చేశారు.ప్రస్తుతం ఉన్న సీఎం సెక్యూరిటీ వింగ్ తో పాటు అదనంగా సీఎం భద్రత కోసం స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ ద్వారా ముఖ్యమంత్రి,భార్య, భర్త,తల్లితండ్రులు, పిల్లలకు పూర్తిస్థాయి భద్రత కల్పిస్తారు.సీఎం నివాసం వద్ద,రోడ్డు,రైలు,వాయు,జల మార్గాల్లో ప్రయాణించేటప్పుడు,నడక సమయంలో వారికి భద్రత ఉంటుంది.

## ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, జనవరి 25 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తూర్పు రాయలసీమ ( చిత్తూరు,ప్రకాశం, నెల్లూరు) పట్టభద్రుల ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ ఎన్నికయా ్యరు. ఈసందర్భంగా ఆయన మాట్లాడ ుతూ ఈ అసోసియేషన్‌లో 300కు పైచిలుకు కాలేజీలు సభ్యత్వాలు పొంది ఉన్నాయన్నారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు తమ అసోసియేషన్ తగు సలహాలు, సూచనలు అందిస్తుందన్నారు.

# 'ఎన్నికలకు సిద్ధం' టైటిల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి బొత్స, ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి సుబ్బారెడ్డి




**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి** సార్వత్రిక ఎన్నికల సమరానికి వైఎస్సార్ సిద్ధమైంది. ఈనెల 27 నుంచి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ సందర్భంగా భీమిలిలో తొలిక్యాడర్ సమావేశం గురువారం నిర్వహించారు. ఎన్నికల శంఖారావం సభను సిద్ధం టైటిల్‌తో అభివర్ణించారు. సిద్ధం టైటిల్ పోస్టర్‌ను రా ష్ట్ర పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి వైవీ సుబ్బారెడ్డిలు ఆవిష్కరించారు. దీంతోపాటు సిద్ధం థీమ్ పాటను కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 27న భీమిలిలో సీఎం జగన్‌తో తొలిక్యాడర్ సమావేశం జరగబోతోందన్నారు.ఎన్నికల వేళ మొదట ఉత్తరాంధ్రలో ఉన్న పార్టీ కేడర్‌ను సమయాత్తం చేస్తున్నామన్నారు. సిఎం జగన్ కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేస్తారన్నారు. రాష్ట్రంలో ఉన్న దుష్ట శక్తులను ఎలా ఎదుర్కోవాలో ఈ సభలో సీఎం చెబుతారన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో ఎంత అభివృద్ధి చేశామో, సంక్షేమం కార్యక్రమాలు చేశామో వివరిస్తారని ఆయన తెలిపారు. సీఎం మాట చెబుతున్నానను, మేము చేసిన మంచిని చూసే మళ్లీ మాకు అవకాశం ఇవ్వండి అని చెప్పారన్నారు. ఏ రాజకీయ నాయకుడు ఇలా చెప్పడం చూడలేదన్నారు. ఓటు లేని వ్యక్తులు ఈ రాష్ట్రంలోకి వచ్చి రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ రాష్ట్రానికి సంబంధంలేని వాళ్లు ఎలా ఉద్ధరిస్తారని చెబితే ఎలా నమ్ముతారని ఆయన ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఎన్నికలలో భాగంగా 34 నియోజకవర్గాల కార్యకర్తలు, గృహ సారథులు పాల్గొంటారని పార్టీ సమన్వయకర్త వైవీ .సుబ్బారెడ్డి చెప్పారు. 27న జరిగే సభలో ఈనాలుగున్నర ఏళ్లల్లో ఎలాంటి అవినీతికి తావు లేకుండా చేసిన పాలనను కార్యకర్తలకు తెలియజేస్తామన్నారు. ఎన్నికల తరుణంలో సీఎం జగన్ పై , ప్రభుత్వంపై పక్క రా ష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి చేస్తున్న కుట్రలను కార్యకర్తలకు తెలియజేయడానికి ఈ సభలను ఏర్పాటు చేస్తున్నామనా న్నరు. మొదట సభను ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు ఈ ప్రాంతంలో ఎక్కుకవగా ఉన్నారనే బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సభకు రెండున్నర లక్షల నుంచి మూడు లక్షల వరకు కార్యకర్తలు హాజరవుతారని అంచనా వేస్తున్నామని ఆయన చెప్పారు. వైస్సాఆర్ చనిపోయినప్పుడు ఉన్న పరిస్థితులు అందరికీ తెలుసునని, అలాంటి పార్టీలో షర్మిల ఉందని ప్రజలు గమనించాలని ఆయన విజఞప్తి చేశారు. అలాంటి కాంగ్రెస్‌లో ఉండి విమర్శలు చేయడం సరైనది కాదని ఆయన హితవు పలికారు. కుటుంబ విషయాలను ఇలా సమావేశాల్లో పెట్టడం ఆమెకే తెలియాలని, చంద్రబాబు స్క్రిప్ట్ చదవి అబద్ధాలు చెబుతున్నారని ఆయన విమర్శించారు.


**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 05th February 2024 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 24-01-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | RAJAMUNDRY | BATCHU CHINAVENKATA RAIDU | 3390987 | 2 | 159412.42 | 34.8 |
| 2 | RAJAMUNDRY | ROKKAM SANTOSH KUMAR | 7187777 | 1 | 21706 | 4.9 |
| 3 | RAMACHANDRAPURAM | KONDAPALLI SATTIBABU | 4509983 | 2 | 107203.5 | 22.5 |
| 4 | PEDDAPURAM | THOTA BHASKARARAO | 7401135 | 1 | 622208.42 | 130 |
| 5 | PEDDAPURAM | MOSA SATISH BABU | 7614845 | 1 | 135144 | 28.3 |
| 6 | RAVULAPALEM | BANDARU VENKATA RAMANA | 7413604 | 1 | 253851.43 | 52.3 |
| 7 | RAVULAPALEM | ALLAM VENKATRAO | 7434314 | 5 | 1542705.4 | 318.9 |
| 8 | RAVULAPALEM | PANDIRI VENKATESWARLU | 7549961 | 1 | 89643.01 | 18.7 |
| 9 | SUNKARAPALEM | KUPPALA SRINIVAS | 7359594 | 4 | 239420.01 | 50.5 |
| 10 | SUNKARAPALEM | SEELAM VENKATA SURYANARAYANA | 7409133 | 1 | 156340.66 | 31.8 |
| 11 | SUNKARAPALEM | KARRI SATISH | 7713330 | 1 | 29873 | 6 |
| 12 | KOTHAPETA | KONA MANIKANTA | 4563705 | 2 | 73417.38 | 15.8 |
| 13 | KOTHAPETA | KAKARA SPANDANA | 4607332 | 3 | 136905.12 | 29.1 |
| 14 | KOTHAPETA | DHARANALA DURGA LAKSHMI | 4632960 | 1 | 169766.86 | 34.5 |
| 15 | KOTHAPETA | BOKKA AKHILA | 4637682 | 1 | 162286.17 | 35 |
| 16 | KOTHAPETA | BANDARU VENKATA RAMANA | 7413604 | 1 | 21615.04 | 4.5 |
| 17 | KOTHAPETA | JALADANI MACHARA BABU | 7423114 | 3 | 489267.31 | 105.1 |
| 18 | KOTHAPETA | CHODAPANEEDI VIJAYALAXMI | 7533581 | 2 | 535233.94 | 108.2 |
| 19 | KOTHAPETA | REDDY GANGA SRI KUMARI | 7720796 | 4 | 2055371.76 | 416.4 |
| 20 | ANAPARATHI | ADABALA VEERA VENKATA KRISHNA RAO | 4174125 | 2 | 1134718.5 | 233.1 |
| 21 | JAGGAMPETA | KUPPA DURGAPRASAD | 4499364 | 2 | 94322.77 | 20 |
| 22 | JAGGAMPETA | NOOKAPALLI SATYAVATHI | 4536243 | 1 | 441138.37 | 91.6 |
| 23 | JAGGAMPETA | YALLA SURESH | 4606134 | 2 | 153943.63 | 31.8 |
| 24 | JAGGAMPETA | REPALLI SATYAVATHI | 4633714 | 1 | 53382.94 | 11.7 |
| 25 | JAGGAMPETA | THOTA BHASKARARAO | 7401135 | 2 | 98503.78 | 21.1 |
| 26 | JAGGAMPETA | KOLLUMALLA VEERA VENKATA SATYANARAYANA | 7640820 | 2 | 363276.53 | 78.2 |
| 27 | DOWLESWARAM | GALI KOTESWARA RAO | 4543872 | 1 | 150737 | 32.9 |
| 28 | KADIYAM | URJANI KANAKA RAJU | 4490012 | 2 | 23750.34 | 5.1 |
| 29 | KADIYAM | AKULA SURYA HANUMAN PRAVEEN BABU | 7612409 | 1 | 350437 | 72.95 |
| 30 | UPPADA | OSIPILLI PRAVEEN KUMAR | 7720435 | 2 | 349932.49 | 71.7 |
| 31 | MUMMIDIVARAM | GUDDATI NAGA MANESWARARAO | 4626009 | 4 | 910502.93 | 192.9 |
| 32 | MUMMIDIVARAM | SEELAM VENKATA SURYANARAYANA | 7409133 | 2 | 195329.91 | 43.6 |
| 33 | MUMMIDIVARAM | SARIPELLA SRINIVASA RAJU | 7489237 | 3 | 343990.98 | 70.1 |
| 34 | MUMMIDIVARAM | SAMANTHAKURTHI HARSHA DEEP | 7625138 | 5 | 356671.71 | 85.4 |
| 35 | PERURU | CHITTI NAGA VENKATA RAMANA | 4630885 | 1 | 108325.39 | 22.4 |
| 36 | AMBAJIPETA | YARLAGADDA NAGENDRA | 4630430 | 3 | 159149.03 | 33.61 |
| 37 | AMBAJIPETA | KADALI V | 4639820 | 1 | 37095.87 | 7.6 |
| 38 | AMBAJIPETA | VEMANA MAHALAXMI | 7697033 | 3 | 1538604.54 | 314.3 |
| 39 | DRAKSHARAMA | VASAMSETTI VENKATA RAMANA | 7654626 | 2 | 371974 | 78.3 |
| 40 | DRAKSHARAMA | NUKALA RAJESH | 7713324 | 2 | 182952 | 37.61 |
| 41 | DRAKSHARAMA | ADAPA NAGESWARA RAO | 7718210 | 3 | 343325.3 | 71.23 |
| 42 | DRAKSHARAMA | KALA SATYANARAYANA | 7718545 | 1 | 265949.52 | 54.69 |
| 43 | DRAKSHARAMA | CHEKURI VASUDEV VARMA | 7735540 | 2 | 151312.25 | 31.8 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

EAST GODAVARI | 26 January 2024


## అధైర్యపడొద్దు.. కార్యకర్తల కుటుంబాలను ఓదార్చిన నారా భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 25, ప్రభాతవార్త:** టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. చంద్రబాబు అరెస్టుతో తట్టుకోలేక చనిపోయిన టిడిపి కార్యకర్తల కుటుంబాలను ఓదార్చేందుకు తలపెట్టిన ఈ యాత్ర జిల్లాలో ఏవిధమైన హంగామా లేకుండా బాధిత కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. ఈ సందర్భంగా అధైర్యపడొద్దని కుటుంబ సభ్యుల కెప్పుడూ పార్టీ అండగా ఉంటుందని ఆయా కుటుంబాలకు భరోసా ఇచ్చారు. అమలాపురం, పి.గన్న వరం, రాజోలు, మండపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ యాత్ర నిర్వహించి, చనిపోయిన కార్యకర్తల చిత్ర పటాల వద్ద పూలు సమర్పించి వారి మృతికి ఘనంగా నివాళుల ర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తమ వంతు సహాయంగా ఒక్కో కుటుంబానికి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపేణా అందజేశారు.


28వ వర్ధంతి
26 జనవరి 2024



డాక్టర్ బి.వి. రావు
~ 1935 - 1996 ~

"ప్రతిఫలాపేక్ష లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వర్తించిన వాడు జననమరణచక్రం నుండి విముక్తుడై, అనుబంధనాలలో అతీతమైన ఉత్తమ స్థితిని పొందగలడు..."

భగవద్గీత. 2వ అధ్యాయము, 51వ శ్లోకము

లక్షలాది కోళ్ళ పెంపకందారుల కుటుంబాలలో ఆనందం నింపిన కర్మయోగికి ఆయన 28వ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము మరియు ఆయన ఆశయాలకు పునరంకితమవుతున్నాము.

V H GROUP
వేంకటేశ్వర హేచరీస్ గ్రూప్

NECC
NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
(Non-Govt. Public Charitable Trust)

వార్త

పది రూపాయల ఆదాయానికి వంద రూపాయలు ఖర్చు చేస్తే జీవితాంతం కష్టాలు తప్పవు.

- బెర్నార్డ్ షా

# పోలీసు సంస్కరణల అమలెప్పుడు?

మారిన పరిస్థితులకు అనుగుణంగా పోలీసు శాఖలో సంస్కరణలు తీసుకువచ్చి ముఖ్యంగా ఫ్రెండ్లీ పోలీసులను తయారు చేయాలనే ప్రయత్నాలు అంతగా ఆచరణరూపం దాల్చలేకపోతున్నాయి. ఉన్నవారిని చూస్తే భయం, లేనివారిని చూస్తే లోకువ అన్నట్టుగా వ్యవహరించడం పరిపాటిగా మారిపోయింది. ఇలాంటి వారు పోలీసుశాఖలో కొద్దిమంది మాత్రమే ఉన్నావారు చేసే వికృత చేష్టలు మొత్తం శాఖనే అప్రతిష్టపాలు చేస్తున్నాయి. పోలీసుశాఖలో సంస్కరణలు తీసుకురావాలని ప్రధానంగా ప్రజలతోవారి వ్యవహారశైలిలో మార్పులు తీసుకువచ్చి స్నేహపూర్వకంగా ఉండేలా చేయాలనే ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. తాజాగా హైదరాబాద్‌లో వ్యవసాయ యూనివర్సిటీలోని భూములను హైకోర్టుకు ఇవ్వొద్దంటూ ఆందోళనచేస్తున్న విద్యార్థులపై ఒకమహిళా పోలీసుకాని స్టేబుల్ వ్యవహరించిన తీరు సర్వత్రావిమర్శలకు తావిస్తున్నది. ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు ద్విచక్ర వాహనంపై వెళుతూ ఆందోళన చేస్తున్న ఒక విద్యార్థిని జుట్టుపట్టుకొని లాక్కెళ్లేందుకు ప్రయత్నించడంతో ఆమె కిందపడి స్వల్పగాయాలయ్యాయి. ఈ దృశ్యాలన్నీ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అన్ని స్థాయిల్లోనూ చర్చకు తెరలేపింది. ఇదే కాదు పోలీసు స్టేషన్లలో జరుగుతున్నహింస కూడా పెరిగిపోతున్నదనే చర్చ దేశవ్యాప్తంగా జరుగుతున్నది. మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయనే విమర్శలు వెల్లుబుకుతున్నాయి. పోలీసు చట్టంలో విధివిధానాల్లో కూడా మార్పులు తీసుకురావాలనే ప్రయత్నాలు ఏనాటి నుంచో జరుగుతున్నా అవి ఆచరణకు నోచుకోలేకపోతున్నాయి.1861లో బ్రిటిష్ పాలకులు తెచ్చిన పోలీసు చట్టాన్ని ఆధారం చేసుకొని మనదేశంలో నేటికీ పోలీసు వ్యవస్థ కొనసాగుతున్నది. కేంద్ర ప్రభుత్వం అప్పుడప్పుడు కొన్ని మార్గదర్శక సూత్రాలు ఇవ్వడం మినహా, పూర్తిస్థాయి సంస్కరణలు అమలు చేసేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయడం లేదనిచెప్పొచ్చు.దీనిపై ఎన్నో అధ్యయనాలు, నివేదికలు సమర్పించినా అటకెక్కించారు. నేషనల్ పోలీసు కమిషన్ విధానాన్ని సమగ్రంగా పరిశీలించి 1981 నాటికే దాదాపు ఎనిమిది నివేదికలు కేంద్రానికి అందినా అనేక ప్రతిపాదనలు ఫైల్స్‌కే పరిమితమయ్యాయి. అంతేకాదు పోలీసు సంస్కరణల కోసం అనేక కమిషన్‌లు, కమిటీలు ఏర్పాటు చేశారు.1971లో ఏర్పాటు చేసిన గోరేకమిటీ, 1993లో ఏర్పాటు చేసిన రెబరో కమిటీ, 2000 సంవత్సరంలో ఏర్పాటు చేసిన పద్మనాభయ్య కమిటీ, 2001లో సెక్యూరిటీ మీద మంత్రుల బృందం ఇచ్చిన నివేదిక, 2003లో మలిమత్ తదితర కమిటీలు అధ్యయనం చేసి ఇచ్చిన నివేదికలు కాగితాల్లోనే ఉన్నాయి.ఆ తర్వాత 1996లో ప్రజాప్రయోజన వ్యాజ్యం విశ్రాంత ఐపిఎస్ అధికారి ప్రకాశ్ దాఖలు చేసిన పిటిషన్‌తో మళ్లీ చర్చల్లోకి వచ్చింది. చివరకు ఈవిషయంలో సుప్రీంకోర్టు కలిగించుకోవాల్సి లేదో అనే విషయం తర్జనభర్జనలు జరిగాయి. అంతకుముందు వేసిన కమిషన్‌లు, కమిటీలు చేసిన సిఫార్సులను ప్రభుత్వం పెండింగ్‌లోపెట్టడం పోలీసు సంస్కరణలు మారిన కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అత్యవసరమని భావించి సుప్రీంకోర్టు 2006లో చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది. ఆ తీర్పు ప్రకారం ప్రతి రాష్ట్రంలో స్టేట్ సెక్యూరిటీ కమిషన్ ఏర్పాటు చేసుకొని పోలీసు వ్యవస్థ పనితీరును మెరుగుపరుచుకునేలా నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాల్సి ఉంటుంది. పోలీసు ఎస్టాబ్లిష్‌మెంట్ ఏర్పాటు చేసి శాఖలోని ఉన్నతాధికారుల నియామకాలు,బదలీలు, క్రమబద్ధీకరణ చేపట్టాలి. పోలీసులపైవచ్చే ఫిర్యాదులను విచారించేందుకు 'పోలీసు కంప్లైంట్స్ అథారిటీ'ని నెలకొల్పాలి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఎంత ఒత్తిడి తెచ్చినా అనేక రాష్ట్రాల్లో పోలీసు సంస్కరణలకు గూర్చి పట్టించుకోవడం లేదనే చెప్పొచ్చు. సుప్రీం తన ఆదేశాలను రాష్ట్రాలుపాటిస్తున్నాయా?లేదా?అని2008లో ముగ్గురుసభ్యులతో పరిశీలన కమిటీని కూడా నియమించింది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోసహా దాదాపు ఏ రాష్ట్రంలోనూ సుప్రీం ఆదేశాలను అమలుచేయడం లేదని వెలుగు చూసింది. ఆతర్వాత కొన్నిరాష్ట్రాల్లో కొంతమేరకు అమలు అవుతున్నా ఇప్పటికే దేశవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమలు కావడంలేదు. ఇక పోలీసు స్టేషన్‌లో నిందితులు చిత్రహింసలకు గురికాకూడదనే ఉద్దేశ్యంతో అన్ని పోలీసు స్టేషన్‌లు,వాటి పరిసరప్రాంతాల్లో నలుమూలలు కన్పించేలా సిసిటీవిలు ఏర్పాటు చేయాలని పరమవీర్ సింగ్ సైని వర్సెస్ బల్దీద్‌సింగ్ కేసులో సుప్రీం2020లో ఆదేశించింది. నేటికీ దేశంలో అనేక రాష్ట్రాల్లో పోలీసు స్టేషన్లలో పూర్తిస్థాయిలో సిసికెమెరాలు ఏర్పాటు చేయలేదనే చెప్పొచ్చు. కేంద్ర ప్రభుత్వం లెక్కలప్రకారం పోలీసు నేరాలపై యేటా మూడువేలకుపైగా ఫిర్యాదులు అందుతున్నాయి.ప్రస్తుతం కిందిస్థాయి పోలీసు అధికారులు తప్పు చేస్తే పైస్థాయి అధికారులకు ప్రజలు ఫిర్యాదుచేస్తున్నారు. వాటిపై ఉన్నతాధికారులు విచారణ జరుపుతున్నారు.అలా అంతర్గత విచారణలు సుదీర్ఘకాలం జరిగి ఆ తర్వాత శాఖాపరమైన నామమాత్రపు చర్చలతో ముగింపు పలుకుతున్నారు. తాము ఇచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ప్రజలకు తెలియడంలేదు.సుప్రీంకోర్టు ఆదేశించినట్లుగా దేశంలోని అన్నిరాష్ట్రాలు పోలీసులఫిర్యాదుల ప్రాధికార సంస్థ (సిసిఎ) ఏర్పాటు చేస్తే పోలీసు నేరాలపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేసే అవకాశం ఉంటుంది.ఇది పోలీసువ్యవస్థపై సామాన్యుల్లో సైతం నమ్మకాన్ని పెంచుతుంది. ఇప్పటికైనా పాలకులు ప్రజల హక్కులను, భద్రతలను దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

విద్య లేకపోయినప్పటికీ గర్వించేవాడు, దరిద్రుడైనప్పటికీ పెద్ద ఎత్తులు వేసేవాడు, పనులు చేయనప్పటికీ ధనాన్ని ఆశించేవాడు మూర్ఖుడు.



స్వామి వివేకానంద

కట్టెలు కొట్టేవాడు వచ్చినా చెట్టు తన నీడను ఇచ్చినట్లే, మీ ఇంటికి శత్రువు వచ్చినా ఆతిథ్యం ఇవ్వాలి.



ఫిలిప్స్

# ప్రజావాక్కు



## ప్రజాసంక్షేమమే ముఖ్యం

ఇటీవల కొందరు రాజకీయ నాయకులు ప్రజాసంక్షేమం కన్నా దేవుడు, భక్తి, గుళ్లు,గోపురాల వంటి వాటికే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు.ఆర్భాటంగా దేవుడికి ఉత్సవాలు వేడుకలు చేస్తున్నారు. ఈ విషయంలో ఇతరులను విమర్శిస్తూ ఇబ్బంది పెడుతున్నారు. ఇది సమంజసంకాదు. పూజలు, పునస్కారాల వంటి ఆధ్యాత్మిక భావాలు పూర్తిగా వ్యక్తిగతమైన విషయాలు. వీటిని ఎవరిష్ట ప్రకారం వారు చేసుకోవచ్చు. వాటి గురించి ప్రశ్నించే హక్కు, అధికారం ఎవరికి ఉండవు.ఎన్నికల్లో గెలుపుశాశ్వత అధికారంకోసం పాకులాడే స్వార్థబుద్ధిగలవారికి అసలే ఉండవు.

-మిథునం, హైదరాబాద్

## అంతర్జాతీయ సంబంధాలు మెరుగుపడేనా?

భారత్ గత సంవత్సరంలో సాధించిన అంతర్జాతీయ ప్రగతిని స్థిరీకరణ చేసుకోవడం అవసరం. అంతేకాదు ఆసియా భారత్ యూరప్‌లను కలుపుతూ ప్రతిపాదించిన ఎకనామిక్ కారిడార్‌ను పట్టాలెక్కించడం అవసరం. అంతేకాదు చైనాతో ఉద్రిక్తతలు నెలకొనకుండా మన చుట్టూ ఉన్న బంగ్లాదేశ్ నేపాల్ లాంటి దేశాలతో ఆరోగ్యకరమైన సంబంధాలు నెరవేడం అవసరం.అంతేకాదు రష్యాతో ఉన్న సంబంధాలతో ఉక్రెయిన్ యుద్ధం ఆపడం కూడా అంతే ముఖ్యం. ఇజ్రాయెల్ పాలస్తీనా మధ్య జరుగుతున్న యుద్ధం ఆపుదలకు ప్రపంచ దేశాలతో కలిసి ప్రయత్నం చేయడం అవసరం. పెరిగినయువజనాభాకు ఉపాధిఅవకాశాలు కల్పించడం అవసరం. ఇన్ని పనుల మధ్య భారత్ తన కొత్త సంవత్సరపు ప్రస్థానం కొనసాగించవలసిన అవసరం ఉన్నది.

-బి. అవినాష్, జనగామ

## కేంద్రం సహకరించాలి

ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రజాపాలన పచ్చిమోసమని బిజెపి రాష్ట్రశాఖ విమర్శిస్తోంది. ఈ పథకంలో నిజంగా మోసం అనేది ఉండి ఉంటే అది ఎంతోకాలం దాగదు. ఎప్పుడో అప్పుడు ఆ మోసం బయటపడి తీరుతుంది. అప్పుడే విమర్శలు చేయాలి. అయితే విమర్శలు చేయడం కాదు ఇక్కడ ముఖ్యం. కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో కృషి చేయడం, ఆరు గ్యారెంటీల అమలులో తాము కూడా భాగస్వాములై పేద ప్రజలకు సేవ చేయడమే ముఖ్యం.

-ఎం.ఎస్.శర్మ, హైదరాబాద్

## పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయండి

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం ఎంతో మంది నవాబులు, రాజులు పరిపాలించిన చారిత్రక నేపథ్యం కలిగిన నగరం మన భాగ్యనగరం. చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, గోల్కొండ కోట, పబ్లిక్ గార్డెన్, మక్కామసీద్, టూమ్స్, ట్యాంక్‌బండ్ ఇలా ఎన్నో పర్యాటక స్థలాలు ఉన్నాయి. చిలుకూరు,బాలాజీ, కీసరగుట్ట, పెద్దమ్మగుడి లాంటి దేవాలయాలు ఉన్నాయి. హైదరాబాద్‌కు దేశ, విదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. ఇంకా పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయాలి. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, మునగాల,సూర్యాపేటజిల్లా

## అతిథి గృహాలను నిర్మించాలి

కనీసం పాత మండల కేంద్రాలలో అతిథి గృహాలను నిర్మించడానికి ప్రభుత్వం చొరవ చూపాలి. అతిథి గృహాల నిర్మాణం అవశ్యకతను గుర్తించాలి. జిల్లాస్థాయి అధికారులు, మంత్రులు వచ్చినప్పుడు వారు కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి, సేద తీరడానికి ఈ అతిథి గృహాలు ఉపయోగపడతాయి. ఇలా అమాత్యులు అతిథిగృహాల దగ్గర ఉన్న సమయంలో ప్రజలు తమ సమస్యలు సైతం విన్నవించుకోవచ్చు. కావున ప్రభుత్వం ప్రజాసంక్షేమం కొరకు ఎంతో ఖర్చుచేస్తుంది. కాబట్టి అతిథి గృహాల నిర్మాణానికి, నిధులు విడుదల చేసి అవి నిర్మితమయ్యే విధంగా చూడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## రైతులను ఆదుకోవాలి

గత సంవత్సరం 2023 వర్షాకాలంలో వానలు సరిగా పడక అనావృష్టి ఏర్పడింది. వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల ప్రతికూల వాతావరణంలో పత్తి దిగుబడులు చాలావరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం మార్కెట్లో పత్తిక్వింటాలుకు 6,500 రూపాయలుగా ఉంది. పెరిగిన పంట సాగు ఖర్చులకు ఈ ధరలు రైతులందరికీ ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల మద్దతు ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50 శాతం కలిపి మద్దతు ధరను నిర్ణయించాలని 'స్వామినాథన్' కమిటీ సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

-ఎం.నారాయణ, నల్గొండజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 75 వసంతాల భారత గణతంత్ర ప్రస్థానం

*ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్రాలు పరిపాలన సాగించాలి. 235 సంవత్సరాల చరిత్రగల అమెరికా రాజ్యాంగంలో ఇప్పటివరకు కేవలం 27సవరణలు మాత్రమే జరిగాయి. కేవలం 75 సం॥రాల భారత గణతంత్ర దేశంలో మన రాజ్యాంగం వందకుపైగా సవరణలకు గురైనది. దేశంలో జరిగే మార్పులకు అనుకూలంగా ప్రజాశ్రేయస్సు కోసం రాజ్యాంగాన్ని సవరించడం అవసరమేకాని, రాజకీయ ఉద్దేశాలతో చీటికీమాటికీ సవరణలు చేయడంవలన రాజ్యాంగ మౌలిక స్వరూపం దెబ్బతినే అవకాశ ముంది. రాజ్యాంగాన్ని సవరించడానికి దేశంలోని రాజ్యాంగ నిపుణులతో, మేధావులతో, ప్రజల భాగస్వామ్యంతో కూడిన రాజ్యాంగ సవరణ సభ ఏర్పాటు చేయాలి. వారి సూచనల మేరకే రాజ్యాంగ సవరణలు జరగాలి.*



సుంకవల్లి సత్తిరాజు

ప్రజాస్వామ్య పద్ధతిలో దేశాన్ని సక్రమదిశలో నడిపించడానికి ఉద్దేశించిన మహోన్నతమైన శాసన గ్రంథమే 'భారత రాజ్యాంగం'. ఇలాంటి ఉత్కృష్టమైన రచనకు శ్రీకారం చుట్టిన రాజ్యాంగంలో మహోమహులైన రాజనీతి కోవిదులు,అపారమైన మేథాశక్తి సంపన్నులు, బహుముఖ ప్రజ్ఞావంతులు, విద్యావంతులు ఎంతో మంది తమ అమూల్యమైన అభిప్రాయాలను క్రోడీకరించి భారతదేశ సార్వభౌమత్వ పరిరక్షణకు సమైక్యతకు భిన్నత్వంలో ఏకత్వ సాధనకు రాజ్యాంగాన్ని ఒక ప్రతిరూపంగా మలచి, దేశ ప్రజలకు అందించారు. అప్పట్లో దేశంలో నెలకొన్న పరిస్థితులను, అంటరాని తనాన్ని కుల వివక్షతను, మత సంఘర్షణలను అంచనావేసి మేధోమథనం జరిపి, సాంఘిక రుగ్మతలను రూపుమాపి, దేశాన్ని ఏక తాటిపై నడిపించాలన్న తపనతో అవిశ్రాంతమైన కృషితో, దేశహితాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా ఆలోచనలు సాగాయి.విస్తృతమైన చర్చలు, అనేక తర్జనభర్జనల అనంతరం భిన్న వైరుధ్యాలు గల సువిశాల భారతానికి అనువైన భారత రాజ్యాంగం రూపొందించాలన్న సంకల్పానికి అంకురార్పణ జరిగింది.డా.బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యులముసాయిదా కమిటీ రాజ్యాంగానికి తుది మెరుగులు దిద్దింది. అంబేద్కర్ మేధస్సుకు ప్రతిబింబమే భారత రాజ్యాంగం అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అందుకే ఆయనను భారత రాజ్యాంగ రూపశిల్పిగా అభివర్ణించడం జరిగింది. ప్రస్తుత భారత రాజ్యాంగం 448 ఆర్టికల్స్,25భాగాలు,12 షెడ్యూల్స్‌తో ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా పేరొందింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సుమారు రెండున్నర సంవత్సరాలకు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. స్వాతంత్ర్యానికి కొద్ది నెలల ముందు రాజ్యాంగ రచన కోసం రాజ్యాంగ సభ ఏర్పడింది. రాజ్యాంగ సభ ఏర్పడిన సుమారు మూడు సంవత్సరాలకు భారత రాజ్యాంగం ఆమోదం పొంది,ఆ తర్వాత రెండు నెలలకు అమల్లోకి వచ్చింది. 1950 జనవరి 26వ తేదీన భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద,లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా ఆవిర్భవించింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవం రిపబ్లిక్ డేగా యావద్భారతం జరుపుకుంటున్నది.ప్రజలు తమను తాము పాలించుకునే ప్రజాస్వామ్య ప్రక్రియను గణతంత్రం లేదా రిపబ్లిక్ అంటారు.భారతదేశంతోపాటు అమెరికా,ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, బ్రెజిల్, డెన్మార్క్, న్యూజిలాండ్ వంటి దేశాలు లిఖిత రాజ్యాంగాలను కలిగిఉన్నాయి. అమెరికాలో 235 సంవత్సరాల నుండి లిఖిత రాజ్యాంగం అమల్లో ఉంది. భారతదేశం 75 వసంతాల గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంలో భారత రాజ్యాంగ రచన ఎలా కొనసాగింది? రాజ్యాంగంద్వారా పౌరులకు ఎలాంటి హక్కులు లభించాయి?ప్రజాస్వామ్యాన్ని ఎలాకాపాడుకోవాలి? స్వాతంత్ర్యం వచ్చే నాటికి భారత జనాభా సుమారు 34కోట్లు.అప్పట్లో అదేఎక్కువ జనాభాగా భావించేవారు. బ్రిటిషు వారు దేశం వదలిపోయే నాటికి దేశప్రజలు కులాలవారీగా, మతాలవారీగా చీలిపోయారు.పాకిస్థాన్ మత ప్రాతిపదికన విడిపోయింది. దేశ విభజన అనేక విపరిణామాలకు దారితీసింది.ఎన్నో రకాల వైరుధ్యాలతో కూడిన భారతదేశాన్ని ఒక్కటిగా చేసి, దేశ సమైక్యత, సమగ్రత,సార్వభౌమత్వ పరిరక్షణకు, పటిష్టమైన యంత్రాంగం అవసరమైనది. అందుకోసం విశేషమైన కృషి జరిగింది. దేశాన్ని కాపాడేందుకు ఒక పటిష్టమైన రాజ్యాంగం అవసరం. అలాంటి రాజ్యాంగం రచన కోసం రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది. రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ స్వాతంత్ర్యానికి పూర్వమే పురుడుపో




నేడు గణతంత్ర దినోత్సవం

సుకుంది.దేశ ప్రజలమధ్య ఎలాంటి విబేధాలు లేకుండా శాంతియుత వాతావరణంలో జీవించడానికి అనేకఏర్పాట్లతో కూడిన చట్టబద్ధ మైన యంత్రాంగం అవసరమనే భావన రాజ్యాంగ రూప కల్పనకు దారితీసింది. ఎంతోమంది మేధావులు సూచించిన ఫలితంగానే రాజ్యాంగ సభ ఏర్పడింది. రాజ్యాంగ రచన కోసం ఎంతోమంది ప్రముఖులు అవిశ్రాంతంగా కృషిచేశారు.బ్రిటిష్,అమెరికా,రష్యా,కెనడా, ఐర్లాండ్, జర్మనీ లాంటి సుమారు 60 దేశాలకుపైగా రాజ్యాంగాలను సునిశితంగా పరిశీలించి, తీవ్ర కసరత్తు జరిపిన రాజ్యాంగ సభ ఆయా దేశాల రాజ్యాంగాలలోని కొన్ని ముఖ్యమైన అంశాలను మన రాజ్యాంగంలో చేర్చడం జరిగింది. భారత ప్రజల విస్తృతప్రయోజనాలకోసం జరిగిన సుదీర్ఘ కసరత్తు ఫలితమే భారత రాజ్యాంగ ఆవిర్భావం.1947 ఆగస్టు 15వ తేదీన భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. స్వాతంత్ర్యానంతరం ఎన్నో కుల,మత, ప్రాంత,భాషా, సంస్కృతులతో నిండిన భారతదేశాన్ని పటిష్టంగా నడపడానికి శక్తివంతమైన రాజ్యాంగం తయారు చేయబడింది. పలువురు భారతీయ మేధావులు సభ్యులుగా గల రాజ్యాంగసభ భారత లిఖిత రాజ్యాంగాన్ని సుదీర్ఘకసరత్తు తర్వాత 1949 నవంబరు 26వ తేదీన ఆమోదించింది. 1950 జనవరి 26వ తేదీ నుండి అమల్లోకి వచ్చింది.భారత రాజ్యాంగం 74 సంవత్సరాలు పూర్తి చేసుకొని 75వ సంవత్సరంలో ప్రవేశించింది. గణతంత్ర దేశంగా ఆవిష్కరించబడిన భారతదేశంలో రాజ్యాంగం పౌరులకు అనేక ప్రాథమిక హక్కులు,ప్రాథమిక బాధ్యతలు ఇవ్వడం జరిగింది. కాలా నుగుణంగా మనం రాజ్యాంగంలో మార్పులుచేర్పులు చేసు కుంటూ ముందుకు సాగుతున్నాం.ఎన్ని రాజ్యాంగ సవరణ లు జరిగినా అవి పాలకుల సౌలభ్యానికే తప్ప పాలితుల సౌకర్యానికి కాదన్న భావనప్రజల్లో గూడు కట్టుకుపోయింది. ప్రజా సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోతున్నాయి. చట్టబద్ధమైన వ్యవస్థలు నిర్వీర్యమవుతూనే ఉన్నాయి.స్వయం ప్రతిపత్తిగల సంస్థలన్నీ కుప్పకూలిపోతూనే ఉన్నాయి.ఎన్ని సవరణలువచ్చినా, ఎంతగా రాజకీయ చైతన్యం పెల్లుబికినా దేశం ఇంకా వెనుకబడే ఉండడం బాధాకరం.దేశంలో ఇంకా నిరక్షరాస్యత కొనసాగుతూనేఉంది.ప్రభుత్వాలు ఎన్నిసంక్షేమ పథకాలు ప్రకటించినా ఆర్థికఅంతరాల మధ్య పేద, మధ్య తరగతి ప్రజల జీవనం కడు దుర్భరంగాఉంది. 'గుడ్ గవ ర్నెన్స్' గగన కుసుమంలా మారింది. ప్రజలకు కావలసిన దీర్ఘకాలిక ప్రయోజనాలకై ప్రభుత్వాలు దృష్టిసారించాలి. అభివృద్ధితోనే ప్రజల అవసరాలు తీరుతాయి. తాత్కాలిక ప్రయోజనాల వలన ప్రజలజీవితాలు బాగుపడవు.ప్రగతికి ప్రతిబంధకంగా మారిన పథకాలకు అన్నిరాజకీయపక్షాలు స్వస్తివాక్యం పలకాలి. ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థలు కలుగచేసుకుని రాజకీయ పార్టీల ఎన్నికల వాగ్దానాలపై నిషేధం విధించాలి. దీర్ఘకాలిక అవసరాలపై దృష్టి సారించినట్టు అన్ని రాజకీయ పక్షాలకు దశాదిశా నిర్దేశించాలి. అవినీతి, ఆశ్రిత పక్షపాతం, ఓట్లకొనుగోలుతో ప్రజాస్వామ్యం పరిహాస ప్రాయమవుతున్న నేపథ్యంలోఅభివృద్ధిని ఆశించడం అత్యాశేకాగలదు.దశాబ్దాల తరబడి ఓట్లవేటలోపడి అన్ని పక్షాలు ఉచితానుచితాలు మరచి, అనుచితంగా ఉచిత పథకాలతో ప్రజలకు ఓట్లగాలం వేస్తున్నాయి.యధాశక్తి మనం కూడా తాత్కాలిక ఉపశమనం కోసం వెంపర్లాడుతున్నాం. రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా దేశ అభివృద్ధికి పాటుపడాలి.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగంలో తగిన మార్పులు చేయాలి. రాజ్యాంగాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. రాజ్యాంగం అందరికీ ఒకేవిధంగా వర్తించే విధంగా న్యాయ వ్యవస్థలు చొరవ తీసుకోవాలి. ఇతర రాజ్యాంగాల కంటే భారతదేశ రాజ్యాంగం అతివిశిష్టమైనది. మనదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. ప్రపంచంలో ఐదవ ఆర్థిక శక్తిగా,జనాభాలో ప్రపంచంలో మొదటిస్థానం ఆక్రమించింది. ఇంతటి జనాభా గలదేశాన్ని సమర్థవంతంగా పాలించడానికి రాజ్యాంగంలో పొందుపరచబడ్డ నియమనిబంధనలు సజావుగా కొనసాగాలి. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్రాలు పరిపాలన సాగించాలి. 235 సంవత్సరాల చరిత్ర గల అమెరికా రాజ్యాంగంలో ఇప్పటివరకు కేవలం 27సవరణలు మాత్రమే జరిగాయి.కేవలం 75 సం॥రాల భారత గణతంత్ర దేశంలో మన రాజ్యాంగం వందకుపైగా సవరణలకు గురైనది. దేశం లో జరిగే మార్పులకు అనుకూలంగా ప్రజాశ్రేయస్సు కోసం రాజ్యాంగాన్ని సవరించడం అవసరమేకాని, రాజకీయ ఉద్దేశాలతో చీటికి మాటికీ సవరణలు చేయడం వలన రాజ్యాంగ మౌలిక స్వరూపం దెబ్బతినే అవకాశ ముంది. రాజ్యాంగాన్ని సవరించడానికి దేశంలోని రాజ్యాంగ నిపుణులతో, మేధావులతో, ప్రజల భాగస్వామ్యంతో కూడిన రాజ్యాంగ సవరణ సభ ఏర్పాటు చేయాలి. వారి సూచనల మేరకే రాజ్యాంగ సవరణలు జరగాలి. ●

# ఇజ్రాయెల్‌లోని భారతీయులను ఆదుకోవాలి

ఆళవందార్ వేణు మాధవ్

ఘోర యుద్ధం జరుగుతున్న ఇజ్రాయెల్‌లో వేలాది మంది భారతీయ కార్మికులు ఉద్యోగాల కోసం రిక్రూట్ అవుతున్నారు. జనవరి 16న, రోహ్‌తక్‌లో రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ప్రారంభించబడింది. అంతకుముందు డిసెంబరు 2023లో, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో నిరుద్యోగ అభ్యర్థులను ఇంటర్వ్యూలు, జాబ్ స్క్రీనింగ్‌లకు రావాలని నోటిఫికేషన్‌లు జారీ చేశాయి. హర్యానా ప్రభుత్వ ప్రకటనలు ఇజ్రాయెల్‌లో కార్పెంటర్లు, ఐరన్ బెండర్లు, సిరామిక్ టైల్స్‌ఫిక్సర్లు,మేసన్‌లు వంటి 10 వేలస్థానాలను భర్తీచేయాలని అభ్యర్థులకు ప్రత్యేకంగా పిలుపునిచ్చాయి. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ యుద్ధం చేస్తున్న తరుణంలో ఈరిక్రూట్‌మెంట్ డ్రైవ్ జరుగుతోంది.100 రోజులకుపైగా సాగిన యుద్ధంలో,కనీసం 25వేలమంది పాలస్తీనియన్ ప్రజలు ఇప్పటికే మరణించారు.వారిలో ఎక్కువమంది మహిళలు, పిల్లలు ఉన్నారు. కర్మాగారాలు, నిర్మాణ స్థలాలు, ఆస్పత్రులలో పనిచేస్తున్న పాలస్తీనా కార్మికులను భారతదేశం, ఇతర దేశాలకు చెందిన వ్యక్తులతో భర్తీ చేయడానికి ఇజ్రాయెల్ దీర్ఘకాలిక విధానాన్ని అనుసరిస్తోంది. ఈవిధానంలో భాగంగా 9మే,2023న ఇజ్రాయెల్ ప్రభుత్వం 42వేలమంది భారతీయ కార్మికులు ఇజ్రాయెల్‌లో పనిచేయడానికి అనుమతించే ఒక ఒప్పందం అమలు తాత్కాలికంగా నిలిచిపోయింది. నవంబర్ 2023లోభారతదేశం నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వశాఖ భారతీయ నిర్మాణ,నర్సింగ్ కార్మికులను తాత్కాలిక ఒప్పందాలపై ఇజ్రాయెల్‌లో నియమించడానికి మూడు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నట్లు నివేదించబడింది.



రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టే ప్రకటనలను ఈఒప్పందం వెలుగులో చూడాలి. రిక్రూట్ అవుతున్న కార్మికులకు వారిపని విధానాలు, వారి భద్రత రిక్రూట్‌మెంట్‌ను నిర్వహిస్తున్న భారతదేశ ఒప్పందం గురించి ఎటువంటి సమాచారం లేదు. కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ఇజ్రాయెల్‌లో ఉద్యోగాల కోసం దరఖాస్తులను ఆహ్వానించాయి. కార్మికులకు నైపుణ్య శిక్షణ అందించడమే మాకు ఉన్న ఆదేశం అని చెబుతున్నారు. ఈ నైపుణ్యశిక్షణ కోసం నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఒక్కో కార్మికుడి నుంచి రూ.10వేల వసూలు చేస్తోంది. ఈ అంశంపై కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ తన వైఖరిని వివరించలేదు. హర్యానా కార్మిక మంత్రి రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన అన్ని బాధ్యతలను తిరస్కరించారు. అటువంటి కార్మికుల వలసలను పర్యవేక్షిస్తున్న కేంద్ర, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖదే అని చెప్పారు. ఇజ్రాయెల్ లేబర్ ఏజెన్సీ వారు వలస కార్మికులకు ఎలాంటి హామీలు ఇచ్చారో తెలియడం లేదు. ఈ కార్మికులకు ఎవరు బాధ్యులని స్పష్టం చేయడానికి విదేశీ వ్యవహారాల శాఖ నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు. భారతీయ కార్మికులు ఎదుర్కొంటున్న జీవనోపాధి, అభద్రత, విదేశాలలో అత్యంత ప్రమాదకరమైన, తాత్కాలిక ఉపాధికి వారిని ఆకర్షించడానికి ఉపయోగించబడుతోంది. అధికారులు, కేంద్రంలోని విదేశీ వ్యవహారాల శాఖ లేదా రాష్ట్ర ప్రభుత్వాల ఏజెన్సీలు, తమ బాధ్యతను గుర్తించి, కార్మికుల భద్రతకు జవాబుదారీగా ఉండేందుకు సిద్ధంగా లేరన్నది తీవ్ర ఆందోళన కలిగించే విషయం. అధికారుల నిర్లక్ష్యవైఖరిని నిరసిస్తూ, ఈ నియామకాలను నిలిపివేయాలని పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ అనూహ్యమైన నేరాలకు పాల్పడుతున్న తరుణంలో భారత ప్రభుత్వం ఇజ్రాయెల్‌కు కార్మికులను పంపకూడదు. ●

# కృత్రిమ మేధతో కొలువుల్లో కోత!

ఇస్కా రాజేష్‌బాబు

విదేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే భారతీయ యువతకు కష్టాలు మొదలయ్యాయి. డాలర్ డ్రీమ్స్ ఇక వారికి కలగానే మిగలనుంది. ప్రముఖ కంపెనీలు భారీగా ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే ఇందుకు కారణం. అగ్రరాజ్యం అమెరికాను ఆర్థిక కష్టాలు చుట్టుముడుతున్నాయి. ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్ల పెంపు, ద్రవ్యోల్బణం వంటి అంశాలుజాబ్ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగాచిన్న చిన్న స్టార్టప్స్ నుంచి బడా బడా టెక్ కంపెనీల వరకూ ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయి. లేబర్ కాస్ట్ ఎక్కువ. కాబట్టే ఈయేడాది సైతం సంస్థలు పొదుపు మంత్రం జపిస్తున్నాయి. కొవిడ్ పరిణామాల్లో దాదాపు అన్ని రంగాల సంస్థలు, తమ కార్యకలాపాలను డిజిటలైజేషన్ చేశాయి. ఈ కామర్స్ కొనుగోళ్లు అధికంగా జరిగాయి. లాక్‌డౌన్‌ల కారణంగా, ఇళ్ల వద్ద ఖాళీగా ఉన్నవారు సామాజిక మాధ్యమాలను, యూట్యూబ్‌లో వీడియోలను ఎక్కువగా తిలకించారు. ఆన్‌లైన్‌లోనే పాఠ్యాంశాలు బోధించే ఎడ్యుటెక్ సంస్థలకూ అమిత డిమాండ్ ఏర్పడింది. దీంతో సాంకేతిక నిపుణులకు ఒక్కసారిగాగిరాకీ పెరిగింది. ఇందువల్లే అంతర్జాతీయ సంస్థలైన మెటా,గూగుల్, అమెజాన్, యాక్సెంచర్, కాగ్నిజెంట్‌లాంటి వాటితోపాటు దేశీయంగా టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి సంస్థలతోపాటు చాలా స్టార్టప్ కంపెనీలు తమకు వచ్చిన ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అధిక సంఖ్యలో ఉద్యోగులను నియమించుకుంటున్నాయి.2023ఏ రంగాలకు ఎలా ఉన్నా టెక్ కంపెనీలకు, స్టార్టప్‌లకు కొంత నష్టమే వాటిల్లినట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే ఈ యేడాదంతా కూడా చాలా కంపెనీలు తమఉద్యోగులను తొలగిస్తూనే ఉన్నాయి.కొవిడ్-19వంటి సమయాల్లో ఓ వెలుగు వెలిగిన ఐటిరంగం కృత్రిమ మేధవంటి టెక్నాలజీ కారణంగా నేల చూపులు చూస్తోంది. ఆర్థిక మాంద్యం, ప్రాజెక్ట్ లేమీవంటి సమస్యల్ని ఎదుర్కొంటున్న ఆయా టెక్ కంపెనీలు ఖర్చుల్ని తగ్గించుకునే పనిలోపడ్డాయి. అందుకు ఏఐ టెక్నాలజీ అస్త్రంగా ఉపయోగించుకుంటున్నాయి.టెక్నాలజీ తర్వాత ఈ రంగాల్లో తొలగింపులుఎక్కువే.2023లో రీటైల్ కంపెనీలు 78,840 మందిని తొలగించాయి. అమెజాన్, మెటా బాటలో మరో ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ ఈబే వెయ్యిమంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది.ఖర్చులను తగ్గించుకునే ప్రక్రియలో భాగంగా వెయ్యి మందిని బయటకు పంపింది. సంస్థ మొత్తం ఉద్యోగుల్లో ఏకంగా 9శాతం మందిని ఒకేసారి వదిలించుకుంది. తొలగింపు విషయాన్ని ఈమెయిల్ ద్వారా



ఉద్యోగులకు తెలియచేసింది. రానున్న రోజుల్లో మరింత మంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమవుతోంది. వ్యాపార వృద్ధిని మించి ఉద్యోగులు, ఖర్చులు ఉన్నందున, ఆ సమస్యలను పరిష్కరించడానికి ఈ సంస్థాగత చర్యలు తీసుకున్నారు. కొవిడ్ తర్వాత ఈసంస్థ భారీ సంఖ్యలో ఉద్యోగులను నియమించుకుంది. అయితే అందుకు అనుగుణంగా వ్యాపారవృద్ధి మాత్రం జరగలేదు.ఓవర్ హైరింగ్ కారణంగా నష్టాలు మొదలయ్యాయి. ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ గూగుల్ కూడా గతేడాది వెయ్యి మంది ఉద్యోగులను తొలగించింది. ఆర్థికంగా అమెరికాను కష్టాలు చుట్టుముడుతున్నాయి. దీని కారణంగా చిన్నస్టార్టప్ కంపెనీలు మొదలుకొని పెద్ద పెద్ద కంపెనీల వరకు ఉద్యోగులను జాబ్ నుంచి తొలగిస్తున్నారు. 2022వ సంవత్సరంలో అమెరికన్ కంపెనీలు 3,63,832 మంది ఉద్యోగులకు లే ఆఫ్స్ ప్రకటించింది. 2023వ సంవత్సరంలో ఏకంగా 7,21,677 మంది ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగించింది. ఇప్పుడున్న పరిస్థితుల ప్రకారం లేబర్ కాస్ట్ ఎక్కువ ఉంది. కాబట్టి ఈ యేడాది సైతం సంస్థలు పొదుపు మంత్రాన్ని జపిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని అనిశ్చితులే అమెరికాలో ఉద్యోగుల తొలగింపునకు కారణం అని ఆదేశ ప్రముఖ స్టాఫింగ్ సంస్థ 'ఛాలెంజర్, గ్రే అండ్ క్రిస్మస్' నివేదిక తెలిపింది. ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్ల పెంపు, ద్రవ్యోల్బణం వంటి అంశాలతో అగ్రరాజ్యం అమెరికా వణికిపోతుంది. ముఖ్యంగా జాబ్ మార్కెట్‌పైవీటి ప్రభావం ఎక్కువగా పడింది. ఫలితంగా చిన్నచిన్న స్టార్టప్స్ నుంచి బడా బడా కంపెనీలు ఉద్యోగుల్ని విధుల నుంచి తొలగిస్తున్నాయి. టెక్ కంపెనీల్లో ఉద్యోగుల తొలగింపులు ఎక్కువగా ఉంటాయని, అందుకు ఆర్టిఫిషియల్‌ఇంటెలిజెన్స్ టెక్నాలజీని వినియోగించడమే అందుకు కారణమని నివేదిక పేర్కొంది. 2023లో రీటైల్ కంపెనీల్లో 78,840 మందిని తొలగించాయి.ఈమొత్తం అంతకుముందు యేడాదితోపోలిస్తే ఈ మొత్తం 274శాతం పెరిగినట్లు నివేదిక పేర్కొంది. ఈ యేడాది మొత్తం సంస్థలు ఆర్థికసామర్థ్యాలకు అనుగుణంగా ఉద్యోగుల్ని నియమించుకునేలా కసరత్తు చేస్తున్నట్లు ఛాలెంజర్ చెప్పారు.రీటైల్ తర్వాత హెల్త్‌కేర్, ప్రొడక్ట్ మ్యానిఫ్యాక్చరర్, హాస్పిటల్స్ సైతం ఉద్యోగుల తొలగింపులు ఉంటాయని పైన పేర్కొన్న విభాగాల్లో లేఆఫ్స్ 2022 కంటే 2023లో 91శాతం ఎక్కువగా ఉన్నట్లు వెలుగులోకి వచ్చిన నివేదిక హైలెట్ చేసింది.2023లో సుమారు100ఇండియన్ స్టార్టప్ కంపెనీలు 15వేలకంటే ఎక్కువ మంది ఉద్యోగులను తొలగించినట్లు తెలిసింది. ఆర్థిక పరిస్థితుల కారణంగా, మార్కెటింగ్ ఖర్చులను తగ్గించుకోవడం, వ్యయనిర్మాణాలను సరిచేయడం,కాస్ట్‌కటింగ్ వంటివాటిలో భాగంగా ఉద్యోగులను తొలగించాల్సివచ్చినట్లు కంపెనీలు స్పష్టం చేశాయి. ●

# బిజెపివైపు నితీష్ అడుగులు!



**పాట్నా, జనవరి 25:** బీహార్ రాజకీయ క్షేత్రంలో కీలక మలుపులు చోటుచేసుకోబోతున్నాయి. బీహార్ సిఎం నితీష్‌కుమార్ మరోసారి బిజెపితో కలిసిపోనున్నారని సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న మహాకూటమి నుంచి వైదొలగనున్నారని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే ఇండియా కూటమికి అతిపెద్ద షాక్ తగలనుంది. నితీష్‌కుమార్ 2013 నుంచి ఎన్డీయే, మహాఘట్‌బంధన్ మధ్య ఊగిసలాడుతున్నారు.

నిత్యం పొత్తులతో జిమ్మిక్కులు చేస్తూ సిఎం పదవిని చేజిక్కించుకుంటూ వచ్చారు. మహాకూటమి నుంచి వైదొలిగి ఎన్డీయేలో చేరిన రెండేళ్లకే చివరిసారిగా 2022లో ఆయన మళ్లీ మహాకూటమిని ఏర్పరిచారు. 2020లో బీహార్‌లో చివరిసారి అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. జెడియూ, ఆర్జేడీ, కాంగ్రెస్‌సహా స్థానిక పార్టీలతో కలిసి మహాకూటమి పేరుతో ప్రభుత్వం ఏర్పడింది. నితీష్‌కుమార్ సిఎం అయ్యారు. దివంగత సిఎం కర్పూరీ ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారత రత్న ప్రకటించడాన్ని నితీష్ ప్రభుత్వం స్వాగతించింది. అంతేకాకుండా వంశపారంపర్య రాజకీయాలను ఎత్తిచూపుతూ ఆర్జేడీ టార్గెట్‌గా నితీష్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. కర్పూరీ ఠాకూర్ చూపిన మార్గంలోనే తమ పార్టీ పయనిస్తోందని నితీష్ పేర్కొన్నారు. కొన్ని పార్టీలు తమ వారసులకు రాజకీయ భవిష్యత్ కోసం పోరాడుతారని విమర్శించారు. నితీష్ వ్యాఖ్యలపై ఆర్జేడీ నేత లాలూ కుమార్ కుమార్తె రోహిణీ ఘాటుగా స్పందించారు. కొందరు తమ సొంత లోపాలను చూసుకోలేరు. ఇతరులపై బురద జల్లుతారు అంటూ ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. ఈ పరిణామాలు బిజెపి వైపు నితీష్‌కుమార్ అడుగులు పడుతున్నాయనడానికి అనుమానాలను పెంచుతున్నాయి.

అటు జనవరి 30న బీహార్‌లో ప్రవేశించే కాంగ్రెస్ భారత్ జోడో న్యాయ్ యాత్రలో నితీష్‌కుమార్ హాజరుకాబోరని పార్టీ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు షకీల్ అహ్మద్ ఖాన్ ద్వారా నిన్న సాయంత్రం ఆహ్వానం అందిందని, అయితే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి సీట్ల పంపకాల చర్చల్లో జాప్యం జరగడంతో నితీష్ కుమార్ కలత చెందారని వెల్లడించాయి.

## కుటుంబ పార్టీలను ఓడించండి

### యువ ఓటర్లకు ప్రధాని మోడీ పిలుపు



**న్యూఢిల్లీ, జనవరి 25:** కుటుంబ పార్టీలను, రాజకీయాలను ఓడించేందుకు మీ ఓటు అనే శక్తిని ఉపయోగించాలని ప్రధాని నరేంద్రమోడీ యువ ఓటర్లను కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో కొత్త ఓటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువ ఓటర్లే అన్నారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతానికి వ్యతిరేకంగా యువత ఉన్నారన్నారు. కానీ ప్రతిపక్ష పార్టీల నేతల ఆలోచనలు విధానం మాత్రం యువతకు వ్యతిరేకంగా ఉంటోందన్నారు. కుటుంబ పార్టీలను మీ ఓటు బలంతో ఓడించాలని యువతకు పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో మీ పేర్లు నమోదు చేసుకోవడం ద్వారా ఇప్పుడు మీరు ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యభూమిక పోషించనున్నారని పేర్కొన్నారు. మనదేశం అమృత్‌కాల్ దిశగా వెళుతోన్న తరుణంలో మీరంతా ఓటరు జాబితాలో నమోదు చేసుకున్నారన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతాన్ని నిర్మించడంలో మీ బాధ్యత కొనసాగుతుందన్నారు. అభివృద్ధి భారతంలో మీ పేర్లను సువర్ణాక్షరాలతో లిఖించుకోవడానికి మీ అందరికీ ఇదో గొప్ప అవకాశమన్నారు. భారత అభివృద్ధి వేగం, దిశ, విధానం నిర్ణయించడంలో మీదే అసలైన పాత్ర అన్నారు. ఇందుకు ఓటు సరైన ఆయుధంఅన్నారు. కీలకమైన నిర్ణయాలు తీసుకోవడానికి స్థిరమైన, పూర్తి మెజారిటీ ప్రభుత్వం అవసరమన్నారు. మీ ఒక్క ఓటుకు చాలా పెద్ద శక్తి ఉంటుందని దేశంలో స్థిరమైన, పూర్తి మెజారిటీ ప్రభుత్వం ఉంటే దేశానికి మంచి జరిగే కీలక నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా, మౌలిక సదుపాయాల పెంపు, స్టార్టప్స్ వంటి వాటివల్ల యువతకు అపారమైన అవకాశాలు వస్తున్నాయన్నారు. మీ కలలే నా సంకల్పం ఇది నా హామీ. యువతే తన ప్రాధాన్యత అని ప్రధాని మోడీ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువతతీ యువకులు పాల్గొనడం పట్ల ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు.

## ఆస్ట్రేలియాలో నీటమునిగి నలుగురు భారతీయులు మృతి

**మెల్‌బోర్న్, జనవరి 25:** ఆస్ట్రేలియాలో నలుగురు భారతీయులు దుర్మరణం చెందారు. విక్టోరియా రాష్ట్రంలోని ఫిలిప్ ఐలాండ్‌కు చెందిన బీచ్ వద్ద వారంతా నీట మునిగి మరణించారు. 20ఏళ్లలో ఆ ప్రాంతంలో ఈ తరహా విషాదం చోటు చేసుకోవడం ఇదే తొలిసారని అధికారులు తెలిపారు. బుధవారం మధ్యాహ్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఫిలిప్ ఐలాండ్ బీచ్ సమీపంలో వారిని గుర్తించిన సిబ్బంది కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అక్కడే ముగ్గురు మరణించగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు మహిళలున్నారు. దీనిపై కాన్‌బెర్రాలోని భారత హైకమిషన్ స్పందించింది. 'ఆస్ట్రేలియాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. నీటమునిగి నలుగురు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలియచేస్తున్నాం. ఇతర సహాయచర్యల నిమిత్తం మెల్‌బోర్న్ అధికారులు మృతుల సన్నిహితులతో టచ్‌లో ఉన్నారు' అని వెల్లడించింది.

## బెంగాల్‌లోకి ప్రవేశించిన రాహుల్ యాత్ర



**కోల్‌కతా, జనవరి 25:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నేతృత్వంలో జరుగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర గురువారం పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోకి ప్రవేశించింది. అస్సాం నుంచి బెంగాల్‌లోని కూచ్ బెహార్ జిల్లాలోకి రాహుల్ అడుగుపెట్టారు. వయనాడ్ ఎంపికి స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా అక్కడికి చేరుకున్నారు. అయితే ఇండియా కూటమిలో కీలక భాగస్వామి అయిన టిఎంసి అధినేత్రి మమతాబెనర్జీ లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో తాము ఒంటరిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్‌తో సీట్ల పంపకంపై చర్చలు విఫలమయ్యాయని, దీంతో ఆ పార్టీతో ఎలాంటి పొత్తు ఉండదని ఆమె స్పష్టం చేశారు. అంతేగాక రాహుల్ యాత్ర రాష్ట్రంలోకి వస్తున్న సమయంలో దీనిపై తమకు కనీస సమాచారం ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బెంగాల్‌లో పోటీ సీట్ల పంపకంపై కాంగ్రెస్, టిఎంసి మధ్య విభేదాలు నెలకొన్న వేళ రాహుల్ యాత్ర ఎలా సాగబోతుంది. ఆయన ఎలాంటి వ్యాఖ్యలు చేయనున్నారనే విషయాలపై ఉత్కంఠ నెలకొంది. బెంగాల్‌లో యాత్ర ప్రారంభమైన సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతోన్న అన్యాయానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష ఇండియా కూటమి పోరాడుతుందని తెలిపారు. దేశంలో అన్యాయం రాజ్యమేలుతోందని అందుకే తమ యాత్రకు 'న్యాయ' అనే పదాన్ని చేర్చినట్లు చెప్పారు.

పశ్చిమబెంగాల్‌కు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల మాటలు వినడానికి, వారికి అండగా ఉండేందుకు ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు. దేశంలో బిజెపి, ఆర్‌ఎస్సెస్ విద్వేషాలు పెంపొందిస్తుందని మండిపడ్డారు. హింస, అన్యాయాన్ని వ్యాప్తి చేస్తున్నాయని విమర్శించారు. అందుకే ఇండియా కూటమి సమష్టిగా అన్యాయంపై పోరాడబోతోందని తెలిపారు. జనవరి 14న ప్రారంభించిన రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర గురువారం 12వ రోజుకు చేరుకుంది. మణిపూర్, నాగాలాండ్, మేఘాలయా, అస్సాం రాష్ట్రంలో ఇప్పటి వరకు పర్యటించారు. అయితే బిజెపి పాలిత రాష్ట్రాల్లో రాహుల్ యాత్ర తీవ్ర ఉద్రిక్తతల నడుమ సాగుతోంది. మార్చి 20న ముంబైలో రాహుల్ యాత్ర ముగియనుంది. మొత్తం 15 రాష్ట్రాల గుండా 6,200 కిలోమీటర్లలు పర్యటించనున్నారు.



## ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌కు ఘనస్వాగతం

**జైపూర్, జనవరి 25:** ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మేక్రాన్ భారత్‌కు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం మధ్యాహ్నం ఆయన రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో అడుగుపెట్టారు. విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, రాష్ట్ర గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రా, సిఎం భజన్‌లాల్ శర్మ ఆయనకు స్వాగతం పలికారు. శుక్రవారం ఢిల్లీలో నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు మేక్రాన్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్న విషయం విదితమే.

జైపూర్ సమీపంలోని ఆమెర్‌కోటను మెక్రాన్ సందర్శించనున్నట్లు సమాచారం. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన 'జంతర్‌మంతర్' వద్దకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయనతో కలిసి రానున్నారు. తర్వాత అక్కడి నుంచి సంగనేరి గేట్ వరకు వీరిద్దరూ రోడ్ షోలో పాల్గొంటారు. మధ్యలో హవా మహల్ వద్ద జైపూర్ స్పెషల్ మసాలా చాప్ ఆస్వాదించనున్నట్లు తెలుస్తోంది. అక్కడే యుపిఐ చెల్లింపుల ద్వారా హస్తకళాకృతులు కొనుగోలు చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రాంబాగ్ ప్యాలెస్‌లో మెక్రాన్ కోసం ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు.

గణతంత్ర వేడుకలకు తొలుత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ను ఆహ్వానించగా, వివిధ కారణాల వల్ల ఈ కార్యక్రమానికి హాజరుకాలేనని చెప్పినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్ అధ్యక్షుడిని ఆహ్వానించగా ఆయన అంగీకరించారు. గతేడాది జూలైలో పారిస్‌లో నిర్వహించిన ఫ్రాన్స్ జాతీయ దినోత్సవ 'బాస్టిల్ డే' పరేడ్‌లో ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

## యూపిలో రోడ్డు ప్రమాదం

### 12 మంది మృతి

**లక్నో, జనవరి 25:** ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. షాజహాన్‌పూర్ జిల్లాలో ఆటోను ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో 12 మంది మృతి చెందారు. దట్టమైన మంచు కారణంగా గురువారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు జలలాబాద్ నుంచి ప్రయాణికులతో వస్తున్న ఆటోను ఎదురుగా రాంగ్ రూట్లలో వస్తున్న ఒక ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న 12 మంది అక్కడికక్కడే మరణించారు. బరేలీ-ఫరూఖాబాద్ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలు తెలియ రాలేదు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఇకపై బ్రహ్మోస్ క్షిపణుల ఎగుమతి!



**న్యూఢిల్లీ, జనవరి 25:** రక్షణ రంగంలో స్వావలంబన దిశగా ఎదుగుతున్న భారత్ మరో ఘనతను సొంతం చేసుకోబోతున్నది. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఈ యేడాది మార్చి నాటికి బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులను ఎగుమతి చేయనుంది. ఈ విషయాన్ని డీఆర్డీవో చీఫ్ సమీర్ వీ కామత్ ధృవీకరించారు. డీఆర్డీవో చీఫ్ గురువారం జాతీయ మీడియాతో మాట్లాడారు. డీఆర్డీవో రాబోయే పది రోజుల్లో క్షిపణుల గ్రౌండ్ సిస్టమ్‌లను ఎగుమతి చేయడం ప్రారంభిస్తుందన్నారు. అంతేకాకుండా డీఆర్డీవో అభివృద్ధి చేసిన, భారత్ ఫోర్జ్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ తదితర ప్రైవేట్ రంగ సంస్థలు తయారు చేస్తున్న ఎటిఎజిఎస్ 307 గన్స్‌కు విదేశాల నుంచి ఆర్డర్స్ ఈ ఆర్థిక సంవత్సరం నాటికి రావచ్చున్నారు. ఫిలిప్పీన్స్‌తో పాటు పలు దేశాలు బ్రహ్మోస్ క్షిపణిపై ఆసక్తి చూపుతున్నాయని డీఆర్డీవో చీఫ్ తెలిపారు. ఎగుమతికి సిద్ధంగా ఉన్న ఎటిఎజిఎస్ గన్స్ ట్రయల్స్ అన్నీ పూర్తయ్యాయని తెలిపారు. వాటికి మార్చి 31 వరకు ఆర్డర్ వస్తుందని ఆయన అంచనావేశారు. ఇప్పటి వరకు డీఆర్డీవో ఉత్పత్తి చేస్తున్న ఆయుధాలను త్వరలో సైన్యంలోకి మూడు విభాగాల్లో చేరనున్నాయని ఆయన వెల్లడించారు. ఎల్‌సిఎ ఎంకె , 1ఎ, అర్జున్ ఎంకె 1ఎ, క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్ తదితర క్షిపణులు త్వరలోనే సైన్యంలో భాగమవుతాయన్నారు.

## ప్రైమరీలో ట్రంప్‌కు మరో గెలుపు



**వాషింగ్టన్, జనవరి25:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం జరుగుతున్న ప్రైమరీల్లో డొనాల్డ్ ట్రంప్ మరో కీలక ముందడుగు వేశారు. ఇప్పటికే అయోవా ప్రైమరీలో గెలిచిన ఆయన న్యూహాంప్‌షైర్ ప్రైమరీలో నెగ్గారు. అయితే భారతీయ అమెరికన్ నాయకురాలు నిక్కీ హేలీ ఆయనకు గట్టిపోటీ ఇచ్చారు. ట్రంప్‌కు 55 శాతానికిపైగా ఓట్లురాగా ఆమె 44 శాతం సాధించాడు. న్యూహాంప్‌షైర్ ప్రైమరీని మూడుసార్లు గెలిచిన తొలి రిపబ్లికన్ ప్రైమరీ అభ్యర్థిగా ట్రంప్‌చరిత్ర సృష్టించారు. తాజా ఫలితాలపై నిక్కీ హేలీ మాట్లాడారు. హ్యాంప్‌షైర్‌లో గెలిచిన ట్రంప్‌కు శుభాకాంక్షలు. అయినా ఇంకా డజన్ల కొద్దీ రాష్ట్రాల ప్రైమరీ ఎన్నికలు జరగాల్సి ఉంది. పార్టీ ఓటర్ల అంతిమతీర్పు వెలువడటానికి ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. ఈ పోటీలో నేను చిట్టచివరిదాకా పోరాడతా. రేస్‌లో కొనసాగుతా. ఈ పోరు మొదలైనప్పుడు రేసులో మొత్తం 14 మంది ఉండేవాళ్లం. నాకు రెండు శాతం ఓట్లు వచ్చేవి. ఇప్పుడు ట్రంప్‌కు గట్టిపోటీ ఇస్తున్నది నేను మాత్రమే అని హేలీ ప్రసగించారు. ట్రంప్‌కు రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిత్వం దక్కాలని డెమొక్రాట్లు కోరుకుంటున్నారు. ట్రంప్‌ను అయితే తేలిగ్గా ఓడించవచ్చని వారి ఆశ. నిజంగా ట్రంప్‌కు అభ్యర్థిత్వం దక్కితే బైడెన్, కమలాహారిస్‌ల విజయం తథ్యం అని హేలీ అన్నారు. మరోవైపు ఈ రోజు హేలీకి కాళరాత్రి. అయినా తానే గెలిచినట్లు ప్రసంగాలు దంచేస్తోంది అని ట్రంప్ ఎద్దేవా చేశారు. సౌత్ కరోలినాలో డెమొక్రటిక్ పార్టీ ప్రైమరీలో అధ్యక్షుడు బైడెన్ నెగ్గారు.

## మూఢనమ్మకానికి బాలుడిమృతి

### కేన్సర్ నయమవుతుందంటూ.. చిన్నారిని గంగలో ముంచిన ఘటన

**డెహ్రాడూన్, జనవరి 25:** కాలం మారుతున్నా కొందరు మాత్రం ఇంకా మూర్ఖంగానే ప్రవర్తి స్తున్నారు. బ్లడ్ కేన్సర్‌తో బాధపడుతున్న ఐదేళ్ల బాలుడిని మూఢనమ్మకానికి బలి చేసింది ఓ కుటుంబం. ఈ ఘటన ఉత్తరాఖండ్‌లో బుధవారం చోటు చేసుకొంది. పోలీసుల వివరాల మేరకు, ఢిల్లీకి చెందిన ఓ ఐదేళ్ల బాలుడు బ్లడ్ కేన్సర్‌తో బాధపడుతున్నాడు. తల్లిదండ్రులు తమ కుమారుడిని కాపాడమంటూ ఎంతోమంది వైద్యు లను సంప్రదించారు. కానీ అతడి పరిస్థితి తీవ్రంగా ఉండడంతో బాలుడిని కాపాడలేమంటూ డాక్టర్లు చేతులెత్తేశారు. దీంతో తమ బిడ్డను కాపాడుకునేం దుకు ప్రయత్నించారు. బాలుడిని గంగలో ముంచితే రోగం నయం అవుతుందని అనుకు న్నారు. దీనిలో భాగంగా బాలుడిని తీసుకొని తల్లిదండ్రులతో పాటు అతడి అత్త హరిద్వార్‌కు బయలుదేరారు. ఒకవైపు తల్లిదండ్రులు ప్రార్థనలు చేస్తుండగా, మరోవైపు అనారోగ్యంతో బాధపడు తున్న చిన్నారిని అతడి అత్త చల్లగా ఉన్న నది నీటిలో ముంచింది. ఇదంతా అక్కడున్న వారు గమనించారు. ఎంతకీ బాలుడిని బయటకు తీయకపోవడంతో ఆమెను అడ్డుకున్నారు. దీంతో ఆమె వారిపై దాడికి యత్నించింది. బాలుడిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి కుటుంబసభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.

## దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 198

### ఒకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 198 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒక్కరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,24,548కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,89,342మంది కోలుకోగా 1764మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,33, 442కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,74,955కి చేరగా,80,25,996మంది వరకు కోలుకున్నారు.1,48,581 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,432కి చేరింది.అందులో 68,45,239మంది కోలుకున్నారు.72,097మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,94,798కి చేరింది.అందులో 40,54,020మంది కోలుకున్నారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

### వంతెనపై ఢీకొన్న బహుళ వాహనాలు.. నలుగురు దుర్మరణం

**చెన్నై, జనవరి 25:** తమిళనాడులో ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. ధర్మపురం జిల్లాలోని తొప్పూరుఘాట్ రోడ్ వద్ద ఓ వంతెనపై బహుళ వాహనాలు ఢీకొన్నాయి. మూడు ట్రక్కులు, రెండు కార్లు ఢీకొనడంతో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో ఎనిమిది మందికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం వారిని వెంటనే దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు.

వేగంగా దూసుకొస్తున్న ట్రక్కు ఎదురుగా వెళ్తున్న రెండు ట్రక్కులను ఢీకొంది. దీంతో.. ఒక ట్రక్కు అదుపుతప్పి వంతెనలో పడి పోయింది. ఈ మూడు ట్రక్కుల మధ్య వెళ్తున్న ఒక కారు నుజ్జునుజ్జు అయ్యింది. ఇంతలోనే ఓ ట్రక్కుకు మంటు అంటుకున్నాయి. మరోవైపు.. ఈ ప్రమాదంలో అనుసరిస్తున్న మరో కారు కూడా ధ్వంసం అయ్యింది. ఫలితంగా.. ఇద్దరు మహిళలతో కలిపి మొత్తం నలుగురు మృతి చెందారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న తమిళనాడు సిఎం స్టాలిన్.. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అలాగే.. గాయపడిన వారికి రూ. 50 వేల సహాయాన్ని అందజేశారు.

ఈ ఘటనపై ధర్మపురి డిఎంకె ఎంపి సెంథిల్ కుమార్ స్పందిస్తూ.. పెండింగ్‌లో ఉన్న ఎలివేటెడ్ నేషనల్ హైవే పనులను వీలైనంత త్వరంగా పూర్తి చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటాయన్న భయంతోనే తాము తొప్పూరు ఘాట్ సెక్షన్ వద్ద మంజూరైన ఎలివేటెడ్ హైవేను సత్వరమే అమలు చేయాలని పట్టుబడుతున్నామని ఆయన అన్నారు.

## 'భారత్‌తో వివాదం మనకే ప్రమాదం'

### మాల్దీవుల అధ్యక్షుడికి ప్రతిపక్షాల హెచ్చరిక!



**మాలె, జనవరి 25:** చైనాకు దగ్గరయ్యే క్రమంలో భారత్‌తో కయ్యానికి కాలుదువ్విన మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జుకు దేశీయంగానూ వ్యతిరేకత ఎదురవుతోంది. ఈ వివాదం మాల్దీవుల అభివృద్ధికే చేటు చేస్తుందంటూ అక్కడి ప్రతిపక్షాలు ఆయన్ను హెచ్చరించాయి. చైనాకు చెందిన పరిశోధన నౌకను మాల్దీవుల తీరంలో నిలపడానికి అనుమతించిన తరుణంలో ప్రతిపక్షాల నుంచి హెచ్చరిక రావడం విశేషం. మాల్దీవుల అభివృద్ధిలో సుదీర్ఘ భాగస్వామ్యం ఉన్న మిత్రులను దూరం చేసుకోవడం దేశానికే హానికరం అంటూ 'మాల్దీవియన్ డెమొక్రటిక్ పార్టీ', ది డెమొక్రాట్స్ అక్కడి ప్రభుత్వాన్ని హెచ్చరించాయి.

భారత్‌ను దీర్ఘకాల మిత్రుడిగా అభివర్ణిస్తూ ఈ వ్యాఖ్యలు చేశాయి. ఎప్పటి నుంచో అనుసరిస్తున్నట్లుగా అన్ని అభివృద్ధి భాగస్వామ్య పక్షాలతో మాల్దీవులు కలిసి పనిచేయాలంటూ మారుతున్న 'విదేశాంగ విధాన వైఖరి'ని ఎత్తిచూపాయి. హిందూ మహా సముద్రంలో శాంతి, సుస్థిరత మాల్దీవుల భద్రతకు చాలా కీలకమని గుర్తుచేశాయి. ఎండిపి ఛైర్మన్ ఫయాజ్ ఇస్మాయిల్, పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ అహ్మద్ సలీమ్, డెమొక్రాట్స్ అధిపతి హసన్ లతీఫ్, పార్లమెంటరీ గ్రూప్ నేత అలీ అజీమ్ ఇటీవల నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మార్చి 15కల్లా తమ భూభాగం నుంచి భారత దళాలు వైదొలగాలని మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు ఇటీవల తుది గడువు విధించడంతో వివాదం మొదలైంది.

భారత సేన వెనక్కి తిరిగి వస్తే, ఆ స్థానంలో చైనా దళాలు ప్రవేశించే అవకాశం ఉంది. లక్షద్వీప్‌లో భారత ప్రధాని నరేంద్రమోడీ పర్యటనపై మాల్దీవుల మంత్రులు ముగ్గురు ఇటీవల విమర్శలు చేయడంతో వివాదంముదిరింది. చైనా పరిశోధన నౌకను మాల్దీవుల తీరంలో నిలపడానికి అనుమతించడంపైనా భారత్ అభ్యంతరం వ్యక్తం చేసింది.

## 'ఎన్నికల్లో విదేశీ జోక్యం'పై దర్యాప్తులో భారత్ పేరు

### మళ్లీ రెచ్చగొట్టిన కెనడా

**ఒట్టావా,జనవరి 25:** భారత్ విషయంలో కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో వ్యవహరిస్తోన్న తీరుతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారుతున్నాయి. నిజ్జర్ హత్య విషయంలో ఇప్పటికే దౌత్యపరమైన విభేదాలు కొనసాగుతున్న వేళ, తాజాగా ట్రూడో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఈ ఉద్రిక్తతలకు మరింత ఆజ్యం పోస్తోంది. ఎన్నికల్లో విదేశీ జోక్యంపై జరుగుతోన్న దర్యాప్తులో భారత్ పేరును కెనడా చేర్చడమే ఇందుకు కారనం. తమ దేశంలో ఎన్నికలను ప్రభావితం చేసేందుకు చైనా యత్నించిందంటూ వెలువడిన కథనాల నేపథ్యంలో వాటిపై విచారణ నిమిత్తం ట్రూడో ప్రభుత్వం గత సెప్టెంబర్‌లో ఒక స్వతంత్ర కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఇప్పుడు భారత్ పేరును ఆ దర్యాప్తులో చేర్చారు. ఈ క్రమంలో 2019-2021 ఎన్నికల్లో



న్యూఢిల్లీ జోకనయం ఆరోపణలపై సమాచారం ఇవ్వాలంటూ ఆ కమిషన్ తమ ప్రభుత్వాన్ని అడిగింది. దీనికి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలను పరిశీలిస్తామని, అలాగే ప్రతిపాదనలు చేస్తామని కమిషన్ తెలిపింది. చైనా, భారత్‌తో పాటు రష్యా వంటి దేశాలపైనా కెనడా ఈ ఆరోపణలు చేసింది.



తూర్పుగోదావరి, కాకినాడ

డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




## గోపాలపురం నియోజకవర్గాన్ని జగనన్నకు కానుకగా ఇస్తా

### హెూం విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత

**దేవరపల్లి జనవరి 25 (ప్రభాతవార్త):**

నియోజకవర్గంలోని నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హెూం విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. గురువారం మండలంలోని మంత్రి స్వగ్రామమైన యర్నగూడెం లో సర్వమత ప్రార్థనల అనంతరం గోపాలపురం నియోజవర్గ క్యాంపు కార్యాలయాన్ని హెూం మంత్రి ప్రారంభించారు. కార్యాలయంలో వున్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ

గోపాలపురం నియోజకవర్గానికి ఇంచార్జిగా రావడం చాలా సంతోషంగా ఉందని ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. నియోజవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని, నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి వెళ్లి నాయకుల తో కార్యకర్తలతో మమేకమై గెలుపు లక్ష్యంగా పనిచేస్తానని, అత్యధిక మెజార్టీతో గెలిచి గోపాలపురం నియోజకవర్గాన్ని జగనన్నకు కానుకగా ఇస్తానని తెలిపారు. అనంతరం నాయకులు కార్యకర్తలతో ద్వారకాతిరుమల ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులు గన్నమని వెంకటేశ్వరరావు(జీవి), ఎమ్మెల్సీ కరువు శ్రీనివాస్, గోపాలపురం ఏఎంసీ చైర్మన్ జి. జనార్ధన్ రావు, జడ్పిటిసి పి. స్వర్ణలత, మండల పార్టీ అధ్యక్షులు కూచిపూడి సతీష్, ఆయిల్ ఫామ్ డైరెక్టర్. నరహరిశెట్టి రాజేంద్ర బాబు. నల్లజర్ల సొసైటీ చైర్మన్ కారుమంచి రమేష్ బాబు, గోపాలపురం వైసిపి నాయకులు వెలగా శ్రీరామ్మూర్తి, ద్వారకాతిరుమల ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఆచంట అనసూయ సురేష్, ఎంపీటీసీ సత్తి జగదీశ్వర్ రెడ్డి, నియోజవర్గ వైసిపి మహిళా కన్వీనర్ గారపాటి రమాప్రభ, మండల బీసీ మహిళా కన్వీనర్ కదలి హైమావతి, నియోజకవర్గంలో వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు అభిమానులు కొవ్వూరు మరియు గోపాలపురం నియోజకవర్గంలోని వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## చంద్రబాబు అరెస్టుతో మృతిచెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం

### మృతుల కుటుంబాలను ఓదార్చిన భువనేశ్వరి

**అల్లవరం, జనవరి 25 (ప్రభాతవార్త) :**

నారా భువనేశ్వరి నిర్వహిస్తున్న నిజంగెలవాలి బస్సుయాత్రలో భాగంగా చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గుండెలు ఆగిమరణించిన కుటుంబాలను ఓదార్చి ఆకుటుంబాలకు పార్టీ తరుపున సహాయం అందించే కార్యక్రమంలో భాగంగా అల్లవరం మండలం రెల్లుగడ్డలోని నడింపల్లి సుబ్బరాజు కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. మృతుని భార్య అన్నపూర్ణకు మూడు లక్షలు చెక్కును అందచేశారు. దీనికి ముందుఉప్పలగుప్తం మండలంలోని చల్లపల్లి గ్రామంలో సలాది విశ్వనాధం కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. చంద్రబాబు అరెస్టును టీవీలో చేసి గుండెపోటుతో మృతి చెందటంతో ఆకుటుంబానికి పార్టీ తరుపున మృతుని భార్య ఆదిలక్ష్మికి మూడు లక్షల చెక్కును అందచేశారు. బాధిత కుటుంబాలను ఓదార్చటంతోపాటు పార్టీ తరుపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



## షర్మిలకు స్వాగతం పలికిన నేతలు.

**సీతానగరం జనవరి 25 ప్రభాతవార్త**

జిల్లాల పర్యటనలో భాగంగా రాజానగరం చేరుకున్న రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు స్థానిక కాంగ్రెస్ నేతలు ఘనస్వాగతం పలికారు. రాజానగరం జాతీయ రహదారి వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మాజీ కేంద్ర మంత్రి పళ్లంరాజు, మాజీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ,, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిల శేషగిరి, మార్టిన్ లూథర్, అంకం గోపి తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.



## మాచవరంలో చెత్త డంపింగ్ సమస్యకు పరిష్కారం..

**అంబాజీపేట, జనవరి 25,ప్రభాతవార్త..**

అంబాజీపేట మండలం మేజర్ పంచాయతీ మాచవరంలో గత ఏడాది కాలంగా ఉన్న చెత్త డంపింగ్ సమస్య ఎట్టకేలకు హైకోర్టు ఉత్తర్వులో పరిష్కారమైంది. మాచవరం పరిధిలోని హడ్కో కాలనీ, మాచవరం శివాలయం సమీపంలోని చెత్త నుండి సంపద సృష్టి కేంద్ర వద్ద చెత్తను డంపింగ్ చేయవద్దని గత కొంత కాలంగా అక్కడి స్థానికులు అడ్డుకుంటున్న విషయం తెలిసిందే. దీనిపై ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు అనేక సమావేశాలు ఏర్పాటు చేసి, చెత్తను తరలించేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితంలేదు. దీంతో పంచాయతీ హైకోర్టును ఆశ్రయించడంతో చెత్తను ఆ ప్రాంతాలలో డంపింగ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టు ఉత్తర్వలను పంచాయతీ కార్యదర్శి జీజీవీకే కుమార్ పోలీసులకు అందించారు. దీంతో మాచవరం గ్రామపంచాయతీ పరిధిలో పేరుకుపోయిన చెత్తను ఆయా ప్రాంతాలకు తరలించి డంపింగ్ చేశారు.

## ఆత్మగౌరవం కాపాడుకునేందుకే 'దళిత సింహ గర్జన'..

### మాజీ ఎంపీ హర్షకుమార్..

**అంబాజీపేట,జనవరి 25 ప్రభాతవార్త..**

వైసీపీ ప్రభుత్వానికి దళితుల గుండె చప్పుళ్ళు వినిపించేందుకు,వైసీపీ ప్రభుత్వంలో అవమానాలు పాలైన దళితుల ఆత్మగౌరవం కాపాడుకునేందుకే దళిత సింహ గర్జన కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు అమలాపురం పార్లమెంటు మాజీ సభ్యులు జి.వి.హర్షకుమార్ తెలిపారు. ఫిబ్రవరి 11న రాజమహేంద్రవరం వేమగిరిలో జరిగే దళిత సింహ గర్జన బహిరంగ సభ ప్రచారం కోసం చేపట్టిన మోటార్ బైక్ ర్యాలీ గురువారం అంబాజీపేటకు చేరుకుంది. ఈ సందర్భంగా హర్షకుమార్ స్థానిక విలేకరులతో మాట్లాడారు. హర్ష కుమార్ యువసేన పేరుతో సుమారు 500 మోటార్ బైకులపై యువకులు ర్యాలీ చేపట్టారని, రాజమహేంద్రవరంలో ప్రారంభించి బొబ్బర్లంక, ఆత్రేయపురం,రావులపాలెం, కొత్తపేట మీదుగా అంబాజీపేటకు చేరుకున్నామన్నారు. అంబాజీపేట నుండి పి.గన్నవరం, రాజోలు, శివకోడు, పాసర్లపూడి, అమలాపురం, ముమ్మిడివరం, యానం, తాళ్ళరేవు, మండపేటలలో బైక్ ర్యాలీ నిర్వహించి, ద్వారపూడి మీదుగా రాజమహేంద్రవరం చేరుకుంటామన్నారు. మోటార్సైక్ ర్యాలీకి గ్రామగ్రామాన స్వాగతాలు పలుకుతూ బాణాసంచాను పేల్చారని తెలిపారు. ఫిబ్రవరి 11న జరిగే దళిత సింహ గర్జన బహిరంగ సభకు దళితులు తరలి రావాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో దళితులు అన్యాయానికి గురౌవుతున్నారని, అన్ని పథకాలను రద్దుచేసి దళితులను మరింత ఆర్థికంగా అణగద్రొక్కుతుందని ఆరోపించారు. దళితుల ఆత్మాభిమానం దెబ్బతినేలా వైసీపీ నేతలు ప్రవర్తిస్తున్నారని, వైసీపీ నిర్వహించే బహిరంగ సభల్లో అగ్రవర్ణ నాయకులు కుర్చీల్లో కూర్చుంటే దళితుడైన డిప్యూటీ సీఎం నిల్చుంటారని, వేదికపై ఒక దళిత మంత్రి మోకాలపై కూర్చేంటే, ఇంకొక ఎమ్మెల్సీ సామాజిక సాధికార యాత్రలో ముఖ్యమంత్రితో మాట్లాడే అవకాశం కల్పించాలని ప్రాధేయ పడుతుంటాడని ఎద్దేవా చేసారు. ప్రశ్నించే తత్వం కోల్పోయిన దళితులైన ప్రజాప్రతినిధులే దళితజాతి తలవంచుకునేలా చేసే పనులు దళితజాతికి సిగ్గుచేటన్నారు. దళితులకు విద్యను దూరం చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలలో ఫీజు రీయంబర్సుమెంట్ను



అందించి ప్రోత్సాహించేవారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో దళితులపై లెక్కలేనన్ని దాడులు జరిగాయని మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్ ను పిచ్చివాన్ని చేసి మట్టుబెట్టారని, వరప్రసాదు శిరోముండనం, అనంతపురంలో దళిత యువతికి అన్యాయం, మాస్క్ పెట్టలేదని కిరణ్ కుమార్పై దాడి, దళితుడైన కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యంను డోర్ డెలివరీ చేసిన అగ్రవర్ణానికి చెందిన ఎమ్మెల్సీ ఆరు నెలల్లో బయట తిరుగుతుండగా, జగన్ మేలు కోసం చిన్న గాయం చేశానని చెప్తున్నా కోడి కత్తి శ్రీను సుమారు 5 ఏళ్ళుగా జైల్లో మగ్గుతున్నాడన్నారు.ఇలా ఎన్నో దాడులు, హత్యలు, అత్యాచారాలకు గురై దళితులు బలైపోతున్నారన్నారు. వైసిపిని గద్దెనెక్కించేందుకు దళితులు ఎంతో కృషి చేశారని, అదే దళితులు అదే వైసిపి చేతుల్లో అన్యాయానికి బలి అవుతున్నారని ఆరోపించారు. దళితులు ఆత్మాభిమానం కాపాడుకోవడానికి, గుండెచప్పుళ్ళు వినిపించేందుకే దళిత సింహ గర్జన శంఖారావం పూరించామని తెలిపారు అంతకుముందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జి.వి.శ్రీరాజ్, బీర సురేష్, నూకపెయ్యి చిన్న, మాత సత్యనారాయణ, కత్తుల విక్టర్, గోసంగి సత్యనారాయణ, నక్కా భాస్కరరావు, కోట గోపి, కొల్లు శ్రీనివాస్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు శ్రమతో పాటు భగవంతుని ఆశీస్సులు అవసరం

### -తిరుమలలో ఘనంగా సరస్వతీ హెూమం

### -తిరుమల విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ సతీష్ బాబు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 24 (ప్రభాతవార్త):**

విద్యార్థులందరికీ విద్యుత్ తో పాటు మంచి బుద్ధిని కలిగి ఉండాలని, పెద్దలు ఎడల వినయ విధేయతలను పాటించాలని తమ తమ లక్ష్యాలను నెరవేర్చుకొనుటలో ఎంత మన శ్రమ ఉన్నప్పటికీ భగవంతుని ఆశీస్సులు కూడా మనకు అవసరమని తిరుమల విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ కాతేరులో గల తిరుమల విద్యాసంస్థల ఆవరణలో నాగభట్ల కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో వింజమూరి సుబ్బారావు బృందం చే సరస్వతి హెూమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబట్ల కామేశ్వర శర్మ మాట్లాడుతూ పౌర్ణమి గురువారం కావడంతో చాలా విశిష్టమైన రోజు ఈరోజు సరస్వతీ అమ్మవారిని పూజించడం చాలా మంచిదని అన్నారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు దంపతులు సరస్వతి హెూమం దిగ్విజయంగా పూర్తి చేశారు. మనపై మనకు విశ్వాసం పెంపొందించుకోవడానికి ఈ



హెూమం ఎంతో బలాన్ని ఇస్తుందని సతీష్ బాబు అన్నారు. అనంతరం తిరుమల విద్యాసంస్థలోని విద్యార్థిని విద్యార్థులు సరస్వతి అమ్మవారిని దర్శించి హెూమగుండంలో ద్రవ్యాలను వేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల విద్యాసంస్థల ప్రిన్సిపాల్ శ్రీహరి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉండవల్లి తో షర్మిల ప్రత్యేక భేటీ

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో,జనవరి25,ప్రభాతవార్త**

మాజీ పార్లమెంట్ సభ్యులు ఉండవల్లి అరుణ్ కుమార్ ను పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల మర్యాద పూర్వకంగా కలిశారు.కాకినాడ నుంచి ఏలూరు వెళ్తూ రాజమండ్రిలో ఉండవల్లి నివాసానికి చేరుకొని కొద్ది సేపు ప్రత్యేకంగా షర్మిల భేటీ అయ్యారు. భేటి ముగిసిన అనంతరం మాజీ కేంద్ర మంత్రులు ఎంఎం పల్లంరాజు,జెడి శీలం, మాజీ పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి గిడుగు రుద్రరాజు తదితరులు వారితోన్నారు.అనంతరం ఉండవల్లి స్పందిస్తూ ఇది వ్యక్తిగత కలయిక తప్ప రాజకీయంగా ఎలాంటి ప్రాధాన్యత లేదని, రాజకీయాల నుంచి రిటైర్డ్ అయ్యానని, వైఎస్ కుమార్తెగా తనను పలకరించడానికి షర్మిల వచ్చారని చెప్పారు. అయితే కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన వైఎస్ షర్మిల తో ఏపీలో కాంగ్రెస్ కు బలం పెరుగుతుందని ఉండవల్లి అన్నారు.తాను తిరిగి రాజకీయాల్లోకి రావడం లేదన్నారు.తనకు వైఎస్ తో ఉన్న అనుబంధంతోనే షర్మిల వచ్చారని, ఆమెతో పాటు వచ్చిన కాంగ్రెస్ పెద్దలందరూ తనకు మిత్రులేనని ఎప్పుడు కలుస్తూనే ఉంటామని ఉండవల్లి అన్నారు.షర్మిల మాట్లాడుతూ తాను ఉండవల్లితో సాధారణం గా కలవడానికే వచ్చాననీ చెప్పారు.దీంతో మాజీ నేతలను పూర్వాశ్రమానికి రప్పించేందుకు లక్ష్యం గా పిసిసి ఛీఫ్ పర్యటన సాగుతోన్నట్లు ప్రస్తుత పరిస్థితులను బట్టి అంచనా వేస్తున్నారు.



## రాష్ట్రం అభివృద్ధి చెందకపోవడానికి కారణం జగన్ చంద్రబాబే

### -పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 24 (ప్రభాతవార్త):**

ఆంధ్ర రాష్ట్రం ఇలా అభివృద్ధి లేకుండా దయనీయ స్థితిలో ఉంది అంటే చంద్రబాబు,జగన్ అన్నే కారణమని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు.జిల్లాకేంద్రమైన కాకినాడలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా షర్మిలా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని నా కుటుంబాన్ని చీల్చింది అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు జగన్ అన్న దేవుడే గుణపాఠం చెప్తారట, ఇవ్వాళ వైఎస్ఆర్ కుటుంభం చీలింది అంటే అది చేతులారా చేసుకున్నది జగన్ అన్న గారే అని ఆవేదన వ్యక్తం చేశారు.దీనికి సాక్ష్యం దేవుడు దీనికి సాక్ష్యం నా తల్లి వైఎస్సార్ భార్య విజయమ్మ, దీనికి సాక్ష్యం నా యావత్ కుటుంబం అని షర్మిల అన్నారు. జగన్ మోహన్ రెడ్డి పార్టీ ఇబ్బందిలో ఉంటే 18 మంది రాజీనామాలు చేసి జగన్ అన్న వైపు నిలబడితే అధికారంలో వచ్చాకా మంత్రులను చేస్తా అన్నారు.ఇవ్వాళ వాళ్ళలో ఎంత మంది మంత్రులుగా ఉన్నారు అని షర్మిల ప్రశ్నించారు.వాళ్ళు రాజీనామాలు చేస్తే అమ్మ,నేను వాళ్ళ కోసం తిరిగాం.వాళ్ళ గెలుపు కోసం పాటు పడ్డాం.వాళ్ళను గెలిపించాం.వైసీపీ కష్టాల్లో ఉందని నన్ను పాదయాత్ర చేయమన్నారు. నా ఇంటిని,పిల్లలను పక్కన పెట్టి ఎండనక,వాననక రోడ్ల మీదనే ఉన్నా ఆ తర్వాత సమైక్య యాత్ర కోసం అడిగితే ప్రజల బాగు కోసమే కదా అని ఆ యాత్ర కూడా చేశా.. తెలంగాణలో కూడా ఓదార్పు యాత్ర చేశా..ఎప్పుడు అడిగితే అప్పుడు మాట కూడా మాట్లాడకుండా అండగా నిలబడ్డా ఎందుకు అని అడగకుండా,స్వలాభం చూడకుండా,నిస్వార్థంగా ఏది అడిగితే అది చేశా గత ఎన్నికల్లో బై బై బాబు అంటూ ఊరూరా తిరిగా దేశంలోనే మిస్ట్ సక్సెస్ ఫుల్ క్యాంపెయిన్ చేశా మిమ్మల్ని గెలిపించా జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు.ఆ తర్వాత జగన్ మోహన్ రెడ్డి వేరే మనిషిగా మారిపోయాడు అని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. నాకు వ్యక్తిగతంగా అన్యాయం చేసినా కూడా పర్వాలేదు అనుకున్నాను తాను మంచి ముఖ్యమంత్రి అయితే చాలు . వైఎస్ఆర్ పేరు ఆశయాలను నిలబెడితే చాలు అనుకున్నా ఈ ఐదు ఏళ్లలో ముఖ్యమంత్రితో సహా అందరూ బీజేపీ కి బానిసలు గా మారారు. బీజేపీ కి ఒక్క ఎమ్మెల్యే లేదు,ఎంపీ లేదు అయినా ఏపిలో బీజేపీ



రాజ్యం ఏలుతుంది. జగన్ ఆయన పార్టీని,రాష్ట్రాన్ని బీజేపీ దగ్గర తాకట్టు పెట్టాడు.

# యానంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**యానం జనవరి 25, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాంలో జాతీయ ఓటర్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఉన్న కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన 14వ ఓటర్ల దినోత్సవంనికి పరిపాలన అధికారి, ఓటు నమోదు అధికారి మునిస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉదయం 11 గంటలకు విద్యార్థులు, బిఎల్వోలు లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్య విశిష్టతను పెంచాలని ఉద్దేశంతో ప్రతి ఏట కేంద్ర ఎన్నికల సంఘం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలన్నారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్లను పరిపాలన అధికారి సత్కరించారు. అనంతరం క్విజ్ ,ఎల్యుకేషన్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ,ఎస్ టి పి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నరేష్ ,బేతాళం కుమార్, బచ్చల విజయ సాగర్, సాధనాల బాబు, నోడల్ అధికారులు, బూత్ లెవెల్ సూపర్వైజర్లు, బూత్ లెవెల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బీవిసి కళాశాలలో ఓటరు నమోదు పై అవగాహన కార్యక్రమం

**అమలాపురంరూరల్ ప్రభాతవార్త జనవరి 25.**




సమాజంలో ఓటు విలువైందని 18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాషు శుక్లా అన్నారు. అమలాపురం మండలం భట్లపాలెం బీవీసి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఓటర్ నమోదు మరియు ఓటు హక్కు వినియోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు సదస్సులో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ శుక్లా మాట్లాడుతూ ఓటు భారతీయ రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని అర్హులైన వారు ఓటర్ గా నమోదు చేసుకోవాలని నిజాయితీగా ఓటు వేయాలన్నారు. ఈ విషయంలో యువత మేల్కొని ప్రజలను చైతన్యం చేయాలన్నారు ఓటర్ హెల్ప్ లైన్, పోర్టల్ ద్వారా ఓటు నమోదు గురించి తెలుసుకోవడమే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓటర్ నమోదు వివరాల కోసం స్థానిక తహసీల్దార్ కార్యా లయం, బూత్ స్థాయి అధికారులను సంప్రదిం చాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ఫారమ్-6 పత్రాలు అందించి ఓటు నమోదు చేయించుకావాలని అన్నారు.అనంతరం కళాశాలలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు కళాశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ముగ్గులను పరిశీలించారు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతొ కలెక్టర్ ముచ్చటించారు.అనంతరం ముగ్గుల పోటీల విజేతలకు జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నపూర్ అజయ్, జిల్లా ఎస్పి సుసారపు శ్రీధర్ చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జి.కేశవ వర్ధనరెడ్డి, డిఎస్పీ అంభికాప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఓమ్మి అయ్యప్పనాయుడు, తహశీల్దార్ పరమట పల్లవి, బివిసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జేవీజి రామారావు,కళాశాల ఏఓ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.




# అనుమతి లేని లే అవుట్ లే..

## నష్టపోతున్న కొనుగోలుదారులు

## పట్టించుకోని అధికారులు

**యు.కొత్తపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :**

మండలం లోని పలు గ్రామాల్లో గ్రామాల్లో అనుమతి లేని లే అవుట్ వెలుస్తున్నాయి. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకున్నా లే అవుట్ లలో పనులు పూర్తైపోతున్నాయి. ప్రభుత్వ నిబంధనలు, అనుమతులు తీసుకోకుండానే లే అవుట్ లు జరిగిపోతున్నాయంటే అర్థం చేసుకోవచ్చు. తెలిసో తెలియకో కొనుగోలు చేసిన వారు నష్టపోతున్నారు. అనుమతి లేని లే అవుట్ లో ఇళ్లు నిర్మింకోవాలంటే కొనుగోలు దారులే బెటర్ మెంటు చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అక్రమ లేఅవుట్ లు ఏర్పాటు చేస్తున్నప్పుడు చర్యలు తీసుకోవాల్సిన సంభంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. లే అవుట్ లో అప్పోసొప్పో చేసి లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన స్థలాల్లో ఇల్లు నిర్మించుకోవాలంటే పంచాయితీకి చెల్లించాల్సిన సొమ్ము చెల్లించాలని అధికారులు మాత్రం హుకుం జారీ చేస్తారు. మండలంలోని పొన్నాడ, మూలపేటతో పాటు పలు గ్రామాల్లో అనుమతి లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన లే అవుట్ లపై సంభంధిత అధికారులను వివరణ కోరగా లే అవుట్ ల ఏర్పాటు దారులకు నోటీసులు పంపామని, అలాగే వుడా (వైజాగ్ అర్బన్ డెవలప్ అథారిటీస్) కు సమాచారం అందించామన్నారు.



# కోనసీమ కాపు నేతలతో నాగబాబు భేటీ.

**అమలాపురం,జనవరి25, ప్రభాతవార్త**

ఎన్నికలు సమీపిస్తోండగా కోనసీమకు చెందిన పలువురు కాపు నేతలతో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు భేటీ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో కాపులంతా జనసేనకు పనిచేయాలని సూచించారు.జనసేన,టీడీపీ కూటమి గా దిగుతోన్న నేపథ్యంలో ఎన్నికల్లో నేతలకు మెగాబ్రదర్ దిశానిర్దేశం చేశారు.ప్రధానంగా మూడు రిజర్వుడు అసెంబ్లీ సిగ్మంట్లపై చర్చసాగినట్లు తెలిసింది.పార్టీ ఓటు బ్యాంకు బదులు అభ్యర్థి కూడా జనబలమైన వారుండాలని నాయకులు సూచించారు. తాటిపాక సోమిశెట్టి గ్రాండ్ హోటల్ నందు గురువారం కోనసీమకు చెందిన పలువురు కాపు నేతల అభిప్రాయాలను తెలుసుకోవడం తో పాటు పలు సూచనలు చేశారని తెలిసింది. జనసేన నాగబాబు భేటీకి పలువురు కాపు నేతలు అయ్యారు.వచ్చే ఎన్నికల్లో కాపులంతా జనసేనకు నిలబడి పనిచేయాలని సూచించారు. జనసేనకు పట్టు ఉన్న నియోజకవర్గాల్లో టిక్కెట్లు తీసుకుని గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు.పొత్తు వల్ల వచ్చిన సీట్లలో ఎక్కువ శాతం గెలిస్తే పవర్ షేరింగ్ కూడా సాధ్యం అవుతుందని వెల్లడించారు.ఈ సమావేశంలో నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ల నాగ సతీష్,మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను,లింగోలు పండు, కంచిపల్లి అబ్బులు,సలాది రమణ, సూదా చిన్న,మహాదశ నాగేశ్వర రావు,ఆర్డియస్ ప్రసాద్,నల్లా అజయ్,సంజయ్, న్యాయవాది మాకిరెడ్డి ఆదినారాయణ రావు, వాకపల్లి పెద్దకాపు,రంకిరెడ్డి రామలింగేశ్వర రావు,అడపా దత్తుడు తదితరులు పాల్గొన్నారు.



# కొత్త ఓటర్ల సమ్మేళనం.

**అమలాపురం,జనవరి25,ప్రభాతవార్త.**

భారతీయ జనతా యువమోర్చ జాతీయ అధ్యక్షులు తేజస్వి సూర్య, భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశి కృష్ణ పిలుపు మేరకు కొత్త ఓటర్ల సమ్మేళనం కార్యక్రమం అమలాపురం కిమ్స్ కళాశాలలో విద్యార్థులతో జరిగింది. ప్రతి అసెంబ్లీ లో విద్యార్థులకు ఓటు హక్కు ని తెలియచేసేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర ఆర్టిఐ సెల్ కన్వీనర్ ఆజాద్ నాగసుధా కొండ, భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పాలురి జయ ప్రకాశ్ ఆద్వర్యంలో జరిగింది.కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం,జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు పాల్గొన్నారు. పాలూరి సత్యానందం మాట్లాడుతూ యువత ఓటు హక్కుని నిజాయితీ గా వినియోగించుకోవాలని,యువత నేటి నాయకులని, శాసించే స్థాయి కి రావాలని ఆకాంక్షించారు. సుబ్బారావు మాట్లాడుతూ ఓటు విలువ నేటి యువత అందరికి తెలియచెయ్యాలని అందరూ ఓట్లు వెసే విధంగా చైతన్యం యువత తేవాలని తెలిపారు. అనంతరం కిమ్స్ నర్సింగ్ విభాగం ప్రిన్సిపాల్ స్వప్న కూమారి మాట్లాడుతూ కాలేజ్ లో యువత అందరికి ఓటు రిజిస్ట్రేషన్ చెయించామని, ప్రతి విద్యార్థి ఓటు ని వినియోగించుకోవాలని తెలిపారు.అనంతరం నరేంద్ర మోడి దేశంలో విద్యార్థులు అందరితో ప్రత్యేక లైవ్ కార్యక్రమం ద్వారా యువత కి ఓటు హక్కు ప్రాముఖ్యత ని తెలిపారు. సుమారు గంటసేపు విద్యార్థుల తో నరేంద్ర మోడీ మాట్లాడారు.ఈ కార్యక్రమం లో కొత్తపల్లి వంశి, ఉదయ దేవి,జోత్నా,ప్రసన్న మరియు సుమారు గా వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు



# డిమాండ్ల సాధనకు పెన్షనర్ల ధర్నా

**అమలాపురం.జనవరి25,ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోషియేషన్ ఆదేశాల మేరకు అమలాపురం లో జిల్లా పెన్షనర్స్ అసోషియేషన్ తాలూకా ఆఫీస్ వద్ద తమ అపరిష్కృత సమస్యల సాధనకై ధర్నా చేశారు. ముందుగా యన్ టి ఆర్ మార్గ్ లో ఉన్న బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాల అలంకరించి వారి చెంత సమస్యల వినతిపత్రం ఉంచి మహానుభావా మా సమస్యల సత్వర పరిష్కారానికి ఈ ప్రభుతత్వానికి మంచి మనసు ప్రసాదించు అని వేడుకొని అక్కడనుండి పెన్షనర్స్ అంతా ర్యాలీగా తాలుకా మండల రివెన్యు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన దర్నా చేపట్టారు. ఈ ధర్నా శిబిరంను అధ్యక్షులు పి కృష్ణశాస్త్రి ప్రారంబించి వయోవృద్ధులైన పెన్షనర్లు సమస్యల సాధన కొరకు ఈవిధంగా ధర్నాలు నిర్వహించిన ఘటన గత చరిత్రలో లేదని చివరకు పెన్షనర్లు సమస్యల సాధన కొరకు విధిలేని పరిస్థితులలో ఇలా చేయడం ప్రభుత్వానికి మంచిది కాదని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ ధర్నా శిబిరం లో జిల్లా అసోషియేట్ అధ్యక్షులు యం సాయివరప్రసాదరావు సంధాన కర్తగా వ్యవహరించగా సూపర్ సీనియర్ పెన్షనర్లకు అదనపు క్వాంటం ఆఫ్ పెన్షన్ 70సంవత్సరం రాగానే 15శాతంకు పెంచాలని డిమాండ్ చేసారు. మెడికల్ రీ ఎంబర్స్మెంట్ పరిధి 2లక్షల నుండి 5 లక్షలకి పెంచాలని డిమాండ్ చేసారు.ఈ ధర్నా కు జేయేసి నాయకులు డి.పృథ్వి, శ్రీనివాస్,చాముండేశ్వరి,కోదండ రామయ్య,రవీంద్ర,రామాంజ నేయులు విచ్చేసి సంఘీభావం ప్రకటించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి కెకెవి నాయుడు మాట్లాడుతు ప్రభుత్వం 11 వ వేతన,డి.ర్ బకాయిలను వెంటనే చెల్లించాలని,వేతనాలను 1 వ తేది న చెల్లించాలని, హెల్త్ కార్డులు అన్ని ఆసుపత్రులలో అనుమతించాలని,సీపీస్ ని రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని,2018 నుండి చెల్లించాల్సిన డి ఏ బకాయిలను వెంటనే చెల్లించాలని, అదనపు క్వాంటం పెన్షన్ పదవ పి ఆర్ సిలో ఉన్న రేట్ల ప్రకారం సరిచేయాలని ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. డిమాండ్లు పరిష్కరించకపోతే జిల్లా స్థాయిలో 29వ తేదిన , రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 5 ధర్నాలు నిర్వహించి ఉద్యమం బలోపేతం చేస్తామని జె యస్ శర్మ తెలిపారు.ఈ శిబిరం లో యన్ సి హెచ్ కృష్ణమూర్తి ,కె యన్ వి సత్యనారాయణ ,అల్లు వీరవెంకట సత్యనారాయణ,ఎ యస్ యస్ ప్రకాశం,చిక్కం సూర్యనారాయణ, కుమార్,కలిగినీడి ఉదయభాస్కర్, మంగిపూడి రాంబాబు,మాండలీక ఆదినారాయణ,కళ్యాణపు వీరవెంకట సత్యనారాయణ ప్రభుతులు సమస్యలపై గలమెత్తారు.ధర్నా అనంతరం తహశీల్దార్ కి,అసిస్టెంట్ ట్రెజరీ అధికారికి వినతి పత్రాన్ని సమర్పించారు.



# రాష్ట్రం అభివృద్ధి చెందకపోవడానికి కారణం జగన్ చంద్రబాబే

పోలవరం ప్రాజెక్ట్ వైఎస్ఆర్ డ్రీమ్ ప్రాజెక్ట్ అంతకు ముందు ఏ ప్రభుత్వాలు చేయని సాహసం వైఎస్ఆర్ చేశారు.వైఎస్సార్ 2004 లో ముఖ్యమంత్రి ఆయిన 6 నెలల్లో ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టారు. వైఎస్సార్ హయాంలో 4500 కోట్లు ఖర్చు పెట్టి కాలువలు తవ్వించారు.8 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు,12 లక్షల ఎకరాల పాత ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యం. వైఎస్సార్ మరణించిన తర్వాత టిడిపి, వైసిపి ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్ట్ ను నిరక్ష్యం చేశాయని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ పోలవరం ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఇచ్చింది.బాబు అధికారంలో వచ్చాక అంచనా వ్యయం 30 వేల కోట్లకు పెంచాడే తప్ప ఉపయోగం లేదని వైఎస్సార్ పనితీరు మీలో కల్పిస్తే మీరు వైఎస్సార్ వారసులు అవుతారు.జగన్ అన్న ప్రభుత్వంలో వ్యవసాయం దండుగ వైఎస్సార్ హయాంలో వ్యవసాయం ఒక పండుగ వైఎస్సార్ పథకాలు ఒక్కటి కూడా అమలు కావడం లేదు. ఇది రైతు రాజ్యం కాదు..వైఎస్సార్ సుపరిపాలన అంతకన్నా కాదు. ఉద్యోగాలు లేవు ..నోటిఫికేషన్ లు ఇవ్వరు. 30 వేల టీచర్ ఉద్యోగ పోస్ట్ లు భర్తీ చేయాల్సి ఉండగా నోటిఫికేషన్ లేదు.వైఎస్సార్ ప్రజల మనిషి .ప్రజల మధ్యే బ్రతికాడు ఇప్పుడు జగన్ ఒక నియంత .పెద్ద పెద్ద కోటలు కట్టుకున్నాడు ప్రజలకు కనపడరు.ఎమ్మెల్యేలను కలవరు. మీరా రాజశేఖర్ రెడ్డి వారసులు అని షర్మిల జగన్ ను పరోక్షంగా ప్రశ్నించారు.వైఎస్సార్ నష్టపోతున్న కంపెనీలను ప్రభుత్వ పరం చేయించారు.మీరు ఉన్న ఆస్తులను అమ్ముతున్నారు వైఎస్సార్ పేరును చెడగొట్టింది మీరు.ఎంతో మంది త్యాగాలు చేస్తే మీరు ముఖ్యమంత్రి అయ్యారు నా అనుకున్న వాళ్ళను అందరినీ దూరం చేశారు.వైఎస్సార్ పాలనకు జగన్ అన్న పాలనకు నక్కకు నాగ లోకానికి ఉన్నంత తేడా ఉంది నేను కాంగ్రెస్ పార్టీలో చేరే ముందు సోనియా గాంధీని కలిశా వాళ్ళు వైఎస్సార్ పెట్టుకున్న ప్రేమాభిమానాన్ని చూశా వైఎస్సార్ ఉంటే కాంగ్రెస్ కి ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. వైఎస్సార్ కుటుంభం లో జరిగిన అన్యాయానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు.ఇవన్నీ అర్థం చేసుకున్న తర్వాత నేను కాంగ్రెస్ లో కలిసి పనిచేసేందుకు ఒప్పుకున్న నాన్న నాకు నేర్పించింది ప్రజల మధ్య ఉండాలని.నన్ను కాంగ్రెస్ ఏపికి వెళ్ళమంటే పని చేయాలని నిర్ణయించుకున్నా ఇక్కడ బీజేపీ చేస్తున్న తెర వెనుక రాజకీయాలను తెలుసుకున్నా ప్రజలకు జరుగుతుంది అన్యాయం కాబట్టి నేను ఇక్కడ పని చేయాలని అనుకున్న ఇది వ్యక్తిగత నిర్ణయం కానే కాదు నా వ్యక్తిగత నిర్ణయం అయితే 2019 లోనే నిర్ణయం తీసుకున్న ఈ నిర్ణయం తో నేను టార్గెట్ అవుతా అని తెలుసు .నన్ను ఎటాక్ చేస్తారని తెలుసు నా కుటుంభం నిట్ట నిలువునా చీలుతుంది అని తెలుసు అయినా నేను తీసుకున్న నిర్ణయం ప్రజల కోసమేనని షర్మిలా రెడ్డి అన్నారు.ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పల్లంరాజు,జెడి శీలం, మాజీ పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనం గుండెల్లో గుడి కట్టడమే జగన్ అజెండా

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్రాధ్యక్షుడు చైతన్య

**అమలాపురం,జనవరి25,ప్రభాతవార్త**

దేశ చరిత్రలోనే నేను మంచి చేస్తేనే ఓటు వేయండని ధైర్యంగా చెప్పిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి వైయస్ జగన్ మాత్రమేనని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య స్పష్టం చేశారు. ఇలాంటి దమ్మున్న నాయకుడు దేశంలో మరొకరు లేరని ఆయన తేల్చి చెప్పారు. ప్రజలకు నిజంగా మంచి చేశారు కనుకనే ఆయన బహిరంగంగా అలాంటి ప్రకటన చేశారనీ ప్రజలు కూడా దాన్ని స్వాగతించి మళ్ళీ పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారనీ పానుగంటి ప్రకటించారు.వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా గురువారం కోనసీమ జిల్లాలో విద్యార్థి సాధికారత జగనన్నతోనే సాధ్యమని దిక్కులు పిక్కటిల్లేలా నినదిస్తూ విద్యార్థులు కథం తొక్కారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు శిరీష్,రీజనల్ కోఆర్డినేటర్ నీలి ఆనంద్ ఆధ్వర్యం లో స్థానిక హైస్కూల్ సెంటర్ నుంచి నల్ల వంతెన వరకు సాగిన ఈ భారీ ర్యాలీని మంత్రి పినిపే విశ్వరూప్ జెండా ఊపి ప్రారంభించారు.ర్యాలీలో ముఖ్య అతిథిగా హాజరైన చైతన్య మాట్లాడుతూ,విద్యారంగంలో జగన్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెచ్చినట్లు వెల్లడించారు.తద్వారా పేద పిల్లలను ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలన్నది సీఎం అంతిమ లక్ష్యమని ఆయన వివరించారు. విద్యా బోధనలో నాణ్యత అన్నదే చాలా ప్రధానం.నాణ్యత ఉన్నప్పడే ప్రపంచస్థాయిలో పోటీని ఎదుర్కోగలరు. ఈ సత్యం తెలిసిన సీఎంగా మన రాష్ట్రంలోని పేదింటి పిల్లలు ప్రపంచవ్యాప్తంగా చోటు చేసుకుంటున్న మార్పులకు తగినట్లుగానే కాక యావత్ ప్రపంచానికే దిక్సూచిగా మారే విధంగా వైయస్ జగన్ విద్యా వ్యవస్థలోనే సరికొత్త సంస్కరణల కు శ్రీకారం చుట్టినట్లు పానుగంటి చెప్పారు.ఒక్క విద్యా వ్యవస్థలోనే కాకుండా అర్హులైన అన్ని వర్గాల ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే అభివృద్ధికి అసలు సిసలు మార్గమని నమ్మి సీఎం వైయస్ జగన్ సుపరిపాలన అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందుకే జెండాలు జతకట్టడమే టీడీపీ,జనసేన అజెండా అయితే జనం గుండెల్లో గుడికట్టడమే జగనన్న అజెండాగా మారిందని ఆయన పేర్కొన్నారు.ఎక్కడా కులం, మతం, ప్రాంతం, వర్గం.. చివరకు ఏ పార్టీ అనేది కూడా చూడకుండా అర్హతే ప్రామాణికంగా లబ్ధి చేకూరుస్తున్నారని ఆయన వివరించారు. రాష్ట్రంలో గడిచిన 56 నెలల కాలంలో జరిగిన మంచిపై ప్రతి ఒక్కరూ సంతోషపడుతున్నారనీ... లంచాలు లేని,వివక్ష లేని జగన్ పరిపాలనలో ప్రజల జీవన ప్రమాణాలు సైతం మెరుగయ్యా యనీ నేరుగా అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకే డబ్బులు వచ్చి చేరుతున్నాయనీ ఆయన ప్రకటించారు.ఇప్పుడు కనిపిస్తున్న అబివృద్ధి,అందుతున్న సంక్షేమం కొనసాగాలంటే మళ్ళీ జగన్ ముఖ్యమంత్రి కావడం ఒక్కటే పరిష్కార మార్గమని మనస్ఫూర్తిగా నమ్మిన వారంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే తమ విలువైన ఓటు వేయాలని పానుగంటి చైతన్య పిలుపు నిచ్చారు.ర్యాలీలో విద్యార్థి విభాగం తిరుపతి,కడప,నెల్లూరు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ లక్కాకుల రాజశేఖర్‌రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం నేతలు జిల్లెల రమేష్, వింటి రాజా,మణికుమార్, శ్రీరామ్, ఉదయ్, సుబ్బారావు, రవీంద్ర, అర్జున్, ఫణి, సాయి తదితరులు పాల్గొన్నారు.




# తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

## -తహసీల్దార్ కు విశ్రాంతి ఉద్యోగుల వినతిపత్రం

**రావులపాలెం, జనవరి 25 (ప్రభాతవార్త) :**

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ విశ్రాంత ఉద్యోగులు గురువారం రావులపాలెం తహశీల్దార్ బండి ముత్యంజయరావును కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 11 న పి.ఆర్.సి లో 01.01.2022 నుండి తగ్గించిన అడిషనల్ క్యాంటీమ్ ను యధావిధిగా కొనసాగించాలని, అంతకు ముందు 70 సం. నిండిన వారికి 10 శాతం, 75 సం. నిండిన వారికి 15 శాతం పునరుద్ధరించాలని కోరారు. పెండింగ్లో ఉన్న డి.ఆర్. బకాయిలను వెంటనే విడుదల చేసి 11న సి.ఆర్.సి. ఎరియర్స్ వెంటనే చెల్లించాలని, 44 హెల్త్ కార్డుద్వారా అన్ని వ్యాధులకు గుర్తింపు పొందిన ఆసుపత్రులలో మెరుగైన వైద్యాన్ని అందించాలని తెలిపారు. మెడికల్ రీ ఇంబర్సు మెంటు పరిధి 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.యల్. నారాయణ, పి.కృష్ణమోహన్, కె.వీరభద్రం, డి.పనసయ్య, వై.శేషగిరిరావు, డి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# యువత దేశానికి వరం

## ప్రముఖ కాలమిస్ట్ సుంకపల్లి సత్తిరాజు

**జనవరి జనవరి 25 (ప్రభాతవార్త):**

ప్రపంచంలో ఆర్థిక మాంద్యం కొనసాగుతున్నప్పటికీ భారత దేశం తట్టుకుని నిలబడగలగడం విశేషమని సామాజిక విశ్లేషకులు, కాలమిస్ట్ సుంకవల్లి సత్తిరాజు పేర్కొన్నారు. మండలంలోని యర్నగూడెం జూనియర్ కళాశాల విద్యార్థులకు "గణతంత్ర భారతం" అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకవల్లి సత్తిరాజు మాట్లాడుతూ భారత దేశానికి యువత ఒక వరమని, యువతకు చదువుతో పాటు, నైపుణ్యత అత్యంత ఆవశ్యకమని వివరించారు.సింగపూర్,స్విట్జర్లాండ్,లక్సెంబర్గ్ వంటి చిన్న దేశాలు కూడా ప్రపంచంలో ధనిక దేశాలుగా కొనసాగుతున్నాయని, వీటి ఆర్థికశక్తికి గల కారణాలను తెలుసుకుని మన దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని, ఇప్పటికే భారతదేశం ప్రపంచంలో 5 వ బలమైన ఆర్థిక వ్యవస్థ గా ఎదిగిందని, ప్రపంచ జనాభాలో మొదటి స్థానం ఆక్రమించిన భారత్ ఆర్థికంగా కూడా అగ్రదేశాలకు ధీటుగా ఎదగాలని సుంకవల్లి సత్తిరాజు ఆకాంక్షించారు. బ్రిటన్ వంటి దేశాలు ఆర్థికంగా క్షీణించాయని, పాకిస్తాన్ లాంటి దేశాలు ఆకలితో అలమిటిస్తున్నాయని పేర్కొన్నారు. రష్యా- ఉక్రెయిన్ల మధ్య సుమారు 2 సంవత్సరాలుగా సాగుతున్న యుద్ధం వలన ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఏర్పడిందని, ప్రస్తుత సరళీ కృత ఆర్థిక విధానాల వలన, గ్లోబలైజేషన్ వలన ప్రపంచంలో ఏ చిన్న సమస్య ఏర్పడినా ప్రపంచ దేశాలన్నీ మూల్యం చెల్లించవలసి రావడం బాధాకరమని అన్నారు. యుద్ధాల వలన ఎవరికీ ఒనగూడే ప్రయోజనం ఉండదని వివరించారు. జనవరి 26 వ తేదీన జరిగే 75 వ గణతంత్ర దినోత్సవం దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపాలని ఆశిస్తూ, ఈ సందర్భంగా భారత రాజ్యాంగ మౌలిక స్వరూపం గురించి విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఓటు...ప్రతీ పౌరునిహక్కు....ఓటే ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు..

## అంబాజీపేటలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం..

**అంబాజీపేట,జనవరి 25, ప్రభాతవార్త..**

ఓటు... ప్రతీ పౌరుని హక్కు అని, 18 ఏళ్ళు నిండిన వయోజనులు ఓటరుగా పేరు నమోదు చేయించుకోవడం బాద్యతగా గుర్తెరిగి ప్రజాస్వామ్యంను పరిరక్షించేందుకు కృషి చేయాలని డిప్యూటీ తహశీల్దారు పి. నాగ పద్మలక్ష్మి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురష్కరించుకుని స్థానిక జెడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు కె. సాయిరామ్ అధ్యక్షతన గురువారం జరిగిన కార్యక్రమంలో డీటీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రతీ ఒక్కరూ ఓటును సద్వినియోగం చేయడం ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, దేశం దశ, దిశను మార్చే అస్త్రం రెండు అక్షరాలనే ఓటుకే ఉందని, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు అన్నారు. యువ ఓటర్లను ప్రోత్సాహించడమే జాతీయ ఓటర్ల దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అనంతరం విద్యార్థులచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.ముగ్గుల పోటీలో విజేతలకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించారు. సీనియర్ సిటిజన్ గెడ్డం గాంధీని ఘనంగా సత్కరించారు. గంగలకుర్రు జడ్పీహెచ్ స్కూల్లో జరిగిన జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచి కాండ్రేగుల శ్రీనివాసరావు, జెడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు నెల్లి ఏడుకొండలు ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ పితాని ఆదినారాయణ ను ఘనంగా సత్కరించారు. ముక్కామల ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా హెచ్ఎం మస్తానీ ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయుడు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లంక లక్ష్మీ నరసింహమూర్తిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. ఇబ్రహీం, వైస్ఎంపీపీ సూదాబత్తుల లక్ష్మీ భార్గవి, ఉప సర్పంచ్ సుంకర పేరయ్య నాయుడు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు,మహిళా పోలీస్ గీత,బండారు మల్లిబాబు,కొప్పిశెట్టి నారాయణరావు, కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, సుదాబత్తుల రాము, దొమ్మేటి నాగన్న, పితాని కాళీ, వీఆర్వోలు, బిఎల్వోలు పాల్గొన్నారు.





# విద్యుత్ సమస్యలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ

## -ఈ ఈ రవి కుమార్

**అమలాపురం టౌన్, జనవరి 25**

ఏపి విద్యుత్ మండలి ( ఏపిఈఆర్ సి) ఆధ్వర్యంలో 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ, అవసరాలు, రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణను అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆఫరేషన్ డివిజన్ కార్యాలయం నందు జనవరి 29 నుండి 31 న తేది వరకు నిర్వహించడం జరుగుతుందని ఏపిఇపిడిసిఎల్ ఈ ఈ రవి కుమార్ తెలియజేశారు. వర్చువల్ విధానంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం ను పై తెలిపిన ఉదయం 10.30 గంటల నుండి 1.00 వరకును, తిరిగి 2.00 గంటల నుండి 4.30 వరకు ను నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశంలో ధరలపై సందేహాలు, అభ్యంతరాలు, సలహాలు వినియోగదారులు ఎవరైనా పాల్గొనవచ్చునని ఈ ఈ రవి కుమార్ తెలిపారు.

# ఘనంగా ఆలయ వ్యవస్థాపకుని వర్ధంతి.

**మామిడికుదురు.జనవరి 25 ప్రభాతవార్త.**

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడి కుదురు మండలం అప్పనపల్లి గ్రామంలో శ్రీ బాల బాలాజీ స్వామి వారి ఆలయ వ్యవస్థాపకులు కీ"శే" మొల్లేటి రామస్వామి వర్ధంతిని మొల్లేటి రామస్వామి,ఆదిలక్ష్మి దంపతుల విగ్రహాల వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు,పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ గెడ్డం మంగాలక్ష్మి,ఎంపీటీసీ బొంతు నీలిమ, ఆలయ కార్యనిర్వాహణాధికారిణి గ్రంధి మాధవి, ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీనివాస్ ఆలయ ఉప ప్రధాన అర్చకులు మద్దాలి తిరుమల శింగరాచార్యులు,సొసైటీ ఛైర్మన్ గెడ్డం కృష్ణమూర్తి,పిచ్చుక చిన్న,మొల్లేటి రామ స్వామి కుటుంబ సభ్యులు, భక్తులు, అర్చకులు ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఓటు.. పౌరుడి అస్తిత్వానికి ప్రతీక

## దీప్తి డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో చైర్మన్ డి.వి.వి.సత్యనారాయణ

**మామిడికుదురు.జనవరి 25 ప్రభాతవార్త.**

ఓటు.. హక్కు అనేది పౌరుడి అస్తిత్వానికి ప్రతీకని దీప్తి విద్యా సంస్థల చైర్మన్ డి.వి.వి.సత్యనారాయణ అన్నారు. మామిడికుదురు దీప్తి డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో జాతీయ సేవా పథకంలో భాగంగా గురువారం ఆయన విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. అలాగే 18 ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు పొందాలని, నిజాయితీగా ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ స్థితి, గతులను మార్చే శక్తి ఓటుకు ఉన్నదని.. ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో,ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరమని వివరించారు. భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందేందుకు కొత్తగా 18 ఏళ్ళు నిండిన వారంతా ఓటు నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వర్ధిల్లాలంటే ప్రతి పౌరుడు తన అంతరంగంలో ప్రజాస్వామిక సంస్కారాన్ని అలవరుచుకోవలన్నారు. ప్రజాస్వామ్య సంస్కారం బయట ఎక్కడి నుంచో వచ్చింది కాదని మనలో నుంచే వచ్చిందనే జాతిపిత మహాత్మాగాంధీ మాటలను గుర్తుకు ఉంచుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే పౌరులు తమ బాధ్యత గురించి తెలుసుకోవాలి అందుకే ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ అధికారులు వాసంశెట్టి నాగరాజు, అడబాల ఈశ్వరరావు, పొన్నమండ సుబ్బారావు, కోడూరి వెంకటేష్, కడలి మురళి శ్రీనివాస్, వీరా కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



# జనసేన టిడిపి సంయుక్తంగా ఆర్థిక సహాయం

**దేవరపల్లి జనవరి 25 (ప్రభాతవార్త):**

నాయకుల ఆశయాలకు అనుగుణంగా టిడిపి తో కలిసి పని చేయడానికి ఆదర్శంగా నిలుస్తామని గోపాలపురం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పేర్కొన్నారు. మండలంలో యాదవోలు దేవరపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన నాలుగు కుటుంబాల సభ్యులను పరామర్శించి జనసేన టిడిపి ఆధ్వర్యంలో సంయుక్తంగా ఆర్థిక సహాయం అందజేశారు. దళిత కుటుంబాలకు రెండు పార్టీల నాయకులు జనసేన సువర్ణ రాజు టిడిపి ముప్పిడి వెంకటేశ్వరరావు కలిసి ఒక్కొక్కరికి 10,000/-రూ చొప్పున సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు కొయ్యలమూడి చినబాబు, అనిశెట్టి ప్రభాకర్ , అనిశెట్టి శ్రీనివాస్, అనిశెట్టి మధు, శివ స్వామి , వెంకీ , సుంకర దుర్గారావు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మద్యం స్వాధీనం

**దేవరపల్లి జనవరి 25 (ప్రభాతవార్త):**

దేవరపల్లి ఎస్ ఈ బి పరిధిలో జరిపిన దాడులలో ధూమంతునిగూడెం గ్రామానికి చెందిన జక్కంశెట్టి విజయలక్ష్మి అనే మహిళను10 లీటర్ల నాటు సారాతో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు మరియు 8 మద్యం సీసాలతో గోపాలపురం మండలంలో గోపాలపురం గ్రామానికి చెందిన ముళ్ళ శ్రీనివాసరావు అనే వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు సెబ్ సీఐ కె.వి స్వామి తెలిపారు. ఈ దాడులలో , ఎస్ ఐ పి సుధీర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# శక్తివంతమైన ఓటు అందరు సద్వినియోగం చేసుకోవాలి

**గోపాలపురం జనవరి 25, (ప్రభాతవార్త):**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఎంతో శక్తివంతమైనదని, ప్రతిఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని గోపాలపురం నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎం.వి సుధాకర్ అన్నారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం నియోజకవర్గ స్థాయిలో గోపాలపురం జడ్పీ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల యొక్క ప్రతిజ్ఞ చేసారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ.. ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వజ్రాయుధం వంటి ఓటు ప్రజల యొక్క తలరాతలను మార్చుతుందన్నారు. అందరూ పోలింగ్ రోజున ఓటు వేయడమే పనిగా పెట్టుకోవాలన్నారు. మంచి నాయకులని ఎంచుకోవడానికి ఓటు ఉపయోగపడుతుందన్నారు. 80 సంవత్సరాలు పైబడిన వారు ఇంటి వద్ద నుంచే ఓటు వినియోగించుకునే విధంగా ఈసి అవకాశం కల్పించిందని ఈఆర్వో సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను దుస్సాలువాలు కప్పి, పూలమాలలతో సన్మానించారు. బీఎల్ఓలను సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. తహసీల్దార్ లను, డీటీలను కూడా సన్మానించారు. ఓటు ప్రధాన్యతపై ఇటీవల నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు వారికి బహుమతులు అందజేసారు. ఎంఈఓ శ్రీనివాస్ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు ఎం.రామకృష్ణ, వి.కిషోర్ కుమార్, ఎస్.కృష్ణ, డిప్యూటీ తహశీల్దార్లు దుర్గామహాలక్ష్మి, ప్రదీప్ కుమార్, ఎం.శ్రీనివాస్, ఇంచార్జ్ ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# 'వార్త' కథనానికి కదిలిన వైద్య బృందం

**గోపాలపురం జనవరి 25, (ప్రభాతవార్త):**

గోపాలపురం ఇందిరమ్మ కాలనినీ గురువారం వైద్యులు పరిశీలించారు. 'గోపాలపురంలో విజృంభిస్తున్న డెంగ్యూ' అనే శీర్షికతో 'వార్త' లో వచ్చిన కథనానికి వైద్యాధికార యంత్రాంగం కదిలింది. దింతో కొవ్వూరు డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సంజ్య ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది ఇందిరమ్మ కాలనీకు వచ్చి డెంగ్యూ లక్షణాల జ్వరంతో ఉన్న ఇద్దరు అన్నదమ్ముల గృహాన్ని, పరిసరాలను పరిశీలించారు. అదేవిధంగా ఈ లక్షణాలున్న మరో మహిళను కూడా వైద్యులు పరిశీలించారు. అయితే ఇప్పటికి రాజమండ్రిలో వైద్యం పొందుతున్న ఇద్దరు ఆ అన్నదమ్ముల తల్లిదండ్రులతో డాక్టర్ సంధ్య ఫోన్ లో మాట్లాడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగ వారి ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పారిశుధ్యం పాటించాలని, దోమల నివారణకు ఫాగింగ్ చెయ్యాలని పంచాయితీ అధికారులకు వైద్యులు సూచించారు. ఈ పరిస్థితులను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఈ సందర్భంగా కాలనీలోని వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి అందరి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ తో పాటు డాక్టర్లు స్వర్ణలత, నవీన్, ఎండీ అలీ, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# పౌరసరఫరాల శాఖ రాష్ట్రస్థాయి సమావేశంలో పాల్గొన్న జమ్మలమడక

**కాకినాడరూరల్ , జనవరి 25(ప్రభాతవార్త):**

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ విజయవాడ ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశానికి కార్పొరేషన్ చైర్మన్ ద్వారంపూడి భాస్కర రెడ్డి, డైరెక్టర్ జమ్మలమడక నాగమణి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో చైర్మన్, డైరెక్టర్ కాకినాడ జిల్లాకు చెందినవారు కావడంతో సమావేశానికి ప్రాధాన్యత పెరిగింది .సంస్థ ఎండి వీరపాండ్యన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాగమణి మాట్లాడుతు పౌరసరఫరాల శాఖ అధికారులు తరచూ దాడులు జరిపి 6 ఏ కేసులు నమోదు చేస్తున్నారని, ఈ కేసులు త్వరితగతిన పరిష్కారం కావడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని కేసులు పెట్టారు, తమ కాకినాడ జిల్లాలో ఎన్ని కేసులు ఉన్నాయి,ఎవరిపై ఈ కేసులు పెడుతున్నారు, ఒకే వ్యక్తిపై ఎన్ని కేసులు ఉన్నాయి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. పౌరసరఫరాల శాఖ అధికారులు జిల్లా స్థాయిలో పూర్తిస్థాయిలో పనిచేస్తే ఈ కేసుల సంఖ్య తగ్గుతుంది అన్నారు.తప్పు చేసిన వారిని ఖచ్చితంగా శిక్షించాలి. అయితే అధికారవ్యవస్థ నిఘా పెంచడం ద్వారా తప్పులు జరగకుండా చూడాల్సిన అవసరం కూడా ఉందని ఈ సందర్భంగా డైరెక్టర్ నాగమణి చైర్మన్ ,ఎండి ల దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు వెచ్చించి నేరుగా ఇంటికే రేషన్ అందజేస్తోంది. రైతు బజార్లు నిర్వహిస్తోంది. ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా అధికారుల వ్యవస్థ పనిచేసి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి మరింత ఆదరణ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌరసరఫరాల శాఖకు మండల స్థాయిలో ఎం ఎస్ ఓ లు ఉన్నారు .అదేవిధంగా తహసిల్దార్లు, ఆర్డీవోలు కూడా పర్యవేక్షణ చేసేలా ఆదేశాలు ఇవ్వాలి అన్నారు. ఉచిత బియ్యం నేరుగా లబ్ధిదారులకు మాత్రమే చేరాలి. మొబైల్ వాహనాలు లబ్ధిదారుల ఇంటి ముంగిటికి వెళ్లాలి .ఈ బియ్యాన్ని బయటివారు ఎవరూ కొనకుండా చూడాలి. ఇలాంటి చర్యలు తీసుకోవడం వల్ల 6 ఏ కేసులు తగ్గుతాయి అన్నారు. ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు మంచి పేరు వచ్చే విధంగా పౌరసరఫరాల సంస్థ ఇప్పటికే పని చేస్తోందని, మరింత మెరుగైన పని విధానం ద్వారా ప్రజలకు ప్రభుత్వం దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి అన్నారు . మొబైల్ రేషన్ వాహనాలకు జియో ట్యాగింగ్ చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని ఆమె అభినందించారు .అదేవిధంగా వైయస్సార్ రైతు భరోసా బజార్లు, మరిన్ని రైతు బజార్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు మేలు జరగడమే గాక ప్రభుత్వానికి ప్రజల నుంచి ఆదరణ వస్తుందని నాగమణి సూచించారు .ఈ విషయాలు పరిగణలో తీసుకుని చర్యలు చేపడతామని ఎండి హామీ ఇచ్చినట్లు నాగమణి తెలిపారు.



# విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో గణతంత్రదినోత్సవాల ఏర్పాట్లు



విద్యుత్‌ద్దీపకాంతులతో సీఎం జగన్ కార్యాలయం

**విజయవాడ, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి** :విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం 74వ గణతంత్ర వేడుకల కోసం సిద్ధమైంది. గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పలువురు హైకోర్టు న్యాయ మూర్తులు, మంత్రులు, సిఎస్ డాక్టర్ సమీర్‌శర్మ, డిజిపి సవాంగ్ తదితరులు ఈ వేడుకలకు హాజరు కానున్నట్లు సమాచారం ఇందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు,జిల్లా కలెక్టర్ ఈ ఏర్పాట్లు స్వయంగా పరిశీలిస్తున్నారు,కోవిడ్‌ను దృష్టిలో పెట్టుకుని... ఈ సారి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. 26వ తేదీ ఉదయం ప్రారంభమయ్యే వేడుకల్లో ప్రదర్శించేందుకు గాను పలు ప్రగతి శకటాలను సిద్ధం చేస్తున్నారు. వ్యవసాయ, పశుసంవర్ధక, ఆరోగ్యశ్రీ, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, కోవిడ్, గ్రామ-వార్డు సచివాలయాలు, పాఠశాల విద్య, స్త్రీ-శిశు సంక్షేమం, గ్రామీణ పేదరిక నిర్మూలన, గృహ నిర్మాణం, సర్వే అండ్ సెటిల్‌మెంట్, పరిశ్రమలు, అటవీ, పర్యాటక-సామాజిక శాఖల శకటాలను ప్రదర్శించనున్నారు. ఈ వేడుకల్లో చేసే కవాతు (పెరేడ్) కోసం రెండు రోజులుగా పోలీస్ ప్రత్యేక బృందాలు రిహార్సల్స్ చేస్తున్నాయి. గణతంత్ర దినోత్సవాల సందర్భంగా విజయవాడ శివారుల్లోని తాడేపల్లిలోని సీఎం నివాసగృహాన్ని విద్యుత్తుదీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు.

# ఆన్‌లైన్లో రాహుకేతుదోష నివారణ పూజలకు ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి,జనవరి 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం రోజు కొక వివాదాస్పద నిర్ణయం తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాబోవు రోజుల్లో అంతరాలయ దర్శనానికి ప్రతి ఒక్కరికి రూ.500ల టిక్కెట్లు ఖరారుచేసారు. ఇక ఇప్పటికే భక్తుల్ని మోసం చేస్తూ ఆన్‌లైన్లో పూజలు జరుపుతున్నారు. కొత్తగా ఇక మీదట రాహుకాల సమయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకొనుటకు అవకాశం కల్పిస్తున్నారు.

**ఇప్పటికే దళారుల అడ్డ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇప్పటికే దళారుల అడ్డాగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆలయంలో అవినీతి అడ్డదారుల దర్శనాలకు అవకాశం కల్గింది. దొరికినోళ్ళకు దొరికింత అన్నట్లు మారింది. బస్సుల్లో వచ్చిన వారికి రాజగోపురం వద్ద, కార్లలో వచ్చిన వారిని కార్‌పార్కింగ్ వద్ద దళారులు ప్యాకేజిలు ఖరారు చేసి వసూలు చేసుకుంటున్నారు. అయితే ఇక్కడ నిబంధనలు కొందరు దళారులకు వరంగా మారింది. ఇటీవల కాలంలో ఆలయంలో ఎస్‌పిఎఫ్ పోలీసుల పెత్తనం పెచ్చుపెరిగిపోతుంది. ఆలయ ఉద్యోగులపై ఎస్‌పిఎఫ్ పెత్తనం పెరిగింది.

**యుద్ధప్రాతిపదికపై అంతరాలయ దర్శన ఏర్పాట్లు:** అంతరాలయ దర్శనానికి టిక్కెట్టు ఖరారు చేసారు. స్వామి అమ్మవార్ల ఆలయ అంతరాలయ దర్శనాలకు రూ.500లు ఖరారు చేసి ఇందుకు సంబంధించిన ఏర్పాట్లును చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశిస్తూ ఇఓ ఆదేశాలు జారి చేసారు. ఈ అంశానికి సంబంధించి దేవాదాయశాఖకు ఓ లేఖ పంపుతూ భక్తుల సౌకర్యార్థం, అందరికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనాలు కల్పించుటకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇప్పటికే దళారుల అడ్డదారుల దర్శనాలు,ఎన్ని నిబంధనలు విధించినా అమలు చేయలేని వైనం. అంతేకాక రాహుకేతుదోష నివారణ మండపాల్లో దళారుల సామ్రాజ్యంగా మారింది. ప్రత్యేక దర్శనటిక్కెట్లు ఏర్పాటు చేసారు. ఇందులో గోల్‌మాల్. ఇక్కడి ఆలయంలో దళారులకు రాజమార్గం. టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి సవాలక్ష నిబంధనలు. పరిశీలనలు. అయితే ఆలయ పర్యవేక్షకులు, ప్రోటోకాల్ ఎఇఓలు ప్రేక్షకులుగా మారారు. ఎవరిని ఆపితే ఏం వివాదాలు, దౌర్జన్యాలు ఎదుర్కోవాల్సి వస్తుందో అని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దాంతో సామాన్యభక్తుల్లో తీవ్ర అసంతృప్తి చోటు చేసుకుంది. టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు శివయ్య దర్శనం కోసం గంటల తరబడి నిరీక్షిస్తుంటే అడ్డదారి దళారులు దర్జాగా తీసుకెళుతుంటే తమ మూగరోదన శివయ్యకే అప్పగిస్తున్నారు. ప్రస్తుతం స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనానికి రూ.500లు టిక్కెట్టు ఖరారు చేసారు. ఇప్పటికే శివయ్యకు చెందాల్సిన సొమ్ములనుదళారులు అంతరాలయ దర్శనం పేరుతో జేబులు నింపుకుంటున్నారు. అలాంటి వారికిఇది చెక్ అవుతుంది. కానీ ప్రతి ఒక్కరు అంతరాలయ దర్శనంకు వస్తే ఏర్పాటు చేయటం సాధ్యమా? అనేది అధికారులు గమనించాలి. ఇక విఐపిలు టిక్కెట్లు కొనుగోలు చేస్తారా? ఇలాంటి అంశాలకు సంబంధించి అధికారులు పాలకమండలి సలహాలు తీసుకుంటే బాగుంటుంది. కానీ ఇఓ ఏకంగా ఏర్పాట్లుకు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులకు ఉత్తర్వులు జారి చేసారు. ఆలయ బాధ్యులకు సమాచారం అందించారు.



రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకుంటున్న భక్తులు



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎడిఆర్‌ఎం సుధాకర్

# ప్రజా స్వామ్య పరిరక్షణకు ఆయుధం ఓటు..

## - రైల్వేలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**గుంతకల్లు రైల్వే, జనవరి 25 ప్రభాతవార్త** ప్రజా స్వామ్య పరిరక్షణకు ఓటు ఆయుధం లాంటిదని కావున ప్రతి ఒక్కరూ తమ విలువైన, అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు డిఆర్‌ఎం సుధాకర్ పేర్కొన్నారు. స్థానిక రైల్వే డివిజన్ కార్యాలయంలో గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై సంపూర్ణ విశ్వాసంతో, మనదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడుతుందని, మతం, జాతి, కులం, వర్గం, భాష, లేదా ఎటువంటి ఒత్తిడులకు లొంగకుండా, ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తానని ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాను. అని అదనపు డిఆర్‌ఎం సుధాకర్ రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలపాయా కీలక విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, జయశంకర్ చౌహాన్, కుందా ప్రదీప్ బాబు, అక్కిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, తేజ్ దీప్, సోమశేఖర్‌నాయుడు, లక్ష్మినాయక్, సత్య శ్రీనివాస్ ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు సీనియర్ సబార్డినెట్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు సిఎం జగన్ గుడ్‌న్యూస్

# పేదల ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్లు

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పేదలకు సీఎం జగన్ ప్రభుత్వం మంచి కబురు తెలిపింది.. ఈ నెల 27 నుంచి వచ్చేనెల 9 వరకు పేదలకు అందించిన ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్లు చేయాలని భూ పరిపాలన శాఖ ఆదేశించింది. జిల్లా కేంద్రాలో జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమం పూర్తయ్యే వరకు వీర్వోలు సంబందిత సచివాలయాల్లో ప్రత్యక్షంగా విదుల్లో ఉండేలా చూడాలన్నారు. బయోమెట్రిక్ ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరపాలని.. సర్వే, ప్లాట్ నంబర్లు, పేర్లు, ఇతర వివరాల నమోదులో తప్పులు దొర్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిధులను మంజూరు కాగానే పంపిస్తామని, ముఖ్యమంత్రి సందేశంతో ముద్రించే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నాణ్యత ఉండేలా చూడాలన్నారు. రిజిస్రేషన్లకు సంబందించి ఆర్డినెన్స్ నేడో, రేపో జారీ కానుంది. ఈలోపు రిజిస్ట్రేషన్లు చేసేందుకు రెవెన్యూశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల కార్యక్రమం కింద ప్రభుత్వం రాష్టంలో31.19లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చింది. ఇందుకోసం 17వేలకుపైగా వైఎస్సార్ జగనన్న కాలనీలు నిర్మించింది. ఇళ్ల పట్టాలు పొందిన పదేళ్ల తర్వాత వాటిపై లబ్దిదారులు సర్వ హక్కులు పొందేలా ప్రభుత్వం అసైన్డ్ భూముల చట్టాన్ని సవరించింది. ఇప్పుడు దాని ప్రకారమే30 లక్షల ఇళ్ల స్థలాలకు సంబంధించిన యజమానులకు కన్వేయన్స్ డీడ్‌లు అందించనుంది. పట్టాలు పొందిన వారికి ఆస్థలాలను రిజిస్టర్ చేయనుంది ప్రభుత్వం. ఈపట్టాలు పదేళ్ల గడువు ముగిసిన తర్వాత ఆటోమేటిక్‌గా సేల్ డీడ్‌లుగా మారతాయి. అప్పుడు ప్రభుత్వం జోక్యం లేకుండానే నేరుగా ఆ స్థలాలను అమ్ముకోవడానికి, ఇతర ప్రయోజనాల కోసం వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుంది. పేదలు ఇబ్బందులు పడకుండా ఆస్థలాలను వారి పేరుతోనే ఇప్పుడు ప్రభుత్వం రిజిస్టర్ చేసి కన్వేయన్స్ డీడ్‌లు ఇస్తోంది. పదేళ్ల తర్వాత అవి సేల్ డీడ్‌లుగా మారతాయి. ఈనెల 27నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. ప్రభుత్వం తరుపున వీఆర్‌వో పేదలకు రిజిస్ట్రేషన్ చేస్తారు. ఇందుకోసం గ్రామ, వార్డు సచివాలయాలను జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. పంచాయతీ కార్యదర్శులు, వార్డుపరిపాలన కార్యదర్శులు జాయింట్ సబ్ రిజిస్ట్రార్లుగా వ్యవహరించనున్నారు. ఇప్పటికే రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వచ్చే నెల 9వ తేదీకల్లా రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించాలని. ఆర్డీవోలు, సబ్‌కలెక్టర్లు, తహశీల్దార్లు ఆయా మండలాల్లో ప్రభుత్వం పంపిణి చేసిన ఇళ్ల పట్టాల డేటా, లబ్దిదారుల వివరాలు, వారికి కేటాయించిన ప్లాట్లు, వాటి నంబర్లు, హద్దులు పరిశీలించి రిజిస్ట్రేషన్లకు సిద్దంగా ఉండాలని ఆదేశించారు.

జాయింట్ కలెక్టర్లు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలను సందర్శించి క్షేత్ర స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

రిజిస్ట్రేషన్ పూర్తవగానే అర్హులకు కన్వేయన్స్ డీడ్‌లను పంపిణీ చేయాలని స్పష్టం చేసింది. వీఆర్‌వోలు సచివాలయాల్లోనే అందుబాటులో ఉండేలా చూసే భాధ్యతను తహశీల్దార్లకు అప్పగించింది.

# రూ.80 కోట్లు డ్వాక్రా రుణమాఫీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి : ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్‌భాస్కర్

**రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాతవార్త** అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో గల 11 మండలాల్లో 44 వేల మంది డ్వాక్రా మహిళలకు రూ.80 కోట్లు రుణమాఫీని చేసిన ఏకైక ముఖ్యంత్రివైయస్ జగన్మోహన్‌రెడ్డి అని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్‌బాస్కర్ అన్నారు. గురువారం సాయంత్రం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వైయస్ఆర్ ఆసరా నాలుగో విడత రుణమాఫీ కార్యక్రమం జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ ఆద్వర్యంలో యంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి జ్యోతి ప్రజల్వన చేసారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ గతంలో డ్వాక్రా రుణమాఫీలు చేస్తామని గద్దె నెక్కిన చంద్రబాబుకు 2019సం. మహిళలు ఓటమిని చూపించారన్నారు. ఇప్పుడు మరలా అమ్మకు వందనం అంటూ ఎన్నికలకు సిద్ధమవుతున్న చంద్రబాబును ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ బాస్కర్ మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి విద్య, వైద్యం, సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల మనస్సుల్లో సుస్థిరస్థానాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. రూ.25 లక్షలు వరకూ ఆరోగ్యశ్రీ వైద్యసేవలను పొందే అవకాశం కల్పించిన ప్రాణదాత జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. గత ప్రభుత్వంలో మరుగుదొడ్లు కూడా నిర్మించకుండా నిధులను దోచేసారని అనంతబాబు అన్నారు. పించను కోసం జన్మభూమి కమిటీలను ఆశ్రయించే దుస్థితి ఈప్రభుత్వంలో లేదన్నారు. అనంతరం సియం రిలీఫ్‌పండ్ ద్వారా వచ్చిన ప్రభుత్వ సహాయ చెక్కులను ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి లబ్ధిదారులకు అందించారు. మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచులు సమక్షంలో జెడ్డంగి గ్రామానికి చెందిన ముంగారి కిషన్ (20)సం. కేన్సర్‌తో చనిపోతే రూ.2లక్షలు చెక్కును తల్లి బుల్లమ్మకు ఇచ్చారు. లాగరాయి గ్రామానికి చెందిన గొర్లె లక్ష్మి అనే మహిళ కనీసం నడవలేని స్థితిలో ఉంటే రూ.1లక్ష, అదే గ్రామంలో అప్పారావు అనే నిరుపేదకు చెందిన ఇల్లు కాలిపోయి రూ.50వేలు, చెరుకుంపాలెం పంచాయతీ ఫీల్డ్‌అసిస్టెంట్ కోటం రాంబాబు చనిపోతే అతని బార్యకు రూ.5లక్షలు ప్రభుత్వ సహాయాన్ని అందించారు. సియం రిలీఫ్‌పండ్ ద్వారా 2కోట్లు సహాయం అందించడానికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కృషి చేసారని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి ఆద్వర్యంలో మహిళలు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. మండలంలో రూ.2కోట్ల 70 లక్షలు రుణమాపీ చెక్కును ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మహిళలకు అందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జిల్లా వైసిపి కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, వెలుగు ఏపిడి శ్రీనివాసరావు, యంపిడిఓ విజయరంగారావు, ఏపియం ఆదినారాయణ, వైస్‌యంపిపి జుర్రా రాజేశ్వరి, యంపిటిసిలు ఆవుగడ్డ నిర్మలాదేవి, కనిగిరి గంగదుర్గ, సర్పంచులు కించు వెంకటలక్ష్మి, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, కూంట్రు కాంతం, తొంటా ఆదిరాజు, సవిరాల చంద్రుడు, ఆగూరి సుబ్బలక్ష్మి, లోతా రాజ్యలక్ష్మి, మిరియాల గణిలక్ష్మి, మిరియాల సత్యవతి, చీడి శివ, వైసిపి నేతలు శింగిరెడ్డి రవి, పెద్దాడ సూరిబాబు, జుర్రా జాన్‌బాబు, అదికారి సత్యనారాయణ, మంతెన ముసలయ్య, కనిగిరి రాజబాబు, కనిగిరి దుర్గాప్రసాద్, నెల్లిపూడి ప్రసాద్, బూసరి దేవుడు, రాళ్ళగడ్డ అర్జున్, అనుపోజు రాజా సిసిలు నిర్మల, పూర్ణిమ, గౌరమ్మ, సూర్యనారాయణ, సింహాచలం, మహిళలు బారీఎత్తున పాల్గొన్నారు. రాజవొమ్మంగి సిఐ స్వామినాయుడు ఆద్వర్యంలో జెడ్డంగి ఎస్ఐ టి.రఘనాధరావు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు.



జెడ్డంగిలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ భాస్కర్



గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకుని జాతీయ జెండా స్తూప ఆవిష్కరణకు విచ్చేయాలని కోరుతున్న ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

# దేవస్థానాల పాలకమండలి సభ్యులు ఆధ్యాత్మిక శోభను ఇనుమడింపజేయాలి

## - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జనవరి 25, ప్రభాతవార్త :** భక్తుల మనోభావాలను గౌరవిస్తూ దేవస్థానాల పాలకమండలి సభ్యులు ఆధ్యాత్మిక శోభను ఇనుమడింపజేయాలని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని ప్రాచీన తిరుమలగిరి స్వయంభూ శిలావల్మీకోద్భవ శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థాన పాలక మండలి ప్రమాణస్వీకారం గురువారం అట్టహాసంగా జరిగింది. దేవస్థాన కమిటి చైర్మన్‌గా కొమరగిరి రవీంద్ర భరద్వాజ్ ప్రమాణంచేశారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వవిప్ ఉదయభాను మాట్లాడుతూ సభ్యులంతా సంఘటితంగా ఆలయ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచెయ్యాలన్నారు. ఇప్పటికే దేవస్థానం చుట్టూ గిరిప్రదక్షిణ పునఃప్రారంభంతోపాటు పంచాయితీరాజ్ నిధులు రూ.80 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం, అలాగే దాదాపు రూ.20 లక్షలతో ఘాట్ రోడ్డులో రెండు దుకాణాలు, కొండ దిగువ భాగంలో క్యాంటీన్, బాలాజీ సత్రంలో రూ.5 లక్షలతో షెడ్డు, రూ.2 లక్షలతో ఆరో వాటర్ ప్లాంట్ వంటి అభివృద్ధి పనులు చేపట్టినటు తెలిపారు. పెనుగంచిప్రోలు ఆలయాన్ని కూడా రూ.14 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. డార్మిటరీ, కేశఖండనశాల, కళ్యాణ మండపాలు, ప్రహరీ, డ్రైనేజి వ్యవస్థ వంటి పనులు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్ని దేవాలయాను అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక శోభ తీసుకువస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి డి శ్రీరామ వరప్రసాదరావు సభ్యులచేత ప్రమాణస్వీకారం నిర్వహించారు. జగ్గయ్యపేట పట్టణంలోని కోదాడ రోడ్‌లో విష్ణుప్రియనగర్ వద్ద విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి ఎన్‌హెచ్-65 సమీపంలో అద్వితీయంగా ఏర్పాటుచేసిన 150 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించుకునే క్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను గురువారం విజయవాడలో కలుసుకున్న ప్రభుత్వవిప్ ఉదయభాను ముఖ్యఅతిథిగా విచ్చేయాలని కోరారు. రూ.35 లక్షల వ్యయంతో నిర్మించిన 150 అడుగుల జాతీయ జెండా స్తూప ఆవిష్కరించాలని ఆహ్వానించారు. ఉదయభానుతోపాటు కెడిసిసి బ్యాంక్ మాజీచైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

# గురువుకు విశేషాభిషేకాలు: పరవశించిన భక్త జనం దక్షిణామూర్తి దర్శనంతో పునీతం

**శ్రీకాళహస్తి,జనవరి 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ సేవల్లో పాల్గొన్న భక్తులు భక్తి పారవశ్యంతో పునీతులయ్యామని భావించారు. గురువారం దక్షిణామూర్తి అభిషేకానికి ఆదరణ పెరుగుతుంది. స్థానిక భక్తులే కాకుండా తమిళనాడు నుంచి వచ్చే భక్తులు కూడా విశేషంగా వస్తున్నారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురుదక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాల జిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓ ధనపాల్, సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్సెపెక్టర్ హరియాదవ్, సుదర్శనం నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు, అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# దళితుల ఆత్మగౌరవం కాపాడుకునేందుకే దళిత సింహా గర్జన' :మాజీ ఎంపి హార్షకుమార్

**అంబాజీపేట,జనవరి 25, ప్రభాతవార్త** వైసీపీ ప్రభుత్వానికి దళితుల గుండె చప్పుళ్ళు వినిపించేందుకు, వైసీపీ ప్రభుత్వంలో అవమానాలు పాలైన దళితులు ఆత్మగౌరవం కాపాడుకునేందుకే దళిత సింహా గర్జన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు అమలాపురం పార్లమెంట్ మాజీసభ్యులు జి.వి.హార్షకుమార్ తెలిపారు. ఫిబ్రవరి 11న రాజమహేంద్రవరం వేమగిరిలో జరిగే దళిత సింహా గర్జన బహిరంగ సభ ప్రచారం కోసం చేపట్టిన మోటార్‌బైక్ ర్యాలీ గురువారం అంబాజీపేటకు చేరుకుంది. ఈ సందర్భంగా హార్షకుమార్ స్థానిక విలేకరులతో మాట్లాడారు. హార్షకుమార్ యువసేన పేరుతో సుమారు 500 మోటార్ బైక్‌పై యువకులు తరలివచ్చారని, రాజమహేంద్రవరంలో ప్రారంబించి బొబ్బర్లంక, ఆత్రేయపురం, రావుల పాలెం, కొత్తపేట, పుల్లేటికుర్రు మీదుగా అంబాజీపేటకు చేరుకున్నామన్నారు. అంబాజీపేట నుండి పి.గన్నవరం, రాజోలు, శివకోడు, పాసర్లపూడి, అమలాపురం, ముమ్మిడివరం, యానం, తాళ్ళరేవు, మండపేటలలో బైక్ ర్యాలీ నిర్వహించి, ద్వారపూడి మీదుగా రాజమహేంద్రవరం చేరుకుంటామన్నారు. మోటార్‌బైక్ ర్యాలీకి గ్రామగ్రామాన స్వాగతాలు పలుకుతూ బాణాసంచాను పేల్చారని తెలిపారు. ఫిబ్రవరి 11న జరిగే దళిత సింహా గర్జన బహిరంగ సభకు దళితులు తరలి రావాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో దళితులు అన్యాయానికి గురౌవుతున్నారని, అన్ని పథకాలను రద్దుచేసి దళితులను మరింత ఆర్థికంగా అణగద్రొక్కుతుందని ఆరోపించారు. దళితుల ఆత్మాభిమానం దెబ్బతినేలా వైసీపీ నేతలు ప్రవర్తిస్తున్నారని,

వైసీపీ నిర్వహించే బహిరంగ సభల్లో అగ్రవర్ణ నాయకులు కుర్చీల్లో కూర్చుంటే దళితుడైన డిప్యూటీ సీఎం నిల్చుం టారని, వేదికపై ఒక దళిత మంత్రి మోకాళ్ళపై కూర్చేంటే, ఇంకొక ఎమ్మెల్సీ సామాజిక సాధికార యాత్రలో ముఖ్యమంత్రితో మాట్లాడే అవకాశం కల్పించాలని కోరుకుంటాడని ఎద్దేవా చేసారు.

# వైభవంగా గిరి ప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, జనవరి 25, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ గంగా పార్వతి సమేత మల్లేశ్వర స్వామివార్లు శోభకృత్ నామ సంవత్సరం పౌర్ణమి సందర్భంగా కొండదిగి భక్తుల మధ్య గిరి ప్రదక్షిణగా నగర విహారంలో కనువిందు చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణలతోమంగళ వాయిధ్య నడుమ భక్తులు అమ్మవారి నామస్మరణ ఘోషతో ఘాట్‌రోడ్డు ఆరంభంలో కొలువైన శ్రీ కామధేను అమ్మవారి ఆలయం ఎదుట ఆలయ స్థానాచార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ ఆద్వర్యంలో వైదిక సిబ్బంది చైర్మన్ కర్నాటి రాంబాబు ఇతర పాలక మండలి సభ్యులతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహింపచేసి కొబ్బరికాయలను కొట్టి గిరి ప్రదక్షిణ ప్రారంభించారు. ఈ గిరిప్రదక్షిణ భక్తుల నీరాజనాల నడుమ పూలు పండ్లు కొబ్బరికాయల సమర్పణలతో కుమ్మరిపాలెం, నాలుగు స్తంభాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మసెంటర్, బ్రాహ్మణవీధి గుండా ఉదయం 9 గంటలకు కనకదుర్గానగర్ మహా మండపానికి చేరుకున్నది. దారిపొడవునా భక్తులను అనుగ్రహించిన శ్రీ స్వామి అమ్మవార్లు అనంతరం ఆలయానికి చేరుకుని అక్కడి వేదపండితులు కర్పూర నీరాజనాలు సమర్పిస్తుండగా భక్తుల జయజయ నాదాలను ఆలకిస్తూ తిరిగి ఆలయ ప్రవేశం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు బచ్చు మాధవీ కృష్ణ, ఆలయ ఈఇ లింగం రమాదేవి, ఏఈవో పి.చంద్రశేఖర్ మరియు ఆలయ అధికారులు గిరిప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. - ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జస్టిస్ పి లక్ష్మణ్‌రెడ్డి దంపతులు గురువారం దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మ ప్రసాదం, మెమొంటో, శేషవస్త్రాలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



రథంలో విహరిస్తు భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్ల వెంట నడిచిన భక్తజనం


# గిరిజన భూములు, సంపదను దోచుకున్న వైఎస్సార్సీ

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు టిడి జనార్ధన్



**అమరావతి, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి పాలనలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు, రాబోయే ఎన్నికల్లో గిరిజనుల వ్యూహం ఎలా ఉండాలో చర్చించేందుకు తెదేపా గిరిజన నాయకులు గురువారం ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు టిడి జనార్ధన్ పాల్గొని దిశానిర్దేశం చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. రాష్ట్రంలో జగన్‌రెడ్డి అధికారం లోకి వచ్చిన తర్వాత గిరిజన భూములను, సంపదను యద్ధేచ్ఛగా దోచుకున్నారని అన్నారు..గిరిజనులకు రాజ్యాంగ పరంగా అమలు కావాల్సిన తెదేపా ప్రభుత్వం గిరిజనులు తమ సొంత కాళ్లపై నిలబడేందుకు తీసుకొచ్చిన 16 గిరిజన సంక్షేమ పథకాలను రద్దుచేసిన గిరిజన వ్యతిరేకి జగన్‌రెడ్డి అని అన్నారు.. ఆయన్ని అధికారం నుంచి తప్పించకబోతే గిరిజనుల అస్థిత్వమే ప్రమాదంలో పడుతుందన్నారు.. జగన్‌రెడ్డి గిరిజన వ్యతిరేక క్యాక్రమాలపై గిరిజనులంతా ఏకమై గిరిజనులను ఏకతాటిపై నడిపిన బిర్సా ముండా స్ఫూర్తితో పనిచేసి జగన్‌రెడ్డిని గద్దెదించాలని అన్నారు.. కార్యక్రమంలో తెదేపా ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధారునాయక్ మాట్లాడుతూ, జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రూ.5వేల కోట్ల ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు నవరత్నాలకు మళ్లించారని దుయ్యబట్టారు.. తెదేపా హయాంలో స్వయం ఉపాధి పథకాల అమలుతో కళకళలాడిన గిరిజన యువత నేడు గంజాయి మత్తులో కొట్టు మిట్టాడు తోందన్నారు. ఏజన్సీ ప్రాంతాల్లో చంద్రబాబు నాయుడు గిరిజనులచే కాఫీ పండిస్తే, నేడు జగన్రెడి వారి చేత గంజాయి పండించేలా ఒత్తిడి చేస్తున్నారని అన్నారు.. రాష్ట్రంలో అక్కరకు రాని అంబులెన్సులు సమయానికి రాకపోవటంతో గిరిజనులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. కార్యక్రమంలోతెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ నసీర్ మాట్లాడుతూ గిరిజనులకు అన్యాయం చేసినా వారు నోరు మెదపలేరని, జగన్‌రెడ్డి గిరిజనులకు తీరని అన్యాయాలకు పాల్పడ్డారన్నారు.. రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, ముస్లింలపై వైకాపా రైడీ మూకలు పేట్రేగిపోయి దాడులకు పాల్పడుతున్నారన్నారు.. సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మానికల ఏడుకొండలు, కార్యదర్శి మొగిలి కల్లయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు కత్తి పద్మ, జడ్పీ మాజీ

# ఆదిత్య ఎల్1లోని మాగ్నెటో మీటర్ పనితీరు విజయవంతం




**శ్రీహరికోట (తడ), జనవరి 25 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సూర్య పరిశోధనల కోసం ప్రయోగించిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహంలో మాగ్నెటో మీటర్ బూమ్ విజయవంతంగా పనిచేస్తోంది. ఇస్రో గురువారం ఎక్స్‌లో ఈ మేరకు ప్రకటించింది. శ్రీహరికోట నుంచి ఆదిత్య ఎల్1 ప్రయోగించినప్పటి నుంచి 132 రోజుల తర్వాత బూమ్ పనితీరును ఇస్రో శాస్త్రవేత్తలు సగర్వంగా గుర్తించారు. ఈ నెల 11న లాగ్రాంజ్ పాయింట్ వద్ద హాలో కక్ష్యలో ఆదిత్య ఎల్1ను ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి సూర్య పరిశోధనలు మొదలయ్యాయి. ఇందులో కీలకమైన 6 మీటర్ల పొడవు ఉన్న మాగ్నెటో మీటర్ అంతరిక్షంలో తక్కువ తీవ్రత అంతర్‌గ్రహ అయస్కాంత క్షేత్రాన్ని కొలవడానికి ఉపయోగపడు తోంది. ఇది శక్తివంతమైన సెన్సార్లను కలిగి తన పనితీరును మెరుగుపరుచుకుంది. రెండు అత్యాధునిక అధిక ఖచ్చితత్వం కలిగిన ఫ్లక్స్ గేట్ మాగ్నెటో మీటర్ సెన్సార్లను కలిగి ఉంది. ఈ రెండింటి ద్వంద్వ సెన్సార్ సిస్టం ఉపగ్రహం యొక్క అయస్కాంత ప్రభావాన్ని రద్దు చేయడంలో సులభతరం చేయడం కాకుండా సెన్సార్ మౌంట్ మరియు మెకానిజం అంశాలకు ఇంటర్‌ఫేస్‌లుగా పనిచేస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఐదు విభాగాలను కలిగి ఉన్న బూమ్ మెకానిజం స్ప్రింగ్-నడిచే కీలు మెకానిజంల ద్వారా పరస్పరం అనుసంధానించబడి ఉంటుందని చెప్తున్నారు. గురువారం ఇస్రో ప్రకటించిన మేరకు మాగ్నెటో మీటర్‌ను కదలిక సమయం తొమ్మిది సెకన్లుగా ఉన్నట్లు గుర్తించారు. 8 నుంచి 12 సెకన్ల వరకు అంచనా వేస్తే ఈ కాలం మధ్యలో తొమ్మిది సెకన్లకు కదలిక పనితీరు ఉండటం ఇది ఖచ్చితత్వంతో పనిచేస్తుందనడానికి నిదర్శనంగా చెబుతున్నారు.

## యువత పోటీపరీక్షలకు పుస్తకాలు ఏర్పాటుచేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ

**జగ్గయ్యపేట, జనవరి 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని గ్రేడ్-1 గ్రంథాలయానికి పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న యువతకు అవసరమైన పుస్తకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ ఏర్పాటుచేసినట్లు గ్రంథాలయాధికారిణి ఆలేటి ప్రభ తెలిపారు. రీడర్స్ ఆన్ డిమాండ్ పుస్తకాలు ప్రస్తుతం

నోటిఫికేషన్ విడుదలైన గ్రూప్-1, గ్రూప్-2, ఎస్ఎస్‌సి పరీక్షలకు సంబంధించి మొత్తం 16 పుస్తకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ కొనుగోలుచేసి పంపినట్లు తెలిపారు. కాగా యువతకు ఈపుస్తకాలను అంద జేసిన కార్యక్రమంలో ఐటిబి విశ్రాంత మేనేజర్ కొడాలి బాలగంగాధర తిలక్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్‌లో భయం మొదలైంది: మొహమ్మద్ షరీఫ్



**అమరావతి, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌రెడ్డి స్వరం మారుతోందని, గతంలో ఆయనకున్న ధైర్యం, నమ్మకం పూర్తిగా సన్నగిల్లినట్టు నేడు ఆయన మాటల్ని బట్టి తెలుస్తోందని శాసన మండలి మాజీ చైర్మన్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు మొహమ్మద్ షరీఫ్ అన్నారు. గురువారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2021లో ఎవరినీ లెక్కచేయకుండా అహంకారంతో విగ్రవీగిన సిఎం ఒకానొక సందర్భంలో నా వెంట్రుక కూడా పీకలేరు.. అన్న విషయం ప్రజలు గుర్తించాలని, అదే వ్యక్తి ఇపుడు పేకేసినా పర్వాలేదు అంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు.. ప్రజలు తనకు వ్యతిరేకంగా ఉనారన్న భయంతోనే జగన్‌రెడ్డి అప్రజాస్వామిక విధానాలను నమ్ముకున్నారన్నారు. ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందనే భయంతోనే జగన్‌రెడ్డి అనేక రకాలుగా అప్రజాస్వామిక విధానాలకు పాల్పడటానికి సిద్ధమయ్యారన్నారు.. అంగన్ వాడీ సిబ్బంది ఆగ్రహావేశాలు, మరోవైపు ఉద్యోగులు, ఉపాధ్యాయులు సహా వివిధ వర్గాల ఉగ్రరూపం జగన్ చవిచూడటం ఖాయమన్నారు. నాడు-నేడు పేరుతో జగన్‌రెడ్డి దిగజార్చిన విద్యారంగ ప్రమాణాలకు నిదర్శనమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆరా నివేదికలో పేర్కొందన్నారు. రానున్న 70 రోజుల్లో జగన్ తన అవినీతి సంపద కాపాడటానికే వెంపర్లాడుతున్నారు తప్ప, ప్రజల గురించి ఆలోచించటం లేదన్నారు. తన చెల్లి చేస్తున్న విమర్శలను ప్రజలు నమ్మకుండా చూడాలన్న దురుద్ధేశంతోనే జగన్‌రెడ్డి చంద్రబాబు పేరును తీసుకొస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అలా అనటం జగన్ రెడ్డి రాజకీయ ఎత్తుగడలో భాగమే అన్నారు.

## ఆసరా పేరుతో టోకరా !

### -ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, పాల్గొన్న టిడిపి నాయకులు.

**జగ్గయ్యపేట, జనవరి 25, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌ను తానేదో ఉద్ధరిస్తున్నట్లు, తన వల్లనే అభివృద్ధి పనులు జరిగినట్లు ప్రతి వేదికపై అసత్యాలను వల్లెవేస్తూ, అబద్ధాలను ప్రచారంచేస్తున్న వైఎస్ జగన్మోహనరెడ్డి మహిళా ద్రోహిగా ఆరోపిస్తూ ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యధిక సంక్షేమాన్ని తాను ఇస్తున్నట్లు బొంకుతున్న జగన్‌రెడ్డి అమలుచేసే సంక్షేమం ఏపాటిదో అన్నదానికి ఉరవకొండలో జరిగిన ఆసరా బటన్ నొక్కుడు కార్యక్రమాన్ని పరిశీలిస్తే ఇది జగన్ ఆసరానా, మహిళలకు టోకరానా అనేది సుస్పష్టం అవుతుందన్నారు. ప్రతి సభలో నోరుతెరిస్తే నా అక్క నా చెల్లెమ్మ అంటూ పాటపాడుతోన్న జగన్ వారికి ఎంతో గొప్ప మేలుచేసినట్లు అందరిని భ్రమింపజేస్తున్నారని ఒకసారి గమనిస్తే అంగన్‌వాడీలు 46 రోజులపాటు ఆందోళనలు చేస్తే వారిని అత్యంత పాశవికంగా అరెస్ట్ చేయటం, కేసులు నమోదు చేయటం, నిర్దాక్షిణ్యంగా లాగివేయటంబట్టి జగన్‌రెడ్డికి మహిళలపట్ల ఎంతటి అభిమానం ఉన్నదో అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో కోటి పద్నాలుగు లక్షల డ్వాక్రా సంఘాలు ఉండగా వీటిలో మొన్న ఆసరాను 79 లక్షల మందికి ఇస్తున్నామని చెప్పి అవికూడా సకాలంలో రుణాలు చెల్లించిన 75 మహిళలకు వేస్తున్నామని చెప్పి టోకరా వేశారని విమర్శించారు. 45 ఏండ్లకే పింఛన్ ఇస్తానని నమ్మబలికి తీరా సంవత్సరానికి రూ.15 వేలు చేయూత పథకం కింద ఇస్తూ ఏడేండ్లలో పింఛన్ ద్వారా మహిళలకు రూ.1.80 లక్షలు ఇవ్వకుండా వాగ్ధానం నమ్మినందుకు మోసగించారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి స్త్రీ నిధి, ఉన్నతి పథకాలను నిర్వీర్యం చేశారని, ఎన్‌టిఆర్ బేబీకిట్, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, దీపం, బాలింతలకిచ్చే రూ.5 వేలు నిలిపివేశారని, పెళ్ళి కానుక అంతులేకుండా పోయిందని, అత్యాచారాలకు, అక్రమ వ్యాపారాలకు, గంజాయికి కేరాఫ్ అడ్రస్‌గా ఏపిని మార్చిన ఘనతను సాధించుకున్నారని దుయ్యబట్టారు. అంగన్‌వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత మాట్లాడుతూ 1.14 కోట్ల మంది డ్వాక్రా మహిళలు ఉంటే నేడు 78 లక్షల మందికి ఆసరా వేశామని తమ సొంత పత్రికలో పెద్దఎత్తున హెడ్డింగులు పెట్టుకుని అక్కచెల్లమ్మలను ఆదుకుంటున్నట్లు గొప్పలు ప్రచారం చేసుకోవటం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు పరిపాలనతో పోలిస్తే జగన్‌రెడ్డి పాలన ఎంత దౌర్భాగ్యంగా ఉన్నదో, రాష్ట్ర ప్రజలు ఎన్ని విధాలుగా నష్టపోతూ ఇబ్బందులు పడుతున్నారో తెలిసిపోతుందన్నారు. కాగా సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గట్టిడి దుర్గాప్రసాద్, మేకా వెంకటేశ్వర్లు,

నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు-కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, ఎన్‌టిఆర్ జిల్లా అంగన్‌వాడీ డ్వాక్రా సాధికారిక సమితి ప్రధాన కార్యదర్శి గద్దె రాజ్యలక్ష్మి, షేక్ అన్వర్, తాళ్లూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మంగళగిరి జాతీయ తెలుగుదేశం పార్టీ

కార్యాలయంలో గురువారం ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట మండలంలోని బూదవాడ గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి ఎస్‌టి విభాగం నాయకుడు బుజ్జిబాబు నాయక్ తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎంఎల్‌సి తొండెపు దశరథ జనార్ధన్, రాష్ట్ర ఎస్‌టి సెల్ అధ్యక్షులు మూడవదారు నాయక్ బుజ్జిబాబునాయక్‌ను పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించారు.

# బిజెపితో పొత్తులు పెట్టుకున్న బానిస పార్టీలు వైఎస్సార్సీపీ, టిడిపి!

### -ఏలూరు కార్యకర్తల సమావేశంలో పిసిసి అధ్యక్షురాలు షర్మిల



**ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు తాకట్టు పెట్టి తమ స్వార్ధ ప్రయోజనాల కోసం బిజెపితో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు పొత్తులు పెట్టుకుని బానిసలుగా మారాయని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిళ విమర్శించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలకు ఓటు వేసినప్పటికీ అవి బిజెపి ఖాతాలో చేరతాయన్నారు. అందువల్ల రానున్న రోజుల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైన్యంలాగ మారి బిజెపి, వైసిపి, టిడిపి కుతంత్రాల గురించి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక హోదా, పోలవరం నిర్మాణం, రాజధాని ఏర్పాటు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. గురువారం ఏలూరులోని ఖండ్రికగూడెం సెంటర్‌లో గల సుఖీభవ కళ్యాణ మండపంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజనాల రామ్మోహనరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో షర్మిళ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిళ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి, టిడిపి పార్టీలు గెలుపొందినప్పటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాదన్నారు. ఏపికి ప్రత్యేక హోదా కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ఎన్నికల సమయంలో వైకాపాగాని, టిడిపిగాని ప్రత్యేక హోదా నినాదంతో గద్దెనెక్కి పదవి చేపట్టిన తర్వాత ఆ వాగ్ధానాన్ని విస్మరిస్తున్నాయని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడే సమయానికి ఏపి అప్పులు 1.80 లక్షల కోట్లు వుంటే చంద్రబాబు అధికారం చేపట్టిన తర్వాత మరో 1.80 లక్షల కోట్లు అప్పు చేయడంతో అది కాస్త 3.60 లక్షల కోట్లకు చేరిందన్నారు. తదనంతరం వైఎస్.జగన్మోహన రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ఈ నాలుగున్నర ఏళ్ళలో ఏకంగా 8 లక్షల కోట్లు అప్పు చేశారని దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అప్పులు 11.50 లక్షల కోట్లకు చేరిందన్నారు. అయితే ఇన్ని లక్షల కోట్లు అప్పు తీసుకువచ్చిన సిఎం వైఎస్.జగన్మోహనరెడ్డి పోలవరం ప్రాజెక్టు నిర్మాణంగాని, రాజధాని నిర్మాణంగాని పూర్తి చేయలేకపోయారని దుయ్యబట్టారు. తన తండ్రి వైఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతను గుర్తించి అప్పట్లో 10 వేల కోట్లతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టి 4,500 కోట్లతో పోలవరం ప్రాజెక్టుకు ఒక రూపు రేఖలు తీసుకువచ్చారన్నారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు 2018వ సంవత్సరంలోపు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తానని మాయమాటలు చెప్పి కేంద్రంతో సొమ్ములు ఇస్తే తామే ప్రాజెక్టు నిర్మించుకుంటామని పూర్తి చేయలేదని విమర్శించారు. తదనంతరం 2019వ సంవత్సరంలో అధికారం చేపట్టిన వైకాపా ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు రూ.55 వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసి 2021వ సంవత్సరానికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీలు గుప్పించి పోలవరం టిఎంసి స్థాయిని తగ్గించినప్పటికీ నేటికీ ప్రాజెక్టు పూర్తి చేయలేదని విమర్శించారు. బిజెపి పార్టీ రాష్ట్ర విభజన సమయంలో పోలవరం నిర్మాణానికి హామీ ఇచ్చి నేటి వరకు పూర్తి చేయలేదని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద ప్రాజెక్టుగా నిలవడంతో పాటు 20 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షల మందికి త్రాగునీరు అందుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే ఎంతో అభివృద్ధి చెందేదని అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 8 లక్షల కోట్లు అప్పులు తీసుకువచ్చినప్పటికీ అభివృద్ధి శూన్యమన్నారు. నేటికీ ఆంధ్రప్రదేశ్‌కు రాష్ట్ర రాజధాని నిర్మించలేదని విమర్శించారు. జగన్ పాలనలో మూడు రాజధానుల పేర్లు చెబుతూ అభివృద్ధిని కుంటుపడేలా చేస్తున్నారన్నారు. బిజెపి పార్టీ పోలవరం నిర్మాణం పూర్తి చేసి వుంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆ పార్టీకి రుణపడి వుండేవారని కాని కల్లబొల్లి మాటలు చెబుతూ బిజెపి ఏపిలో తన బానిస పార్టీలైన వైకాపా, టిడిపి, జనసేనలతో పొత్తులు పెట్టుకుంటుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన మోదీ ఏపిలో 10 లక్షల ఉద్యోగాలు సైతం ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. సమావేశంలో మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రులు జెడి.శీలం, సిడబ్ల్యుసి సభ్యులు పల్లంరాజు, రఘువీరారెడ్డి, కనుమూరి బాపిరాజు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లాం తాంతియ, ఏఐసిసి సభ్యురాలు అమర్ జహాబేగ్, రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు జెట్టి గురునాధరావు, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు సత్యేంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దాల ప్రసాద్, జిల్లా నాయకులు ముప్పిడి శ్రీనివాస్, ఆలపాటి నరసింహామూర్తి, ఆలపాటి వెంకట్, నల్లగట్ల అనిల్ బాబు,

**ఉండవల్లితో షర్మిల ప్రత్యేక భేటీ:** మాజీ పార్లమెంట్ సభ్యులు ఉండవల్లి అరుణ్ కుమార్‌ను పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మర్యాద పూర్వకంగా కలిశారు. కాకినాడ నుంచి ఏలూరు వెళ్తూ రాజమండ్రిలో ఉండవల్లి నివాసానికి చేరుకుని కొద్దిసేపు ప్రత్యేకంగా షర్మిల భేటీ అయ్యారు. భేటి ముగిసిన అనంతరం మాజీ కేంద్ర మంత్రులు ఎంఎం పల్లంరాజు, జెడి శీలం, మాజీ పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి , గిడుగు రుద్రరాజు తదితరులు వారితో ఉన్నారు. అనంతరం ఉండవల్లి స్పందిస్తూ ఇది వ్యక్తిగత కలయిక తప్ప రాజకీయంగా ఎలాంటి ప్రాధాన్యత లేదని, రాజకీయాల నుంచి రిటైర్డ్ అయ్యానని, వైఎస్ కుమార్తెగా తనను పలకరించడానికి షర్మిల వచ్చారని చెప్పారు. అయితే కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన వైఎస్ షర్మిలతో ఏపీలో కాంగ్రెస్‌కు బలం పెరుగుతుందని ఉండవల్లి అన్నారు. తాను తిరిగి రాజకీయాల్లోకి రావడం లేదన్నారు.

# టెలిమెట్రి, టెలికమాండ్ సిస్టం పనితీరుకు ఐఐఎస్‌టి కీలకం

### - పిఎస్ఎల్‌వి సి-58 ఎక్స్‌పో శాట్ లక్ష్యం సక్సెస్
### - ధ్రువ స్పేస్ స్టార్టర్ పనితీరు సూపర్ సక్సెస్

**శ్రీహరికోట (తడ), జనవరి 25 ప్రభాతవార్త** ఈ నెల 1న నూతన సంవత్సరం తొలి దినాన శ్రీహరికోట నుంచి ప్రయోగించిన పిఎస్ఎల్‌వి సి-58 రాకెట్‌లో పోయం పనితీరును ఇస్రో పరీక్షిస్తోంది. ఎక్స్‌పో శాట్ ఉపగ్రహంతో పాటు ఈ ప్రయోగంలో అంతరిక్షంలోనే ఒక కొత్త కక్ష్యను ఏర్పాటు చేసుకునే లక్ష్యం పోయంతో కలిగింది. ఈ నిర్దేశిత కక్ష్యలో 9 పేలోడ్లను అమర్చారు. ఇందులో ఐదర్ బేస్డ్ స్పేస్ స్టార్టప్ అయిన ధ్రువ స్పేస్ నుంచి లీప్ టీడీని కూడా అమర్చి ఉన్నారు. ఈ లీప్ టీడీ టెలిమెట్రి మరియు టెలి కమాండ్ సిస్టం విస్తరించడానికి ఐఐఎస్‌టి కీలకపాత్ర పోషించినట్లు ఇస్రో ప్రకటించింది. అంతరిక్ష స్టార్టప్‌లలో హైదరాబాద్‌కు చెందిన ధ్రువ స్పేస్ అగ్రగామిగా ఉంది. దేశంలోని చిన్న ఉపగ్రహ వ్యవస్థల అభివృద్ధిలో ధ్రువ స్పేస్‌కు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఇతర ఉప వ్యవస్థలతో పాటు టెలిమెట్రి, టెలికమాండ్ మాడ్యూల్‌తో సహా కీలక వ్యవస్థల సాంకేతిక ప్రదర్శన కోసం ధ్రువ స్పేస్ వారు లీప్ టీడీ పేలోడ్‌ను అభివృద్ధి చేసి మన పిఎస్ఎల్‌వి సి-58 రాకెట్ ద్వారా ప్రయోగించారు. సాధారణంగా విహెచ్ఎఫ్ యుహెచ్ఎఫ్‌తో పాటు ఎస్ బ్యాండ్‌లోనే విశ్వసనీయమైన గ్రౌండ్ స్టేషన్ ద్వారా టెలిమెట్రి, టెలికమాండ్ కోసం సూక్ష్మ ఉపగ్రహాలు, పేలోడ్లకు ట్రాకింగ్ అవసరమై ఉంది. ఈ ప్రయోజనం కోసమే ఐఐఎస్‌టి ఒక గ్రౌండ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసింది. విద్యార్థులు, సిబ్బందిచే దీన్ని పూర్తిగా అభివృద్ధి చేశారు. ఇస్రో కేంద్రాల నుంచి ప్రతిభావంతులైన ప్రొఫెసర్లు, నిపుణుల మార్గనిర్దేశంలో దీన్ని రూపొందించారు. ఇందుకు సంబంధించి ఐఐఎస్‌టి నుంచి నాలుగు లియో మిషన్లు, ఇన్‌స్పైర్ శాట్1 ఉపగ్రహం, పోయం పేలోడ్లు అయిన పైలెట్, యారిస్1, యారిస్2లను అభివృద్ధి చేశారు. వీటిని మన రాకెట్ల ద్వారానే ప్రయోగించి ఉన్నారు. ఈ విద్యార్థుల సృష్టితో రూపొందించిన ఈ సూక్ష్మ ఉపగ్రహాలు, అందులోని ఉపకరణాలను టెలిమెట్రి, టెలికమాండ్ కోసం భూమి నుంచి కమ్యూనికేషన్‌తో అనుసంధానం కలిగి ఉంటుంది. దీనికి సంబంధించి పిఎస్ఎల్‌వి సి-53తో పాటు పిఎస్ఎల్‌వి సి-58 రాకెట్లలో



అంతరిక్షంలో ఐఐఎస్‌టి

పోయం సి[illegible] రూపొందిస్తే ఐఐఎస్‌టి గ్రౌండ్ సపోర్ట్ అందించింది. పోయం ప్లాట్‌ఫారంలోని లీప్ టీడీ పేలోడ్ సుమారు 94 నిమిషాల కక్ష్య వ్యవధితో భూమికి 350 కిలోమీటర్ల తక్కువ కక్ష్యలో ఉండటం వల్ల టెలిమెట్రి, టెలికమాండ్ ఉపగ్రహాన్ని విశ్వసనీయంగా ట్రాక్ చేసే అవకాశం ఏర్పడింది. ధ్రువ స్పేస్ నుంచి 8 మంది సభ్యుల బృందం ఐఐఎస్‌టిలో ఉన్నట్లుగా ఇస్రో ప్రకటించింది. ఇటువంటి ప్రయోగాలు మరిన్ని జరుపుకొని సహాయకారులుగా ఉంటాయి.

# అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలి

### అప్పడే జనం చెంతకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు
### దిశా కమిటీ చైర్మన్ ఎంపి మాలోత్ కవిత, కో చైర్మన్ నామా నాగేశ్వరరావు




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి మాలోత్ కవిత, వేదికపై దిశా కమిటీ కోచైర్మన్, ఎంపి నామా నాగేశ్వరరావు తదితరులు

**కొత్తగూడెం, జనవరి 25, ప్రభాతవార్త:** ప్రజాప్రతినిధులు, అధికారులు ఒక టీమ్‌గా పనిచేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని మహబూబాబాద్ ఎంపీ, దిశా కమిటీ చైర్మన్ మాలోత్ కవిత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటీ కో చైర్మన్ నామా నాగేశ్వరరావులు అన్నారు. గురువారం ఐడీవోసీ సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రియాంక ఆల అధ్యక్షతన జరిగిన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై దిశ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీలు మాట్లాడుతూ... ఇల్లెందులో రైల్వే స్టేషన్ ఏర్పాటుపై 26.11.2022న నిర్వహించిన దిశ కమిటీ సమావేశంలో చర్చించామని, ప్రగతి తెలియ జేయాలని రైల్వే అధికారులను ఆదేశించారు. రైల్వే స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజే యాలని ఎంపీలు తెలిపారు. కొత్తగూడెం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్లు రద్దు చేయడంపై కమిటీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు రైల్వే అధికారులు సమాధానం ఇవ్వాలని చెప్పగా మార్చి నెలాఖరు వరకు అన్ని రైళ్లు పునరుద్దరణకు చర్యలు చేపట్టాలని రైల్వేశాఖ అధికారులను ఆదేశించారు. భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసూతి వైద్యుల నియామకానికి, ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో సదరం క్యాంపులు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కరోనా సమయంలో వైద్యులు ప్రాణాలను తెగించి ఒక టీమ్‌గా ప్రజలకు వైద్య సేవలు అందించాలని అభినందించారు. కమిటీ సభ్యుల సలహాలు, సూచనలు పాజిటీవ్‌గా తీసుకొని ముందుకు పోవాలని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంలో మంజూరు చేసిన పనులు, చేపట్టిన పనులు, చేపట్టాల్సిన పనులపై సమగ్ర నివేదికలు అందజేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. తాలిపేరు ప్రాజెక్టుకు మూడు గేట్లు ఏర్పాటు చేయాలని, రానున్న సీజన్ నాటికి పంట కాలువలు పూడికతీత పనులు చేపట్టి సమృద్ధిగా పంటలకు నీరు అందించాలని వారు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ... అటవీ అనుమతులు జాప్యం వల్ల గిరి వికాసం బోర్లు వేయడంలో ఆలస్యం జరిగిందన్నారు.

# తెలంగాణకు 22, ఎపికి 9 పతకాలు

### 1,132 మంది పోలీసులకు మెడల్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 25:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోం శాఖ పోలీస్, ఫైర్ సర్వీస్, హోంగార్డ్, సివిల్ డిఫెన్స్ అధికారులకు వివిధ పోలీస్ పతకాలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా 1132 మందికి గ్యాలంట్రీ/సర్వీసు పతకాలు (అవార్డులు) అందజేయనుంది. ఈ మేరకు గురువారం అవార్డుల జాబితాను విడుదల చేసింది. ఇందులో 275 మందికి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ, 102 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 753 మందికి పోలీస్ విశిష్ట సేవా(మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) పతకాలను ప్రకటించింది. ఇందులో తెలంగాణ నుంచి 20 మందికి, ఏపీ నుంచి 9 మందికి అవార్డులు లభించాయి. గ్యాలంట్రీ పతకాలు దక్కించుకున్న 277 మందిలో అత్యధికంగా జమ్మూ కశ్మీర్ నుంచి 72 మంది పోలీసులు, చత్తీస్‌గఢ్ నుంచి 26, జార్కండ్ నుంచి 23, మహారాష్ట్ర నుంచి 18 మంది ఉన్నారు. సిఆర్పీఎఫ్ నుంచి 65, సశస్త్ర సీమాబల్ నుంచి 21 మంది ఈ పతకాలు అందుకోనున్నారు. లెఫ్ట్ వింగ్ తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్న 119 మంది, జమ్మూకశ్మీర్‌లో పనిచేస్తున్న 133 మందికి ఈ మెడల్స్ దక్కాయి. ఈ పురస్కారాల్లో తెలంగాణ నుంచి 20, ఆంధ్రప్రదేశ్ నుంచి 9 మందికి పతకాలు దక్కాయి. ఏపీలో 9 మందికి పోలీస్ విశిష్ట సేవా పతకాలు ఇవ్వనున్నారు. తెలంగాణ నుంచి ఆరుగురు మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 12 మంది పోలీసు విశిష్ట సేవాలు పతకాలు అందుకోనున్నారు. ఇద్దరు కరెక్షనల్ సర్వీసెస్ మెడల్స్ అందుకోనున్నారు. తెలంగాణ అదనపు డిజీపీలు సౌమ్యా మిశ్రా, దేవేంద్ర సింగ్ చౌహాన్‌కు రాష్ట్రపతి వశిష్ట సేవా పతకాలు దక్కాయి. ఈ పతకాలకు సంబంధించిన ఇప్పటికే ఆయా శాఖలకు రాష్ట్రపతి ఆఫీసు నుంచి సర్టిఫికేట్లు వచ్చాయి. వాటిని గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయా విభాగాధిపతులు అందించనున్నారు. తర్వాత డిజిపి ఆఫీసుకు వచ్చే మెడల్స్‌ను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకోనున్నారు. స్వాతంత్ర, గణతంత్ర దినోత్స వాలను పురస్కరించుకుని కేంద్ర హోం శాఖ ప్రకటిస్తుంది.

# అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను కాపాడండి

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు నిర్మాణం కోసం అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములు ఇవ్వాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకి వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. గురువారం సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన విద్యార్థులు హైకోర్టు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీకి చెందిన 100 ఎకరాల భూమిని కేటాయిస్తూ జీవో ఎంఎస్ నంబర్ 55ను జారీ చేసిందని విద్యార్థులు తెలిపారు. ప్రభుత్వానికి హైకోర్టు నిర్మాణం కోసం భూమి కావాలంటే ఇతర ప్రాంతాల నుంచి తీసుకోవాలని.. యూనివర్సిటీకి కేటాయించిన భూములను హైకోర్టు నిర్మాణం కోసం ఇవ్వకుండా .. ఇప్పటికే ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహ రించుకునేలాగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసురావాలని విద్యార్థులు కోరారు. వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఉన్న భారతదేశంలో వ్యవసాయ యూని వర్సిటీకి ఇచ్చిన భూములను తిరిగి ప్రభుత్వ అవసరాల కోసమంటూ తీసుకోవడం దారుణ మన్నారు. విద్యార్థులు వ్యవసాయ యూని వర్సిటీలో పరిశోధనలు చేయడానికి ఎకరాలకొద్ది భూములు అవసరం ఉంటాయన్నారు. వ్యవ సాయ, ఉద్యానవన యూనివర్సిటీ నుంచి హై కోర్టు కేటాయించిన 100 ఎకరాల ఉత్తర్వులను వెంటనే వెనక్కిత తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని యూనివర్సిటీ విద్యార్థులు కూనంనేని కోరారు. అందుకు సీపీఐ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు యూనివర్సిటీ విద్యార్థులు తెలిపారు. తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానన్నారు.

# సీనియర్ ఐపిఎస్ అధికారి డిఎస్ చౌహాన్‌కు రెండు అవార్డులు

### ఇండియన్ పోలీసు మెడల్‌తోపాటు బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** సీనియర్ పోలీసు అధికారి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్‌కు ఒకేరోజు రెండు అత్యుత్తమ అవార్డులు లభించాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం కేంద్ర ప్రకటించే ఇండియన్ పోలీసు మెడల్‌కు డిఎస్ చౌహాన్ ఎంపిక అయ్యారు. దీంతో పాటు బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టిసెస్ అవార్డు(2024) కూడా ఆయనకు లభించింది. రాచకొండ పోలీసు కమిషనర్‌గా 2023 శాసనసభ ఎన్నికలు సజావుగా సమర్ధవంతంగా నిర్వహించి నందుకుగానూ ఎన్నికల సంఘం ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డును గురువారం జెఎన్‌టియులో జరిగిన ఓటర్స్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ చేతుల మీదుగా బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాకిస్టెట్ అవార్డును డిఎస్ చౌహాన్ అందుకున్నారు. ఒకే రోజు రెండు అవార్డులు రావడం పట్ల పౌరసరఫరాల శాఖ ఉద్యోగులు, సిబ్బంది ఆయను అభినందనలు తెలిపారు.

సమిష్టి కృషి వల్లే ఇది సాధ్యం అయిందని డిఎస్ చౌహాన్ అన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిదిలో 2023 శాసనసభ ఎన్నికలు సజావుగా సాగడానికి సహకరించిన ప్రతి ఒక్క పోలీసు సిబ్బందికి దన్యవాదాలు తెలిపారు.

# మహిళా డ్రైవర్లకు శిక్షణ


అమృత

**అమ్మాయిలకు వాహనాలు నడపడం రాదు..రోడ్డు మీదకి వస్తే ప్రమాదం ఖాయం.. ఈ కామెంట్లు ఎన్నిసార్లు వినింటాం? వాళ్లకు సరిగా నేర్పేవారే లేరు. ఎలాగోలా నేర్చుకున్నా ఇలాంటి మాటలు.. ఈ తీరునే మార్చాలనుకున్నారు వీళ్లు. ఈ నిర్ణయం ఎంతోమంది మహిళలకి ఉపాధినీ చూపిస్తోంది.**


ఓ రోజు రోడ్డు మీద వెళ్తున్న అమృతని ఓ సంఘటన ఆకర్షించింది భర్త.. భార్యకి బండి నేర్పుతున్నాడు. నేర్పేది తక్కువ, రావడం లేదంటూ కోప్పడటం ఎక్కువ. భయంతో మరింత బిగుసుకుపోతోందామె. అది ఈ ముంబయి అమ్మాయిని ఆలోచనలో పడేసింది. అబ్బాయిలతో పోటీపడి ఆడటం.. అన్నయ్య ప్రభావం వల్ల వాహనాలంటే పిచ్చి ఏర్పడింది. తన సాయంతోనే నేర్చుకున్నా. సాహసయాత్రలూ చేస్తుంటా. సినిమాలు, సీరియళ్లకు 'బైకర్ యాక్షన్ ఆర్టిస్ట్'గానూ చేశా. బీఎస్‌సి పూర్తయ్యాక ఏదైనా సొంతంగా చేయాలనుకున్నా. ఈ సంఘటనతో డ్రైవింగ్ స్కూలు ఆలోచన వచ్చింది. బండ్లు, ముఖ్యంగా ఆడవాళ్లకు ప్రత్యేకంగా నేర్పించేవే లేవు. అందుకే ఆసక్తి ఉన్నా కొందరు భద్రత దృష్ట్యా వెనకడుగేయడం చూశా.

21 ఏళ్ల వయసులో 2018లో 'విమెన్ ఆన్ వీల్స్' ప్రారంభించా. నేర్పేదీ ఆడవాళ్లే' అనే అమృత ఎన్నో సవాళ్లు ఎదుర్కొంది. 'అమ్మాయి నేర్పడం సురక్షితం కాదనేవారు. తట్టుకొని నిరూపించుకున్నా. ఇంతలో కొవిడ్. నా దగ్గర నేర్చుకున్నవారే చాలా మంది ఇన్‌స్ట్రక్టర్లుగా చేరారు. ఒక్కసారిగా ఉపాధి పోయింది. చేతిలో డబ్బు లేదు. కొన్ని బండ్లు వృథాగా పడి ఉన్నాయి. అప్పుడు కొందరు వృద్ధులు కావాల్సినవి తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడటం చూశా. కొన్ని సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొని 2021లో 'వావ్ డెలివరీస్' ప్రారంభించా. మా దగ్గర నేర్చుకుని ఆసక్తి ఉన్నవారికి దీనిలో అవకాశమిస్తున్నా. మూడేళ్లలో పెద్దగా ఫిర్యాదులేం లేకుండా సాగుతున్నాం సరిగా నడపలేరన్న పేరును చెరిపేస్తూ.. సకాలంలో అందిస్తున్నారన్న గుర్తింపు తెచ్చుకోవడం ఆనందంగా ఉంది' అంటోన్న అమృత వేలమందికి నేర్పింది. 'షీ కెన్ రైడ్' పేరుతో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. 2022లో 'ఇన్‌స్పైరింగ్ ఉమన్' సహా పలు పురస్కారాలు అందుకున్న తను మోటివేషనల్ స్పీకర్ కూడా. ఈ సేవలను దేశవ్యాప్తం చేయాలన్నది ఆమె కల అట!

**బైకర్‌గా** బండి మీద దూసుకెళ్లడం తనకు సాధారణ విషయమే! కానీ చాలామంది అమ్మాయిలకు రాదని గ్రహించారు జయభారతి. నేర్చుకోవాలనుండీ వీలు లేనివారికి సాయం చేయాలనుకున్నారీ హైదరాబాదీ. 'బైకు మీద దేశవిదేశీలు ప్రయాణించా. ఓసారి వియత్నాం వెళ్లినప్పుడు ఇద్దరు మహిళాలు బైక్ ట్యాక్సీ డ్రైవర్లను చూశా. మన దగ్గర నలభయ్యేళ్ల మహిళలు ఇలాంటి వృత్తులను చేయడం ఊహిస్తామా? ఇక్కడా అలా ఉంటే బాగుంటుంది అనిపించింది. అందుకే 2019లో 'మోవో' (మూవింగ్ విమెన్) ప్రారంభించా. వాహనాలు మావే. ఉచితంగా నేర్పిస్తాం. అయితే లైసెన్స్ తీసుకోవాలి. ఇన్‌స్ట్రక్టర్లను నియమించుకొని ఏడాదిలోనే 1200 మందికి నేర్పా. ఇంతలో కొవిడ్ రావడంతో శిక్షణ ఆపాల్సొచ్చింది. లాక్‌డౌన్ సడలించాక అమ్మాయిలు వాహనాలు నడపడంపై ప్రచారం కల్పించాలనుకున్నా. దేశంలోని పలు ప్రాంతాలను కలుపుతూ 40 రోజుల్లో 11000 కి.మీ. రైడ్ ప్లాన్ చేశా. ఆ విశేషాలన్నీ సోషల్ మీడియాలో పంచుకుని చాలామందికి చేరువయ్యాం. కొన్ని సంస్థలూ వాహనాలిచ్చాయి. ఈసారి నేర్పడమే కాదు. తమ కాళ్లపై తాము నిలవాలనుకునే మహిళలకు ఉపాధిని చూపించాలని 'మోవో ఫ్లీట్' ప్రారంభించా. బ్లూడార్ట్. ఈటివో మోటార్స్ వంటి సంస్థలతో ఒప్పందాలు చేసుకొన్నాం. పరిశోధన చేసి, అంతా బాగున్నాకే సంస్థను సిఫారసు చేస్తాం. అలా 200 మందికి పైగా ఉపాధి చూపించాం. ప్రస్తుతం కూకట్‌పల్లి


జయభారతి.

మహిళా శిశువికాస కేంద్రం ప్రాంగణంలో శిక్షణిస్తున్నాం. క్యాంపులూ నిర్వహిస్తుంటాం. ఎలక్ట్రిక్ ఆటోలు నడపడమూ నేర్పుతున్నాం. ఇప్పటివరకూ 3 వేల మందికిపైగా మెలకువలు అందించాం. హైదరాబాద్ బిట్స్‌లో పనిచేసే పారిశుధ్య కార్మికులు, చిరు ఉద్యోగులతోపాటు, ఢిల్లీలోని ఓ యూనివర్సిటీలోనూ నేర్పాం. చార్మినార్‌లో మావద్ద శిక్షణ తీసుకున్న కొందరు మహిళలు ఎలక్ట్రిక్ ఆటోలను నడుపుతున్నారు. ఇన్‌స్ట్రక్టర్లూ అయ్యారు. 2030కల్లా పది లక్షల మంది మహిళలను డ్రైవర్లుగా చూడాలన్నది కోరిక అంటారీమె. ❑



# జెండా రంగుల పుట్టు

**పొరుగు రుచి:** తమ పార్టీ జెండా రంగుకు జతయ్యేలా దుస్తులను ధరించే కార్యకర్తలను చూసుంటారు. కానీ కేరళలో జెండాకు జతయ్యే రంగులున్న 'పొలిటికల్ పుట్టు'ను ఎంతో ఇష్టంగా తింటున్నారు. పుట్టు తెలుసుగానీ కొత్తగా ఈ పొలిటికల్ పుట్టేంటని అనుకుంటున్నారు కదూ.. తిరువనంతపురంలోని హోటల్ యజ మాని జుల్ఫికర్ రంగురంగుల పుట్టును ప్రత్యేకంగా అందిస్తున్నాడు. మిగతా వారికంటే భిన్నంగా పుట్టును అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టాడు. క్యారెట్, బీట్‌రూట్, బీన్స్, రాగి, మొక్కజొన్నల సహజ సిద్ధమైన రంగులనే పుట్టుకు ఉపయో గిస్తాడు. భార్య సహకారంతో ఆరు రకాల పుట్టులనురుచికరంగా వండి వడ్డిస్తున్నాడు. రేటు కూడా ఇరవై నుంచి నలభై రూపాయలే. ❑

**మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పనివేళల్లో మార్పులు.. కారణాలు ఏమైనా కావొచ్చు. బరువు పెరగడం పెద్ద సమస్యగా మారిపోయింది. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ దీని బారిన పడుతున్నారు. బరువు తగ్గాలనుకునే చాలామంది ఆడవాళ్లు చేసేపని నోరు కట్టేసుకోవడమే! బదులుగా ఈ త్రియాక కటి ఆసనం వేయండి. సులువుగా తగ్గొచ్చు.**

# బరువు తగ్గించే ఆసనాలు



**ఎలా చేయాలి?** ముందుగా నిలబడి రెండు కాళ్లను కాస్త వెడల్పు చేసి ఉంచాలి. నిటారుగా నిలబడినప్పుడు కాళ్లు భుజాలకి సమాంతరంగా కాకుండా, కాస్త దూరంగా ఉండేలా చూసుకోవాలి. ఇప్పుడు ఎడమచేతిని ఎడమవైపను నడుముపై ఉంచి, కుడిచేతిని ముందుకు చాపాలి. నెమ్మదిగా శ్వాస వదులుతూ ఫొటోలో చూపిన విధంగా ఎడమవైపునలకు తిరగేలా చూసుకోవాలి. ఈ ప్రక్రియలో నడుము, శరీరమంతా ఎడమ వైపునకు తిరగాలి. ఎడమ మోకాలిని ముందుకు నెడుతూ.. కుడి కాలిని వెనక ఆధారంగా చేసుకోవాలి. ఈ భంగిమలో వీలైనంతసేపు ఉండాలి. తర్వాత నెమ్మదిగా శ్వాస తీసుకుంటూ యథాస్థితికి రావాలి. అదే పద్ధతిలో కుడివైపునకీ ప్రయత్నించాలి. ఇలా రోజుకి 20 సార్లు చేయాలి. అలవాటయ్యాక సంఖ్య పెంచుకుంటూ వెళ్లిచ్చు.

**ఉపయోగాలు ...** నడుము, పొట్ట, తొడలు, చేతుల దగ్గర పేరుకున్న కొవ్వు కరుగుతుంది. కావాల్సిన దానికంటే అధికంగా బరువు ఉన్నవాళ్లు ఈ ఆసనంతో వేగంగా తగ్గుతారు.

**జాగ్రత్తలు ..** ఆసనంతోపాటు కొన్ని ఆహార నియమాలు పాటించాలి. రోజుకి రెండుసార్లు భోజనం తినాలి. అదీ ఉదయం 10 గంటలలోపు, రాత్రి భోజనం 7గం.లోపు ముగించాలి. మధ్యాహ్నం కూరగాయలతో చేసిన సూప్, పల్చటి మజ్జిగ తీసుకోవాలి. శరీరం డీహైడ్రేషన్‌కి గురి కాకుండా బార్లీ, మంచి నీటిని తీసుకుంటూ ఉండాలి. నియమాలు పాటిస్తూ ఈ ఆసనం వేస్తే తప్పక బరువు తగ్గుతారు అనారోగ్య సమస్యలూ దరిచేరవు. ❑

## సురక్షితమైన వాటర్‌బాటిల్

భిన్న రంగులు, ఆకారాల్లో దొరుకుతాయి. మోయడమూ తేలిక అని ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లను వాడుతుంటాం. వేడి చేస్తేనే ప్రమాదం అనుకుంటున్నాం కానీ.. సాధారణంగా వాడినా ప్లాస్టిక్ రేణువులు పొట్టలోకి చేరుతున్నాయంటున్నాయి అధ్యయనాలు. కాబట్టి.. ప్రత్యామ్నాయాలన



**కాపర్..** ఆరోగ్యానికి మంచిదని చాలామంది వీటిని ఎంచుకుంటున్నారు. దీనిలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేగరా గుణాలు రోగనిరోధ కతను పెంచడంలో సాయపడతాయి. కాపర్ సీసాలో ఉంచిన నీళ్లు జీర్ణవ్యవస్థ సవ్యంగాసాగేలానూ చూస్తాయి. అయితే దీనిలో ఎసిడిక్ గుణాలున్నవి పోయకూడదు. అనారోగ్యాలు కొని తెచ్చుకున్నట్లు అవుతుంది.

**స్టీల్..** నాన్ రియాక్టివ్ దీంతో హాని కలిగించేవా ఏవీ పొట్టలోకి చేరవు. వేడివి, ఎసిడిక్ పానీయాలు వేటిని పోసినా ఏమీకాదు. ఎక్కువ కాలం మన్నుతాయి కూడా, కాకపోతే శుభ్రత విషయంలోనే కాస్త జాగ్రత్త వహించాలి. ఇంకా.. స్టీల్ కదా అని ఏది పడితే అది తీసుకోవద్దు.. ఫుడ్ గ్రేడ్‌వే ఎంచుకోవాలి.

**గ్లాస్..** నీటిని తాజాగా ఉంచుతాయి. చర్య, ప్రతిచర్యలకు ఆస్కారమే ఉండదు. కొంతవరకూ వేడినీ తట్టుకుంటాయి. శుభ్రత ఎక్కడికైనా తీసుకెళ్లేప్పుడే కాస్త జాగ్రత్తగా ఉండాలి. నిజానికి వాటిని సురక్షితంగా ఉంచేలా బ్యాగులూ, ఇతర అమరికలూ దొరుకుతున్నాయి. వాటిని ప్రయత్నిస్తే సరి. ❑

# ఒత్తైన కురులకు ఉల్లి నూనె !

**వాతావరణ మార్పులు, కాలుష్యం, తీసుకునే ఆహారం, తెలియకుండానే చేసే కొన్ని పొరపాట్ల కారణంగా జుట్టు రాలిపోవడం, పొడిబారిపోవడం, నెరిసిపోవడం, చుండ్రు, ఇలా పలు రకాల సమస్యలు తలెత్తుతుంటాయి. ఫలితంగా జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది. ఈ క్రమంలో కొంతమంది బయటి ఉత్పత్తుల కంటే సహజ చిట్కాలకే అధిక ప్రాధాన్యమిస్తుంటారు. ఉల్లిపాయ నూనె కూడా ఇదే కోవలోకి వస్తుంది. జుట్టుకు ఎన్నో ప్రయోజనాలను అందించే ఈ నూనెను తయారుచేసుకోవడం కూడా ఎంతో సులువు.**

**ఇలా తయారుచేసుకోవచ్చు....**

**కావాల్సినవి :** ఎర్ర ఉల్లిపాయలు–2 , కొబ్బరినూనె–కప్పు, నువ్వుల నూనె–కప్పు, **తయారీ ..** ముందుగా ఉల్లిపాయలపై పొట్టు తొలగించి పెద్ద పెద్ద ముక్కలు చేసుకోవాలి. వీటిని మిక్సీ జార్‌లో వేసి పేస్ట్‌లా మిక్సీ పట్టుకోవాలి. ఈ క్రమంలో కావాలంటే కొద్ది కొబ్బరి నూనెను వేసుకోవచ్చు.

- ఇప్పుడు స్టౌ మీద ప్యాన్ పెట్టి.. అందులో ఈ ఉల్లిపాయ పేస్ట్, మిగతా కొబ్బరి నూనె, నువ్వుల నూనె వేసి బాగా కలుపుకోవాలి.
- పెద్ద మంట పైన పెట్టి ఒక పొంగు వచ్చాక.. సిమ్ చేసి ఓ అరగంట పాటు మరిగించుకోవాలి. తద్వారా ఉల్లిపాయలోని సుగుణాలన్నీ నూనెలోకి చేరతాయి.
- ఆపై ఒక శుభ్రమైన క్లాత్ సహాయంతో ఈ నూనెను వడకట్టుకోవాలి. దీన్ని గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకుంటే ఆరు నెలల పాటు ఉపయోగించుకోవచ్చు.



**కుదుళ్లు దృఢంగా జుట్టు ఒత్తుగా...**


- ఉల్లిపాయ నూనెను కుదుళ్లపై వేసి మునివేళ్లతో గుండ్రంగా తిప్పుతూ మర్దన చేసుకోవాలి. తద్వారా కుదుళ్లలో రక్తప్రసరణ మెరుగవుతుంది. నూనెలోని పోషకాలూ కుదుళ్లలోకి ఇంకుతాయి. ఫలితంగా కుదుళ్లు దృఢమై జుట్టు రాలే సమస్య తగ్గు ముఖం పడుతుంది. ఉల్లిపాయలో అధికంగా ఉండే సల్ఫర్ జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది.
- కుదుళ్లు పొడిబారిపోవడం, అక్కడి చర్మం ప్యాచుల్లాగా రాలిపోవడం, చుండ్రు.. వంటి సమస్యల నుంచి విముక్తి పొందాలంటే ఉల్లిపాయ నూనె ఉపయోగించాల్సిందే. ఈ నూనెలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు ఇలాంటి కుదుళ్ల సమస్యల్ని తగ్గించి జుట్టుఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి.
- చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోవడం ఇప్పుడు చాలామందిలో కామనైపోయింది. అయితే ఉల్లిపాయ నూనె వాడిగే ఈ సమస్య తగ్గుతుందంటున్నారు నిపుణులు. ఈ నూనెలోని విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లే దీనికి కారణమంటున్నారు.
- ఉల్లిపాయ నూనె క్యారియర్ ఆయిల్‌లా ఉపయోగపడుతుంది. అంటే ఏదైనా అత్యవసర నూనె వాడాలనుకున్నప్పుడు దాన్ని ఈ నూనెలో చేర్చుకొని ఉపయోగిస్తే.. రెండు నూనెల్లో ఉన్న సుగుణాలు కుదుళ్లకు, జుట్టుకు సంపూర్ణంగా అందుతాయి.
- ఉల్లిపాయ నూనె జుట్టుకు కండిషనర్‌లా కూడా ఉపయోగపడుతుంది. రోజూ ఈ నూనెతో మర్దన చేసుకుంటే కేశాలు పొడిబారిపోవడం, నిర్జీవమైపోవడం, గడ్డిలా మారిపోవడం.. వంటి సమస్యలకు చెక్ పెట్టచ్చు.
- పేల సమస్య ఉన్న వారికీ ఈ నూనె మేలు చేస్తుందంటున్నారు సౌందర్య నిపుణులు. అలాగే కుదుళ్లలో వచ్చేచ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లనూ ఈ నూనెతో తగ్గించుకోవచ్చుట.
- ఉదయాన్నే తలస్నానం చేయాలనుకున్న వారు రాత్రి పడుకునే ముందు ఈ నూనెను కుదుళ్లు. జుట్టుకు పట్టించి రాత్రంతా అలాగే ఉంచుకోవాలి. ఉదయాన్నే గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. ❑

## చెలి చిట్కా

గాజు సీసాలు మురికిపట్టి ఉంటే అందులో బంగాళదుంపలని ఉడికించిన నీటిని వేసి కడిగితే మెరిసిపోతాయి. ❑

# ఆవాకుతో ఆరోగ్యం

తాలింపులో వేసే అర చెంచా ఆవాలు కూర, చారుల రుచిని అమాంతం పెంచేస్తాయి. ఆవాల పొడి వేయడం వల్లే ఊరగాయ పచ్చళ్లు గొప్పగా ఘుమాయిస్తాయి. ఇలా మన ప్రాంతాల్లో ఆఆనలు ఎక్కువగానే ఉపయోగిస్తాం. కానీ ఆవాకు తినే అలవాటు పెద్దగా లేదు. నిజపానికి ఇది చాలా మంచిదంటున్నారు ఆహార నిపుణులు, పాలకూర, మెంతికూరల్లా ఆవాకు కూడా శ్రేష్ఠమైందని, వీలైనప్పుడల్లా ఏదో ఒక రూపంలో తినేందుకు ప్రయత్నించమని చెబుతున్నారు. ఆవాకును కంది, పెసర, శనగ పప్పులతో కలిపి వండొచ్చు. దీన్ని ఆలివ్ నూనెలో వేయించి.. కారం, ఉప్పు, వెల్లుల్లి, నిమ్మరసం వేస్తే సైడ్ డిస్ అయిపోతుంది. సలాడ్ రూపంలో అయి పిల్లలూ పెద్దలూ అందరికీ నచ్చేస్తుంది. ఉడికించి, ఉప్పు, నిమ్మరసంకలిపి తాగితే రుచికి రుచి, బలానికి బలం దీంతో చేసే బజ్జీలు పాలకూర పకోడీల్లానే ఘుమాయిస్తాయి. ఆవాకులో ఎ,బి1, బి3, బి6, సి,ఇ,కె విటమిన్లు, ప్రొటీన్లు, కాపర్.ఇలా శరీరానికి అవసరమైనవెన్నో ఉన్నాయి. రోగనిరోధక శక్తి పెరరుగుతుంది. వ్యాధులను తరిమికొట్టే యాటీఆక్సిడెంట్స్ ఆవాకులో విస్తారంగా ఉన్నాయి. ఇది టైప్–2 డయాబెటిస్, గుండెజబ్బులను నిరోధిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. ఒత్తిడి, ఆందోళనల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. రక్తం గడ్డకుండా చేస్తుంది. ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతుంది. కంటిచూపును మరుగుపరుస్తుంది. ఆవాకు మతిమరపును కూడా తగ్గిస్తుందని ఇటీవలి పరిశోధనల్లో తేలింది. ఇన్ని లాభాలున్న ఈ ఆకును మనమూ తిందామా! ❑



# అల్యూమినియం ఫాయిల్‌తో ఉపయోగాలు


సిల్వర్ రోల్ లేదా పేపర్‌ని ఆహారాన్ని ప్యాక్ చేయడానికి మాత్రమే వినియోగిస్తున్నారా? దీంతో చాలా ప్రయోజనాలున్నాయి. అవేంటో తెలుసుకుందామా?



- కిచెన్‌లో కత్తెరలు, చాకులు కొంతకాలానికి అవి పదును కోల్పోతాయి. తిరిగి పదునెక్కాలంటేన ఈ సిల్వర్ కాగితాలని పొరలుగా ఉంచి.. వాటిని కత్తిరించడం లేదా కోస్తే సరి.
- వంటగట్టు బాగా జిడ్డుగా ఉందా? అల్యూమినియం ఫాయిల్‌ను ఉండలా చుట్టి జిడ్డుగా ఉన్న చోట రుద్దితే సరి.
- వైపై యాంటీనా నుంచి సిగ్నల్ అందక ఇబ్బంది పడుతున్నారా? అయితే అల్యూమినియం పేపరును యాంటీనా దగ్గర ఉంచితే వైర్‌లెస్ సిగ్నల్స్ మెరుగుపడతాయి. పనికి అంతరాయం ఏర్పడదు.
- వంటగదిలొ వంట యుపుటప్పుడె నూనె మరకలు పడి జిడ్డు పట్టేస్తుంటాయి. స్టౌ వెనక భాగంలో, పై సీలింగుకు కూడా దీనిని అంటించాలి. ఇది జిడ్డును గ్రహించడంలో సాయపడుతుంది. కొన్ని రోజుల తర్వాత మార్చుకుంటే సరి గోడలు పాడవకుండా ఉంటాయి.
- గార్డెన్‌లో ఎలుకల బెడద ఎక్కువగా ఉంటే అల్యూమినియం కవరును ముక్కలుగా కత్తిరించి, కుండీలోని మట్టిలో చుట్టూ పెట్టాలి. ఇలా చేస్తే ఎలుకలు, కీటకాలు మొక్కల దరికి చేరవు.
- వెండి వస్తువులను శుభ్రం చేయడానికి ఒక గిన్నెలో నీటిని వేసి అందులోనే చెంచా ఉప్పువేసి అల్యూమినియం కవర్‌ను కప్పి నీటిని మరగనివ్వాలి. తర్వాత ఆ నీటిలో వెండి పాత్రలను ఐదునిమిషాలు నాననిచ్చి మెత్తని స్క్రబ్బర్‌తో తుడిస్తే సరి. మెరుస్తాయి. ❑



# అరిషడ్వర్గాలు..



కామ, క్రోధ, లోభ, మద్య, మోహ, మాత్సర్యం ఈ ఆరు మనిషికి అసలైన శత్రువులు. ఈ అరిషడ్వర్గాలు మనిషిని ఎదగనీయకుండా అడ్డుపడుతూ ఉంటాయి. ఒక్కసారి ప్రశాంతంగా ఆలోచిస్తే మన ఇతరులతో పెంచుకుంటున్న వైరానికి, వ్యతిరేకతలకు కారణం మనమే అనిపిస్తుంది. మనలో ఏదో లోపం లేనిదే ఎవరితోనూ మనకు వైరుధ్యం ఏర్పడదు. కామ, క్రోధ, లోభ, మోహాల్ని వదలినవారే ఆత్మను తలుసుకోగలరు. ఆత్మజ్ఞానం లేనివారు నరకబాధలను అనుభవిస్తారు. అందుకే అరిషడ్వర్గాలను అదుపులో పెట్టుకోవాలి. కామం వల్ల రావణుడు నేల కూలాడు. క్రోధం వలన దుర్వాసుడు చెడిపోయాడు. లోభం వల్ల హిరణ్యాక్షుడు మరణించాడు. మొహం వలన భస్మాసురుడు బ్మమయ్యాడు. మదం వల్ల హిరణ్యకశిపుడు మట్టి కరిచాడు. మాతర్యం వల్ల దుర్యోదనుడు మరణిచాడు. అందుచేత ఈ ఆరింటినీ అదుపులో ఉంచుకోవాలి. మనిషి మనస్సుకు ఈ ఆరుగురే ప్రధాన శత్రువులుగా ఆవహించి ఆడిస్తున్నాయి. మిత్రులను కూడా శత్రువులుగా ఆవహించి ఆడిస్తున్నాయి. మిత్రులను కూడా శత్రువులను చేసి చూపెడుతున్నాయి. మానవత్వం ఉన్న మనిషిలో రాక్షసత్వం నింపుతున్నాయి.

- కాయల నాగేంద్ర,

ఆధ్యాత్మికం



# తొలిరోజు ఆటలో జైస్వాల్ దూకుడు!

## ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించినయువబ్యాటర్

## ఆటముగిసే సరికి భారత్ 126 పరుగుల వెనుకబాటు

**ఉప్పల్(హైదరాబాద్):** ఇంగ్లాండ్‌కు భారత బ్యాటర్ యశస్విజైస్వాల్ బజ్‌బాల్ ఆటేంటో చూపించాడు. ఉప్పల్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో మొదటిరోజు ఇంగ్లండ్‌పై భారత్ ఆధిపత్యం ప్రదర్శించింది. పర్యాటక జట్టును తొలి ఇన్నింగ్స్‌లో 246 పరుగులకు ఆలౌట్‌చేసిన టీమిండియా ఆటముగిసే సమయానికి తన మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 23 ఓవర్లలో 119 పరుగులుచేసింది. క్రీజులో యశస్విజైస్వాల్ 76 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 70 బంతుల్లోనే తొమ్మిది ఫోర్లు, మూడు సిక్స్‌లుసాధించాడు. శుభ్‌మన్‌గిల్ 14 పరుగులతో క్రీజులో కొనసాగారు. ఓపెనర్ భారత కెప్టెన్ రోహిత్‌శర్మ 24 పర్వాలేదనిపించాడు. తొలి బంతినుంచేయశస్వి దూకుడుగా బ్యాటింగ్‌చేసాడు. చాతడిని కట్టడిచేయడం ఇంగ్లండ్ బౌలర్ల వల్లకాలేదు. రోహిత్‌ను జాక్‌లీచ్ ఔట్‌చేసాడు. భారత్ ఇంకా 127 పరుగులు మాత్రమే వెనకబడి ఉంది. ఇప్పటికే ఇంగ్లండ్ మూడు డిఆర్ఎస్‌లను వినియోగించుకోవడంగమనార్హం. అవన్నీ వృధా కావడంతో ఆజట్టు ఆటగాళ్లు నిరాశకు గురయ్యారు. యువబ్యాటర్ ఆపై ఇంగ్లండ్‌వంటిక ఠినమైన ప్రత్యర్థి అయినా సరే తన టి20 ఫారునమలాతో పర్యాటక జట్టు బజ్‌బాల్‌క్రికెట్‌కు సవాల్ విసిరాడు. తొలి రెండు ఓవర్లలో ఒక్క బంతినికూడా భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ ఎదుర్కోనీయకుండా యశస్వినే ఆడేశాడు. రెండో ఓవర్‌లోనే రెండు సిక్స్‌లు కొట్టి తన ఉద్దేశ్యం ఏమిటో చెప్పేసాడు. అదేదూకుడు ఆటముగిసేవరకూ కొనసాగింది. జట్టుస్కోరు 80కి చేరుకుంటే అందులో యశస్వివే 53 పరుగులు కావడం విశేషం. రోహిత్ ఔట్ అయిన తర్వాత కఠినమైన బంతులను వదిలేసూనత అడపాదడపా బౌండరీలతో ఇన్నింగ్స్‌ను నడిపించాడు. రెండోరోజు తొలిసెషన్‌లో కాసేపు క్రీజ్‌లో ఉంటే సెంచరీ కొంట్టడం ఆతడికి పెద్ద కష్టమేం కాదు. ఇక హైదరాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని పేరు. రెండోరోఎజు లేదా మూడోరెఓజునుంచి స్పిన్‌కు అనుకూలంగా మారుతుందని అంతా భావించారు. కానీ తొలిసెషన్‌నుంచేస్పిన్నర్ల ప్రభావంచూపించారు. అశ్విన్ 68 పరుగులిచ్చి మూడు, జడేజా 88 పరుగులతో మూడు వికెట్లు, అక్షర్‌పటేల్ 33 పరుగులిచ్చి రెండు వికెట్లు మొత్తంఎనిమిది వికెట్లు పడేసారు. ఇంగ్లండ్‌ఓపెనర్లు డకెట్ 35, జాక్‌నరకాలే 20, తొలివికెట్‌కు 55పరుగులుజోడించారు. దీనితో రంగంలోకి స్పిన్నర్లను దించిన రోహిత్‌మంచి ఫలితంసాధించాడు. అశ్విన్, జడేజా స్వల్ప వ్యవధుల్లో వికెట్లు తీసి భారత్‌కు బ్రేక్ అందించారు. బెయిర్‌స్టో 37, రూట్ 29 కుదురుకుని పరుగులుచేయడంతో ఒకదశలో ఇంగ్లండ్ 120/3 స్కోరుతో ఉంది. మళ్లీ స్పిన్నర్లు విజృంబించి వికెట్లుతీసారు. ఒక పక్క క్రీజులో పాతుకుపోయిన ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ 70 పరుగులచేసి అర్ధశతకం అధిగమించాడు. దూకుడుగా ఆడి పరుగులు రాబట్టాడు. చివరికి బుమ్రా 28 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసి అద్భుతమైన బంతితో స్టోక్స్‌ను బౌల్డ్‌చేసి ఇన్నింగ్స్ ముగించాడు.

# ప్రపంచ క్రికెట్‌లో ఒకే ఒక్కడు కోహ్లీ







**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ టీమ్ మాజీ సారధి, రన్నింగ్ మిషన్ విరాట్ కోహ్లీ మరో ఘనత సాధించాడు. ఇప్పటికే లెక్కలేనన్ని రికార్డులను తన పేరిట కైవసం చేసుకున్నాడు. సుమారు దశాబ్దంన్నర కాలంగా భారత క్రికెట్ బ్యాటింగ్‌కు వెన్నుముకగా ఉండి రికార్డుల సునామీ సృష్టిస్తున్న కింగ్ కోహ్లీ ప్రపంచ క్రికెట్‌లో ఒకే ఒక్కడుగా అరుదైన గౌవరాన్ని సంపాదించాడు. గత ఏడాదికి గాను కోహ్లీ ఐసీసీ మెన్స్ ఓడీఐ (వన్డే) క్రికెటర్ ఆఫ్ ది ఈయర్ అవార్డును సొంతం చేసుకున్నాడు. ఈ మేరకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) గురువారం ట్విట్టర్ ద్వారా దీనికి సంబంధించి ఒక ప్రకటన చేసింది. కోహ్లీకి ఈ అవార్డు రావడం ఇది నాలుగోసారి. తద్వారా కోహ్లీ ప్రపంచ క్రికెట్‌లో నాలుగు సార్లు ఈ అవార్డును సొంత చేసుకున్న తొలి క్రికెటర్‌గా నిలిచాడు.

గతంలో కోహ్లీ 2012, 2017, 2018 సంవత్సరాల్లో కూడా ఈ అవార్డును సంపాదించాడు. భారత్ క్రికెటర్లు శుభమన్ గిల్, మహ్మద్ షమీల నుండి గట్టి పోటీ ఎదుర్కొన్నా చివరికి అంతర్జాతీయ క్రికెట్ మండలి కోహ్లీకే ఈ అవార్డుకు ఎంపిక చేసింది. కాగా 2023లో కోహ్లీ వన్డేలో తన విశ్వరూపాన్ని చూపాడు. 27 మ్యాచ్‌లు ఆడిన విరాట్ 24 ఇన్నింగ్స్‌లలో 1,377 పరుగులు చేశాడు. బౌలర్‌గా ఒక వికెట్ తీయడంతో పాటు, ఫీల్డర్‌గా 12 క్యాచ్‌లు అందుకున్నాడు. అక్టోబరు, నవంబరు నెలో భారత్ వేదికగా ముగిసిన వడ్డే వరల్డ్ కప్‌లో అయితే కోహ్లీ ఆట నెక్స్ట్ లెవల్‌కు చేరింది. ఈ టోర్నీలో 11 ఇన్నింగ్స్‌లలో కోహ్లీ ఏకంగా 765 పరుగులు చేశాడు. ప్రపంచ కప్‌లో కోహ్లీ మూడు సెంచరీలు సాధించాడు. ఈ క్రమంలో అతడి బ్యాటింగ్ సగటు ఏకంగా 95.62గా ఉంది. ఈ టోర్నీలో కోహ్లీ వన్డేలలో సచిన్ ఖాతాలో ఉన్న 49 సెంచరీల రికార్డును అధిగమించి 50 సెంచరీలు పూర్తి చేశాడు.

**కిమిన్స్‌కు క్రికెటర్ ఆఫ్ ది ఈయర్ అవార్డు**

కాగా కోహ్లీతో పాటు, మిగిలిన అవారులనూ అంతర్జాతీయ క్రికెట్ మండలి ప్రకటించింది. గత ఏడాది ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు రెండు ఐసీసీ ట్రోఫీలు, యాషెస్ ట్రోఫీని అందించడంలో కీలక భూమిక పోషించిన ఆస్ట్రేలియా క్రికెట్ టీమ్ సారధి పాట్ కమిన్స్‌కు ఐసీసీ మెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఈయర్ అవార్డు దక్కింది. ఈ రేసులో కోహ్లీ కూడా నిలిచినా కమిన్స్‌కే వరించింది. ఆసిస్‌కే చెందిన టెస్ట్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాకు ఐసీసీ మెన్స్ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఈయర్ అవార్డు వరించింది. 2023లో ఖవాజా 13 మ్యాచ్‌లలో 1,210 పరుగులు సాధించాడు. రవిచంద్రన్ అశ్విన్, జో రూట్, ట్రావిస్ హెడ్ వంటి క్రికెటర్ల నుండి పోటీని తట్టుకుని ఖవాజా ఈ వార్డును సొంతం చేసుకోవడ విశేషం.

# డోప్ పరీక్షల్లో క్రికెటర్లపై నిషేధం విధించిన జింబాబ్వే

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** డోప్ పరీక్షలో దొరికిన ఇద్దరు ఆటగాళ్లపై జింబాబ్వే క్రికెట్ బోర్డు నిషేధం విధించింది. డోప్ పరీక్షలో పట్టుపడిన ఆల్ రౌండర్‌లు వెస్లీ మధేవెరె, బ్రాండన్ మవుతాపై నాలుగు నెలల పాటు నిషేధం విధస్తూ జింబాబ్వే క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. అంతేకాకుండా వీళ్ల మూడు నెలల జీతంలో సగం కోత వేయనున్నట్లు తెలిపింది. ఈ నెల నుండి నిషేధం అమల్లోకి వస్తుందని క్రికెట్ బోర్డు వెల్లడించింది. డోప్ పరీక్షలో దొరికపోయిన మరో ఆటగాడు కెవిన్ కసుంజాను ఇప్పటికే అన్న క్రికెట్ కార్యకలాపాల నుండి తప్పించింది. అతడు త్వరలోనే క్రమ శిక్షణ కమిటీ ముందు హాజరుకానున్నాడు. ఆ తర్వాతే అతడిపై నిషేధం విధించే అవకాశం ఉంది. ప్రస్తుతం వెస్లీ, మవుతా లు రిహాబిలిటేషన్‌లో ఉన్నారు. అక్కడ ఈ ఇద్దరినీ జింబాబ్వే క్రికెట్ వైద్య సిబ్బది పర్యవేక్షించనున్నారు. అక్కడ ఈ ఇద్దరు క్రికెటర్లు కఠినమైన శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే వీళ్ల ఆ నిషేధిత డ్రగ్ వాడడం మానేశారు. అందుకని వాళ్లపై కొన్ని నెలల మాత్రమే నిషేధ విధించామని ఈ సందర్భంగా జింబాబ్వే క్రికెట్ బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది. వెస్లీ జింబాబ్వే తరపున అన్ని ఫార్మట్లలో కలిపి 98 మ్యాచ్‌లు ఆడాడు. ఈ ఆల్ రౌండర్ స్వదేశంలో డిసెంబరు నెల 10వ తేదీన ఐర్లాండ్‌తో చివరి టీ 20 ఆడాడు. ఇక యంగ్‌స్టర్ మవుతా మాత్రం 26 వన్డే మ్యాచ్‌ల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించాడంతే.



# నేనెక్కడా రిటైర్మెంట్ ప్రకటించ లేదు

## బాక్సర్ మేరీకోమ్ క్లారిటీ

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తాను ఆటకు ఎక్కడా రిటైర్మెంట్ ప్రకటించ లేదని స్టార్ బాక్సర్ మేరీకోమ్ స్పష్టం చేసింది. తాను రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు వస్తున్న వార్తలపై స్పందిస్తూ వాటిలో నిజం లేదని వెల్లడించింది. ఆటకు వీడ్కోలు పలికినట్లు తాను ఎక్కడా చెప్పలేదని పేర్కొంది. నేను రిటైర్మెంట్ ప్రకటించినట్లు కొన్ని కథనాలు వస్తున్నాయి. అవన్నీ అబద్ధం. నేను అటువంటి ప్రకటన ఏదీ చేయలేదు. ఆటకు గుడ్ బై చెప్పాలనుకున్నప్పుడు నేనే మీడియా ముందుకు వచ్చి చెబుతా. రీసెంట్‌గా ఓ స్కూల్ ఈ వెంట్‌లో పాల్గొన్నప్పుడు పిల్లలను ప్రోత్సహిస్తూ నాకు స్పోర్ట్స్‌లో ఇంకా అనేక ఘనతలు సాధించాలని ఉంది. కానీ ఏజ్ లిమిట్ వల్ల నేను ఒలింపిక్స్‌లో పాల్గొనే చాన్స్ లేదు. అయినప్పటికీ నేను నా ఫిట్‌నెస్‌పైనే దృష్టి సారిస్తున్నా అని చెప్పారు. దాన్ని ఈ విధంగా అర్థం చేసుకున్నారు. రిటైర్మెంట్ ప్రకటించాల్సి వచ్చినప్పుడు అందరికీ చెబుతా అని మేరీకోమ్ చెప్పింది. కాగా 41 ఏళ్ల మేరీ కోమ్ రెండు దశాబ్దాలకు పైగా కెరీర్‌లో కొనసాగుతోంది. 2001లో అరంగేట్రం చేసిన ఈ మణిపూర్ బాక్సర్ తన కెరీర్‌లో పలు అత్యుత్తమ పురస్కారాలు అందుకుంది. 2003లో అర్జునా అవార్డు అందుకున్న మేరీకోమ్ 2009లో భారత ప్రభుత్వం రాజీవ్ గాంధీ ఖేల్‌రత్న అవార్డుతో సత్కరించింది. దీంతోపాటు 2006లో పద్మ శ్రీ అవార్డు, 2013లో పద్మ భూషణ్, 2020లో పద్మ విభూషన్ అవార్డులు దక్కాయి. మరోపక్క బాక్సింగ్‌లో ఎవరికీ సాధ్యం కాని రీతిలో మేరీకోమ్ విజయాలు సాధించింది. కెరీర్‌లో ఏకంగా ఐదుసార్లు ఆసియా చాంపియన్, ఆరుసార్లు 2005, 2006, 2008, 2010, 2018 సంవత్సరాల్లో ప్రపంచ చాంపియన్‌గా నిలిచింది. 2014 ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలిసారి పసిడి పతకానిన సాధించి పెట్టింది. 2010 తర్వాత కెరీర్‌లో చినన బ్రేక్ తీసుకున్న మేరీ 2012 లండన్ ఒలింపిక్స్‌లో కాంస్యం నెగ్గి సత్తా చాటింది. 2022 కమాన్‌వెల్త్ పోటీల సెలక్షన్ ట్రయల్స్‌లో మేరీకోమ్ గాయపడింది. ప్రాక్టీస్‌లో ఆమె మోకాలికి గాయమైంది. ఇక అప్పటి నుండి మేరీ బరిలోకి దిగ లేదు.

# స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు

**ముంబై, జనవరి 25:** గడచిన నాలుగు రోజులుగా పసిడి ధరలు దేశంలో క్షీణతను నమోదు చేస్తున్నాయి. దీంతో పసిడి ప్రియులు పెళ్లిళ్ల వంటి శుభకారానయలకు అవసరమైన ఆభరణాలను షాపింగ్ చేసేందుకు ఎగబడుతున్నారు. గురువారం 22క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.50 మేర తగ్గింది. ఈ క్రమంలో చెన్నైలో రూ.58,300, ముంబైలో రూ57,700, ఢిల్లీలో రూ.57,850, కోల్‌కతాలో రూ.57,700, కేరళలో రూ.57,700, వడోదరలో రూ.,57,700, జైపూర్‌లో రూ.57,850, కోయం బత్తూరులో రూ.58,300, మంగళూరులో రూ.57,700, నాసిక్‌లో రూ.57,730, బళ్లారలో రూ.57,700, గురుగావ్‌లో రూ.57,850, నోయిడాలో రూ.57,850, అయోధ్యలో రూ.57,850గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.50 మేర తగ్గుదలను నమోదు చేసింది. చెన్నైలో రూ.63,600, ముంబైలో రూ.62,950, ఢిల్లీలో రూ.63,100, కోల్‌కతాలో రూ.62,950, కేరళలో రూ.62,950, వడోదరలో రూ.63వేలు, జైపూర్‌లో రూ.63,100, కోయం బత్తూరులో రూ.63,600, మంగళూరులో రూ.62,950, నాసిక్‌లో రూ.62,980, బళ్లారిలో రూ.62,950, గురుగావ్‌లో రూ.63,100, నోయిడాలో రూ.63,100, అయోధ్యలో రూ.63,100గా ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,700గా ఉండగా, 24 క్యారెట్ల పసిడి ధర రూ.62,950గా ఉంది. ఇదే క్రమంలో వెండి కేజీ ధర రూ.77,500గా కొనసాగుతోంది.



# సెన్సెక్స్, నిఫ్టీలకు మరోసారి నష్టాలు

**ముంబై, జనవరి 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు సెన్సెక్స్, నిఫ్టీల్లో అమ్మకాల ఒత్తిడి పెరిగి మరో సారి నష్టాలు చవిచూసాయి. ఐటి స్టాక్స్‌లో అమ్మకాలు, అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు సూచీల నష్టాలకు కారణమయ్యాయి. టెక్ మహీంద్రా నిరాశాజనక ఫలితాలు ఇతర ఐటిషేర్ల పైనా ప్రభావంచూపించింది. ఒకదశలో భారీ నష్టాల్లోకి వెళ్లిన సూచీలు చివరిలో కొనుగోళ్ల మద్దతుతో గట్టెక్కాయి. ఉదయం 71,022.10 పాయింట్ల వద్ద ప్రారంభం అయిన సూచీలు సెన్సెక్స్‌పరంగా రోజంతా నష్టాల్లోనే కొనసాగాయి. ఇంట్రాడేలో 70,319.04 వద్ద కనిష్టం




సూచించిన సూచి చివరిలో కొనుగోళ్ల మద్దతుతో కొంత మెరుగు పడింది. చివరికి 3590.64 పాయింట్ల నష్టంతో 70,700.67 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 101.35 పాయింట్ల నష్టంతో 21,352.60 వద్ద ముగిసింది. ఇక డాలరుతో రూపాయి విలువ 83.12గా ఉంది. సెన్సెక్స్‌లో టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎన్టీపీసీ, ఇండస్ ఇండ్ బ్యాంకు ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్‌షేర్లు లాభపడ్డాయి. బలహీన ఫలితాలు వెల్లడించిన టెక్ మహీంద్రా షేర్లు ఒక దశలో ఆరు శాతం మేర క్షీణించాయి. ఇతర ఐటి స్టాక్స్ ప్రభావం కూడా ఉంది. మరో వైపు అమెరికా బాండ్ రాబడులు పెరగడం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల విక్రయాలు కొనసాగడం సూచీలపై ప్రభావం చూపింది. డెరివేటివ్ కాంట్రాక్టుల గడువు నేటితో ముగుస్తున్నా లాంగ్ వీకెండ్ కారణంగా ట్రేడర్లు పొజిషన్లు తీసుకోడంతో అప్రమత్తంగా వ్యవహరించడం కూడా మరో కారణంగా నిలిచింది. ఆసియా మార్కెట్లు మిశ్రమ ఫలితాలతో ముగిసాయి. మూరోప్ మార్కెట్లలో కూడా ఇదే ధోరణి కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్‌క్రూడ్ 81.13 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతుండగా బంగారం ఔన్స్ 2018 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# రూ.500 కోట్లు విలువైన షేర్లు గిఫ్ట్ విప్రో!

**ముంబై, జనవరి 25:** విప్రో ప్రస్తుతం దేశంలోని టాప్ ఐటి సేవల కంపెనీల్లో ఒకటిగా ఉన్న సంస్థ ఇతర వ్యాపారాలను కూడా కొనసాగిస్తోంది. ఐటి కంపెనీ స్థాపించిన వ్యవస్థాపకుడు అజీమ్ ప్రేమ్‌జీ తాజాగా సంచలననిర్ణయం తీసుకున్నారు. రూ.500 కోట్లు విలువైన షేర్లను బహుమతిగా ఇస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఇది కంపెనీ మొత్తం ఈక్విటీ షేర్లలో దాదాపు 0.2 శాతం మాత్రమే. వీటిని తన ఇద్దరు కుమారులైన రిషద్, తారిఖ్‌లకు అందిస్తున్నట్లు స్టాక్ మార్కెట్లకు వెల్లడించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ప్రేమ్‌జీ తన ఇద్దరు కుమారులకు ఒక్కొక్కరికి 51 లక్షల విప్రో ఈక్విటీ షేర్లను తాజా గిఫ్ట్ రూపంలో అందించినట్లు వెల్లడైంది. ప్రస్తుతం కుమారులు రిషద్ ప్రేమ్‌జీ విప్రోచైర్మన్‌గా కొనసాగుతుండగా, విప్రో ఎంటర్‌ప్రైజెస్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తారిఖ్‌ప్రేమ్‌జీ ఉన్నారు. తాజా బదిలీ తర్వాత అజీమ్‌ప్రేమ్‌జీకి కంపెనీలో 4.3శాతం, రిషద్ అండ్ తారిఖ్‌లకు 0.03శాతం చొప్పునవాటాలున్నాయి. గతవారం విప్రోకంపెనీ తన మూడోత్రైమాసిక ఆర్థికఫలితాలను వెలువరించింది. అంతర్జాతీయంగా కొనసాగుతున్న వ్యాపారమందగమనం నేపథ్యంలో కంపెనీ మార్కెట్లు ఊహించిన అంచనాలను అందుకోలేకపోతున్నాయి. ఈ క్రమంలో గురువారం స్టాక్ ధర ఎన్ఎస్ఇలో స్వల్ప నష్టంతో రూ.473.80 వద్ద ట్రేడింగ్ కొనసాగించింది.

# 3 లక్షల కోట్ల డాలర్ల క్లబ్‌లోకి మైక్రోసాఫ్ట్..

**వాషింగ్టన్, జనవరి 25:** ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ మూడు లక్షల కోట్ల డాలర్లు దాటింది. ప్రపంచంలో ఈ కీలక మైలురాయిని దాటిన రెండో కంపెనీ ఇది. కంపెనీ షేరు విలువ బుధవారం 1.3 శాతానికిపైగా పెరిగి 404 డాలర్లకు చేరడంతో ఈ రికార్డు నమోదైంది. ఐఫోన్ల తయారీ సంస్థ యాపిల్ గతేడాది జూన్‌లో మూడు లక్షల కోట్ల డాలర్ల మార్కెట్ విలువ సాధించిన తొలి కంపెనీగా నిలిచింది. బుధవారం ఓ దశలో ఆపిల్‌ను దాటేసిన మైక్రోసాఫ్ట్, షేర్లు కుంగడంతో తిరిగి దిగొచ్చింది. 2023లో మైక్రోసాఫ్ట్ షేరు ధర 57శాతానికిపైగా పుంజుకుంది. ఆ జోరు ఈ యేడాది కూడా కొనసాగుతోంది. జనవరిలో ఇప్పటి వరకు ఏడు శాతానికిపైగా లాభపడింది. అదే సమయంలో నాస్‌డాక్ 100 సూచీ 4.6శాతం పెరిగింది. కృత్రిమ మేధపై మైక్రోసాఫ్ట్ పెట్టుబడులే స్టాక్ రాణించ డానికి కారణమని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఓపెన్ ఏఐతో కలిసి ఇప్పటికే ఈ కంపెనీ కొత్త ఏఐ టూల్స్‌ను తీసుకొచ్చిన విషయం విదితమే. రానున్న రోజుల్లో మరిన్ని అత్యాధునిక ఏఐ ఆవిష్కరణలపైనా పరిశోధనలు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు కంపెనీ పనితీరుపై బలమైన విశ్వాసంతో ఉన్నారని నిపుణుల అంచనా. త్వరలో మైక్రోసాఫ్ట్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించనుంది.





# మూడు రెట్లు పెరిగిన పిఎన్‌బి నికరలాభం

**ముంబై, జనవరి 25:** పంజాబ్ నేషనల్ బ్యాంకు మూడోత్రైమాసికంలో మంచి లాభాలు ఆర్జించింది. మూడురెట్లు పెరిగి 2223 కోట్ల రూపాయలు ఆర్జించినట్లు బ్యాంకు ప్రకటించింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో బ్యాంకు కేవలం 629 కోట్లు మాత్రమే ఆర్జిస్తే ఈఏడాది మూడురెట్లు పెరిగాయి. బ్యాంకు మొత్తం ఆదాయం 29,962 కోట్ల రూపాయలుగా ఉంది. అదేగత ఏడాది ఇదే కాలంలో 25,722 కోట్లరూపాయలకు చేరింది. బ్యాంకు నికరవడ్డీ ఆదాయం కూడా 22,384 కోట్లనుంచి 27,289 కోట్ల రూపాయలకు పెరిగినట్లు బ్యాంకు స్టాక్ ఎక్చేంజిలకు నివేదిక ఇచ్చింది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 6.24శాతంపెరిగి డిసెంబరు త్రైమాసికంలో మంచి పరిపుష్టినిసూచించాయి. అదే గత ఏడాది మూడో త్రైమాసికంలో 9.76 శాతంగా ఉంది. అలాగే నికర నిరర్థక ఆస్తులు లేదా రానిబాకీలు కూడా 3.30 శాతం నుంచి 0.96 శాతానికి దిగివచ్చాయని బ్యాంకు తెలిపింది. బ్యాంకు చేపట్టిన ఆర్థిక క్రమశిక్షణ, హేతుబద్ధీకరణ కార్యాచరణ మంచి ఫలితాల నిచ్చింది.





# జెఎస్‌డబ్ల్యు నికరలాభం రూ.2450 కోట్లు

**న్యూఢిల్లీ,జనవరి 25:** ప్రైవేటు రంగంలోని ఉక్కుకర్మాగారం జెఎస్‌డబ్ల్యు నికర లాభాలు మూడో త్రైమాసికంలో ఐదురెట్లు పెరిగాయి. సజ్జన్ జిందాల్ ఆధ్వర్యంలోని కంపెనీ 417శాతం పెరిగి 2450 కోట్లు ఆర్జించినట్లు కంపెనీ ప్రకటించింది. మార్కెట్ నిపుణులు 2170.4 కోట్లకుపైగా రాబడుతుందన్న అంచనాలను అధిగమించి కంపెనీ లాభాలు నమోదుచేసింది. కార్యకలాపాల ద్వారా రాబడులు 7.2శాతం పెరిగి 41,940 కోట్లకు చేరాయి. అదే ప్రైవేటు నిపుణులు 42,774.5 కోట్ల వరకూ రావచ్చని అంచనా వేస్తే రమారమి సమీపంలోకి వచ్చాయి. నిర్వహణ లాభాలు 57.9శాతం పెరిగి 7180 కోట్లకు చేరాయి. వడ్డీ, తరుగుదల ఇతరత్రా తీసివేయక ముందు మార్జిన్ 550బేసిస్ పాయింట్లు పెరిగి 17.11శాతంకు చేరింది. గతఏడాది ఇదేకాలంలో 11.61శాతంగా ఉంది. నికరలాభం 4176శాతం పెరిగి 2450 కోట్లకు చేరింది.





కంపెనీ ఆర్థికఫలితాలు వెల్లడించడంతో బెంచ్‌మార్క్ బిఎస్‌సి షేర్లు జెఎస్‌డబ్ల్యు పరంగాచూసేనత 0.68శాతం పెరిగాయి.

# వాణిజ్యం

## 6% పెరిగిన ఎస్‌బిఐ లైఫ్ నికర లాభం

**ముంబయి, జనవరి 25:** ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీమూడో త్రైమాసికంలో నిపుణుల అంచనాలను మిస్ అయింది. కంపెనీ కొత్త బిజినెస్ మార్జిన్ 40 బేసిస్ పాయింట్లు తగ్గింది. ప్రైవేటు బీమా కంపెనీ నికర లాభం ఆరుశాతం పెరిగి 322కోట్లకు చేరింది. మార్కెట్‌నిపుణులు మాత్రం 430 కోట్ల వరకూ రావచ్చని అంచనాలువేసారు. కంపెనీ నికర ప్రీమియం 22,316 కోట్ల రూపాయలు ఆర్జించింది. గత ఏడాది కంటే 16శాతం పెరిగింది. రాబడులు 46శాతం పెరిగి 38,803 కోట్లకు చేరాయి. కొత్త బిజినెస్‌పరంగా చూస్తే భవిష్యత్తు లాభాలు కొత్త వ్యాపారపరంగా ఈ కాలంలో 11శాతంపెరిగి 1680 కోట్లుగా ఉంటుందని అంచనా. విఎన్‌బి మార్జిన్ 27.8 నుంచి 27.4శాతానికి క్షీణించింది. తొమ్మిదినెలల కాలానికిగాను నిర్వహణ వ్యయాల నిష్పత్తి 5.2 శాతం నుంచి 5.1శాతంగా ఉంది. కమిషన్ నిష్పత్తి 4.5శాతం నుంచి 4.8శాతానికి పెరిగింది. మొత్తంగా చూస్తే వ్యయనిష్పత్తి 20 బేసిస్ పాయింట్లుపెరిగి 9.9శాతానికి చేరింది. ఈక్విటీపై రిటర్నులు 10.4శాతం నుంచి 10.5శాతానికి పెరిగింది. ఇక నిర్వహణలో ఉన్న ఆస్తులు కూడా 24శాతం పెరిగి 3.7 లక్షల కోట్లకు చేరాయి. ఎస్‌బిఐ లైఫ్ షేర్లు 3.15శాతం దిగువన అంటే 1366.55 చొప్పున ట్రేడ్ అయ్యాయి.

## హెచ్‌పిసిఎల్ లాభం రూ.529 కోట్లు

**ముంబై, జనవరి 25:** ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు సంస్థ హెచ్‌పిసిఎల్ తాజాగా గురువారం తన డిసెంబర్ త్రైమాసిక ఫలితాలను విడుదలచేసింది. ఈ క్రమంలో కంపెనీ తన ఇన్వెస్టర్లను పూర్తిగా నిరాశకు గురిచేసింది. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ప్రభుత్వరంగ చమురు మార్కెటింగ్ కంపెనీ. డిసెంబరుతో ముగిసిన త్రైమాసిక కాలంలో కంపెనీ నికర లాభం రూ.529కోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే ఇది సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైన రూ.5,118 కోట్ల కంటే 89.6 శాతం తక్కువ కావడం విశేషం. దీంతో పెట్టుబడిదారులు కంపెనీ పనితీరుపై పూర్తి నిరాశను వ్యక్తం చేస్తున్నారు. అయితే గత యేడాది ఇదే కాలంలో కంపెనీ నికరలాభం రూ.172కోట్లతో పోలిస్తే ప్రస్తుతం 207 శాతం వృద్ధిని నమోదు చేసిందని వెల్లడైంది. 2024 త్రైమాసికంలో హెచ్‌పిసిఎల్ ఇండిపెండెంట్ మొత్తం ఆదాయం 15.5 శాతం పెరిగి రూ.1.02 లక్షల కోట్ల నుంచి రూ.1.18 లక్షలకోట్లకు చేరుకుంది. యేడా ప్రాతిపదికన ఆదాయ వృద్ధి 2శాతం పెరిగి రూ.1.16 లక్షల కోట్లకు చేరుకుంది. త్రైమాసికంలో నిర్వహణ ఆదాయం అంటే వడ్డీ పన్ను లకు ముందు ఆదాయాలు 73.7శాతం క్షీణించి రూ.8,217 కోట్ల నుంచి రూ.2,163కోట్లకు తగ్గింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.